



# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com







సంపుటి : 19 | సంచిక : 262 వెల : 4 బుధవారం 10 సెప్టెంబర్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు
# ఆర్థిక సాయం అందించండి

● వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి ● రుణాల రీ స్ట్రక్చర్‌కు అనుమతించి భారం తగ్గించండి ● కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలమ్మకు సిఎం రేవంత్ వినతి



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 09:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ- అయ్యారు. రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేశారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ తదితరులు సీఎం వెంట ఉన్నారు. రేవంత్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు.ఈ భేటీ-లో పలు కీలక అంశాలపై చర్చించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు , వరదల వల్ల సంభవించిన నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనాలను ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ఇచ్చింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. తెలంగాణలో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రానికి మిగతా2లో...



# భారత ఉపరాష్ట్రపతిగా
# సీపీ రాధాకృష్ణన్..

## కూటమి అభ్యర్థిపై గెలుపు

● 452 ఓట్లు పొందిన రాధాకృష్ణన్ ● సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 09:** భారత 17వ ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణ ఎన్నికయ్యారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి.. కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై విజయం సాధించారు. ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు వచ్చాయి. సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఎన్నికల్లో మొత్తం 767 మంది ఎంపీలు ఓటు వేశారు. ఇందులో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఉన్నారు. ఎన్డీయే అభ్యర్థి అయిన సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా.. కూటమి అభ్యర్థి అయిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. 17 మంది ఎంపీలు గైర్హాజరవగా.. 15 ఓట్లు చెల్లకుండా పోయాయి. ఎలక్టోరల్ కాలేజీలో మొత్తం 781 మంది సభ్యులు ఉన్నారని రాజ్యసభ సెక్రటరీ తెలిపారు. ఎన్నికల్లో 767 మంది సభ్యులు ఓటు వేశారని.. 752 చెల్లుబాటు అయ్యాయని ఆయన తెలిపారు. విజయానికి 377 ఓట్లు అవసరమని వివరించారు.సీపీ రాధాకృష్ణన్ పూర్తి పేరు చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్. ఆయన 1957 అక్టోబర్ 20న తమిళనాడు తిరుప్పూర్‌లో సీకే పొన్నుసామి, కే జానకి దంపతులకు జన్మించారు. తూత్తుకుడిలోని వీఓ చిదంబరం కళాశాల నుంచి బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిగ్రీ అందుకున్నారు. 1974లో ఆయన జనసంఘ్ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీకి ఎన్నికయ్యారు. 1980లో బీజేపీలో చేరారు. అటల్ బిహారీ వాజ్‌పేయికి సన్నిహితుడు. ప్రస్తుతం ఆయన తమిళనాడు గవర్నర్‌గా కొనసాగుతున్నారు. అంతకుముందు ఆయన జూలై 31, 2024 నుంచి మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేశారు. అంతకుముందు ఫిబ్రవరి 2023 నుంచి జూలై 2024 వరకు జార?ండ్ గవర్నర్‌గా సేవలందించారు.తెలంగాణ గవర్నర్‌గా పని చేసిన తమిళిసై సౌందర్ రాజన్ రాజీనామా చేయడంతో మిగతా2లో...



# అల్లు బిజినెస్ పార్కులో పెంట్ హౌజ్ నిర్మాణం

**అక్రమ నిర్మాణంపై జిహెచ్ఎంసి నోటీసులు**

**హైదరాబాద్,సెప్టెంబర్9:** ఒకవైపు పుష్ప 2 వివాదం ముగిసింది అనుకునేలోపే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి అల్లు ఫ్యామిలీకి మరో షాక్ తగిలింది. ఇటీవల అమ్మ మరణించి బాధలో ఉన్న ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌కి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నోటీసులు జారీ చేశారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45లో ఉన్న ఆయనకు చెందిన అల్లు మిగతా2లో...

# హిమాచల్ వరద ప్రాంతాల్లో ప్రధాని ఏరియల్ సర్వే

**తోణ సాయంగా 1500 కోట్లు ప్రకటించిన ప్రధాని**



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 09:** భారీ వర్షాలు, వరదల తో అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్ కు తక్షణ సాయం కింద ప్రధాని మోదీ రూ.1500 కోట్ల సాయం ప్రకటించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఈ క్రమంలోనే మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు. హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే అనంతరం ప్రధాని మోదీ కాంగ్రాలో ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు,గవర్నర్ శివప్రతాప్ శుక్లా తదితరులతో మిగతా2లో...


# ఆపరేషన్ సిందూర్‌లో 400 శాస్త్రవేత్తల సేవలు


2లో

# నేపాల్‌లో ముదిరిన రాజకీయ సంక్షోభం

● దేశ అధ్యక్షుడు,ప్రధానులతో సహా మంత్రుల రాజీనామా

● కర్ఫ్యూను కూడా లెక్కచేయకుండా ఆందోళనలు



**ఖాట్మండ్,సెప్టెంబర్ 09:** నేపాల్ లో రాజకీయ సంక్షోభం, యువత హింసాత్మక ఆందోళనల నేపథ్యంలో ప్రధాని కేపీ శర్మ ఓలి ,నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పాడెల్ తమ పదవులకు రాజీనామా చేశారు. జనరల్ జెడ్ యువత నిరసనలు హింసాత్మకంగా మారడంతో దేశం అట్టుడికి పోతోంది. దీంతో ప్రధాని, నేపాల్ అధ్యక్షుడు రాజీనామా చేయక తప్పలేదు. నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పాడెల్ తో సహా పలువురు అగ్రశ్రేణి రాజకీయనాయకుల నివాసాలపై నిరసనకారులు దాడి చేయడంతో పాటు-, పార్లమెంటును ధ్వంసం చేయడంతో ప్రధాని ఓలి రాజీనామా చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. సోషల్ మీడియాపై నిషేధం, ప్రభుత్వం పై అవినీతి ఆరోపణల నేపథ్యంలో మిగతా2లో...

# గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

- మెయిన్స్ పునః మూల్యాంకనం చేయండి
- కుదరకపోతే తిరిగి పరీక్ష నిర్వహించండి
- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశం



**హైదరాబాద్,సెప్టెంబర్9:** గ్రూప్-1 మూల్యాంకనం, ర్యాంకింగ్ లిస్ట్‌పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మార్చి 10న ఇచ్చిన ఫలితాల ఆధారంగా ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. సంజయ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పునఃమూల్యాంకనం జరపాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. ఈ ప్రక్రియను 8 నెలల్లోపు పూర్తిచేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇలా చేయని పక్షంలో మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాల్సి మిగతా2లో...



# కెసిఆర్ స్ఫూర్తితో జాగృతి పోరాటం

**అందరినీ కలుపుకుని సామాజిక తెలంగాణ కోసం పోరు**

**జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**హైదరాబాద్,సెప్టెంబర్9:** కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకెళ్తామని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా జాగృతి కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. బుధ వారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగానూ మిగతా2లో...

# గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి



**హైకోర్టు తీర్పు ఓ గుణపాఠం కావాలి**

**నిరుద్యోగులకు న్యాయం చేయాలి**

**హైకోర్టు తీర్పును స్వాగతించిన కెటిఆర్**

**హైదరాబాద్,సెప్టెంబర్9:** టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పు నిజంగా హర్షించదగినది. గతంలో గ్రూప్-1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయని నిరుద్యోగులు సాక్ష్యాధారాలతో సహా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ, టీఎస్పీఎస్సీ మొండిగా వ్యవహరించింది. నిరుద్యోగుల ఆరోపణలను, వారు లేవనెత్తిన అంశాలను పట్టించుకోకుండా మూర్ఖంగా మిగతా2లో...

# ప్రజాకవి కాళోజికి సిఎం రేవంత్ నివాళి


2లో

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# భారత ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్..

(మొదటి పేజీ తరువాయి)

ఆమె స్థానంలో తెలంగాణ, పుదుచ్చేరి గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు.ఆయన ఆర్‌ఎస్‌ఎస్‌లో పని చేశారు. బీజేపీ నుంచి 1998 లో కోయంబత్తూర్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1999 సార్వత్రిక ఎన్నికల్లోనూ మళ్లీ గెలుపొందారు. ఆయన తమిళనాడు బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కూడా . 2004 సార్వత్రిక ఎన్నికల్లో భారత కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన కే సుబ్బరాయన్ చేతిలో ఆయన ఓటమి పాలయ్యారు. ఇటీవల జగ్‌దీప్ ధన్‌ఖర్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయడంతో బీజేపీ ఆయనను ఎన్డీయే అభ్యర్థిగా ప్రకటించింది.

# హిమాచల్ వరద ప్రాంతాల్లో ప్రధాని ఏరియల్ సర్వే

(మొదటి పేజీ తరువాయి)

సమావేశమయ్యారు. సహాయక, పునరావాస చర్యలను సమీక్షించారు. నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా వరద బాధితులను పరామర్శించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటే ఉంటామని.. వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్ని విధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. సహాయక చర్యల్లో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైన్యం, రాష్ట్ర యంత్రాంగం సేవలను ప్రధాని మోదీ ప్రశంసించారు. ఇదిలా ఉండగా.. వరద నష్టాలను అంచనా వేసేందుకు కేంద్ర బృందాలు ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్ లో పర్యటించాయి. ఈ నేపథ్యంలో కేంద్ర బృందాల నివేదికలతో రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన విజ్ఞప్తుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని మోదీ తెలిపారు. అనంతరం పంజాబ్‌లో పర్యటించారు.

# ఆపరేషన్ సిందూర్‌లో 400 శాస్త్రవేత్తల సేవలు

**● ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్ వెల్లడి**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 09:** ఆపరేషన్ సిందూర్ సమయంలో 400 మంది శాస్త్రవేత్తలు నిరంతరం పనిచేసినట్లు- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్ వీ నారాయణన్ వెల్లడించారు. ఎర్త్ అబ్జర్వేషన్, కమ్యూనికేషన్ శాటిలైట్ల పనితీరును పరిశీలిస్తూ.. జాతీయ భద్రత అవసరాలకు అనుగుణంగా ఉపగ్రహాల సమాచారాన్ని అందించినట్లు- చెప్పారు. ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ 52వ జాతీయ మేనేజ్‌మెంట్ కన్వెన్షన్‌లో ప్రసంగిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో అన్ని ఉపగ్రహాలు నిరంతరం కచ్చితత్వంతో పనిచేశాయన్నారు. అవసరమైన సమాచారాన్ని అందించాయి. 400లకు పైగా శాస్త్రవేత్తలు 247, పూర్తి సమయం పనిచేశారు. భూ పరిశీలన, కమ్యూనికేషన్ కు సంబంధించిన ఉపగ్రహాలన్నీ సంపూర్ణ సేవలందించాయని పేర్కొన్నారు. గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటివరకు 7700 క్షేత్రస్థాయి పరీక్షలు పూర్తిచేశామన్నారు. మరో 2300 పరీక్షలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. జాతీయ భద్రత, సరిహద్దు సంక్షోభం వంటి సమయాల్లో అంతరిక్ష రంగం కీలకంగా వ్యవహరిస్తుం దన్న విషయం ఆపరేషన్ సిందూర్ సమయంలో మరోసారి స్పష్టమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో విస్తృతంగా డ్రోన్లు, మందుగుండు సామగ్రి భారీ స్థాయిలోవినియోగిం చడం, దేశీయంగా అభివృద్ధి చేసిన ఆకాశ్‌తీర్ వంటి రక్షణ వ్యవస్థ సామర్థ్యాలను పరిశీలించడంలోనూ ఇస్రో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. ఇందుకు సంబంధించి ఆయా శాఖలతో పనిచేస్తోంది.

# గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

(మొదటి పేజీ తరువాయి)

వస్తుందని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.గ్రూప్-1మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని, పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ కొందరు.. ఇప్పటికే ఎంపిక ప్రక్రియ పూర్తయి ఉత్తర్వుల దశలో ఉన్న పరీక్షలను రద్దు చేయరాదంటూ ఎంపి-కై-న అభ్యర్థులు మరికొందరు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై జులై 7న న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు వాదనలు విన్నారు. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించారు. పునఃమూల్యాంకనం సాధ్యం కాకపోతే ఎనిమిది నెలల్లో మళ్లీ మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని స్పష్టం చేసింది. దీంతో ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన అభ్యర్థులకు చుక్కెదురైనట్లయింది. ఈ పిటీషన్లపై జూలై 7న వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసింది. 2023 అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 21 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆ పరీక్షల ఫలితాలను టీ-జీపీఎస్సీ ఈ ఏడాది మార్చి 10న విడుదల చేసింది. ఈ ఫలితాల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కులపై అనేక అనుమానాలు తలెత్తాయి. పరీక్షల్లో జెల్ పెన్నులు వాడటం, కోఠి మహిళా కాలేజీలో పరీక్ష రాసిన అభ్యర్థుల్లో ఎక్కువ మంది సెలెక్ట్ కావడం, తెలుగు మీడియం అభ్యర్థులు తక్కువగా ఎంపిక కావడం, కేవలం 2 సెంటర్ల నుంచే టాపర్లు ఉండటం తదితర అంశాలపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఈ వివాదంపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు తన తీర్పును వాయిదా వేస్తున్నట్టు- జూలై 7న ప్రకటించారు. తాజాగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రీవాల్యుయేషన్ జరిపించాలని టీ-జీపీఎస్సీని ఆదేశిస్తూ తీర్పునిచ్చారు.

# అల్లు బిజినెస్ పార్కులో పెంట్ హౌజ్ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

బిజినెస్ పార్క్‌పై ఈ చర్యలు తీసుకున్నారు. ఈ భవన నిర్మాణానికి నాలుగు అంతస్తుల వరకు మాత్రమే జీహెచ్ఎంసీ అనుమతులు ఇచ్చింది.. అయితే, తాజాగా భవనంపై అదనంగా ఒక పెంట్‌హౌస్‌ను నిర్మించారని అధికారులు ఇటీవలే గుర్తించారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, అనుమతులు లేని ఆ నిర్మాణాన్ని ఎందుకు కూల్చివేయకూడదో వివరించాలని కోరుతూ సర్కిల్-18 అధికారులు అల్లు అరవింద్‌కు షోకాజ్ నోటీసు పంపారు. అల్లు ఫ్యామిలీ వ్యాపార కార్యకలాపాలకు కేంద్రంగా ఉండనున్న ఈ అల్లు బిజినెస్ పార్క్ నిర్మాణ పనులు 2023 నవంబర్‌లో ప్రారంభమయ్యాయి. దివంగత నటు-డు అల్లు రామలింగయ్య 101వ జయంతి సందర్భంగా ఈ ప్రాజెక్టును మొదలుపెట్టారు. గీతా ఆర్ట్స్, అల్లు ఆర్ట్స్ వంటి సంస్థల కార్యాలయాలు ఈ భవనంలో ఉండనున్నాయి. అయితే, అక్రమ నిర్మాణాల కారణంగా ఈ భవనం ఇప్పుడు వివాదంలో చిక్కుకుంది. అయితే ఈ నోటీ-సులపై పలువురు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే అల్లు ఫ్యామిలీని టార్గెట్ చేస్తుందని కామెంట్లు- పెడుతున్నారు.

# ప్రజాకవి కాళోజికి సిఎం రేవంత్ నివాళి



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 09:** ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ఆమనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. ఢిల్లీలోని తన నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయనతో పాటు పలువు ఎంపీలు. కాళోజీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనం తనం ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు- వేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు బయలుదేరారు.

# నేపాల్‌లో ముదిరిన రాజకీయ సంక్షోభం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల ఆగ్రహా నికి విద్యార్థుల నిరసనలు అద్దం పడుతున్నాయి. భద్రతా దళాలు, పోలీసులను మోహరించినా, కర్ఫ్యూ విధించినా, ప్రజాగ్రహం ముందు పనిచేయలేదు. ప్రజలు కీలకప్రాంతాలలో గుమి కూడి నిరసనలు తెలిపారు. సోషల్ మీడియాలపై నిషేధాన్ని ఎత్తివేసినట్లు- ప్రకటించినా అల్లర్లు ఆగలేదు. సోమవారం నిరసనకారులపై పోలీసు కాల్పుల్లో 19 మంది చనిపోవడంతో ప్రధాని రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, వేలాది మందిగా ఆయన కార్యాలయంలోకి దూసుకు వచ్చిన కొద్ది సేపటికి ఓలి రాజీనామా చేసినట్లు- అధికారులు ప్రకటించారు. నేపాల్ లో అసాధారణ పరిస్థితులు నెలకొన్ననేపథ్యంలో తాను రాజీనామా చేస్తున్నట్లు- అధ్యక్షుడికి పంపిన లేఖలో ఓలి తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగ బద్ధమైన,రాజకీయ పరిష్కారం సాధించేలా మార్గం సుగమం చేసేందుకే తాను పదవినుంచి తప్పుకుంటు-న్నట్లు- ఆయన తెలిపారు.భద్రతా పరిస్థితుల దృష్ట్యా ఖాఠ్మండూ లోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అన్ని విమానసేవలను నిలిపివేశారు. ఒలి రాజీనామాకు కొన్నిగంటలముందు నిరసనకారులు బాల్కోట్ లోని ఓ నాయకుడి ప్రైవేటు- ఇంటికి నిప్పు పెట్టారు. మాజీ ప్రధాని పుష్పకుమార్ దహల్, కమ్యునికేషన్ శాఖ మంత్రి పృథ్వీ సుబ్బ గురుంగ్, మాజీ హోం మంత్రి రమేష్ లేఖక్ తో సహా పలువురి ఇళ్లపైన కూడా దాడి చేశారు. ఖట్మండులోని కలంకి, కాలిమతి, తహచల్, బనేశ్వర్ , లలిత్పూర్ జిల్లాలోని చ్యసల్, చాపగా, థెగో వంటి ప్రాంతాల లోనూ భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఖట్మండు లోని బుదానీలకంఠ లో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్ బా ఇంటిపైనా దాడిచేసి, ధ్వంసం చేశారు. కొంత కాలంగా ప్రభుత్వంలో అవినీతికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న జనరల్ జెడ్ గ్రూప్ ఈ మధ్య సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో తన దాడిని పెంచింది. దీంతో ఆగ్రహించిన ప్రభుత్వ పెద్దలు వాటిని నిషేధించడంతో ప్రజాగ్రహం వెల్లువెత్తింది. ప్రధాని రాజీనామా చేసిన నేపథ్యంలో నిరసనలు విరమించి చర్చలకు రావాలని, నేపాల్ సైన్యం, ఇతర భద్రతా ఏజెన్సీల చీఫ్ లు విజ్ఞప్తి చేశారు. ప్రధాని ఓలి, నేపాల్ అధ్యక్షుడు కూడా రాజీనామా చేయడంతో ఆందోళన కారులు ఆస్తులు, ప్రాణ నష్టం కలిగించవద్దని, తమ నిరసలు విరమించి, కాస్త సంయమనం పాటించాలని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించు కుందామని వారు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటనలపై నేపాల్ ఆర్మీ చీఫ్ అశోక్ రాజ్ సిగ్దేల్, నేపాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏక్ నారాయణ్ ఆర్యల్, హోం కార్యదర్శి గోకర్ణ దవాడి, సాయుధ పోలీసు దళం చీఫ్ రాజి ఆర్యల్, ఇన్ స్పెక్టర్ జనరల్ చంద్ర కుబేర్ ఖాపుంగ్, జాతీయ భద్రతా విభాగం చీఫ్ హుత్రాజ్ థాపా ఉన్నారు.

# రాధాకృష్ణన్‌కు అభినందనల వెల్లువ

**- రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ అభినందనలు**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 09:** భారత నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్‌ను ప్రధాని మోడీ సహా విపక్ష నేతలు అభినందించారు. మంగళవారం జరిగిన ఎన్నికలో ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థి బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఈ క్రమంలోనే రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, పలువురు ముఖ్యమంత్రులు, భాజపా నేతలు తదితరులు సామాజిక మాధ్యమాల వేదికగా ఆయనకు అభినందనలు తెలిపారు. మరోవైపు.. ఆయన సొంత రాష్ట్రం తమిళనాడులో పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు. ప్రజా జీవితంలో రాధాకృష్ణన్ దశాబ్దాల అనుభవం దేశ పురోగతికి దోహదపడుతుంది. ఆయన పదవీకాలం విజయవంతంగా, ప్రభావవంతంగా కొనసాగాలని - రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆకాంక్షించారు. సమాజ సేవకు, పేదలు, అణగారిన వర్గాల సాధికారతకు రాధాకృష్ణన్ తన జీవితాన్ని అంకితం చేశారు. రాజ్యాంగ విలువలను బలోపేతం చేసే, పార్లమెంటరీ కార్యకలాపాలను సమర్థంగా నిర్వహించే అత్యుత్తమ ఉపరాష్ట్రపతిగా నిలుస్తారని విశ్వసిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. సమాజంలోని అట్టడుగు స్థాయి నుంచి ఎదిగిన నేత రాధాకృష్ణన్. ఆయన సూక్ష్మబుద్ధి, పాలనపారమైన అనుభవం పార్లమెంటరీ ప్రజా స్వామ్య బలోపేతానికి, అణగారిన వర్గాల అభివృద్ధికి తోడ్ప డుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. నూతన ఉపరాష్ట్రపతి పార్లమెంటరీ సంప్రదాయాల నైతికతను కాపాడుతారని ఆకాంక్షిస్తున్నాం. అధికారవర్గం ఒత్తిళ్లకు తలొగ్గకుండా.. ప్రతిపక్షాలకు సమాన అవకాశాలు, గౌరవం అందిస్తారని ఆశిస్తున్నాం అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం.. ఆయన పట్ల దేశ ప్రతినిధుల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తెలిపారు.



# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ భేటీలో రాష్ట్రంలోని వివిధ ఆర్థిక, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, గత ప్రభుత్వం తీసుకున్న అధిక వడ్డీ రుణాలను రీస్ట్రక్చర్ చేయాలని, అలాగే, తెలంగాణలో విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు తీసుకున్న అప్పులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ రుణాల చెల్లింపులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వాటిని తిరిగి చెల్లించడానికి లోన్ రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యారంగం అభివృద్ధికి కేంద్రం అండగా నిలబడాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా, యంగ్ ఇండియా స్కూల్స్, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి ...30 వేల కోట్లు- మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే యంగ్ ఇండియా స్కూల్స్ పథకం ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయని ఆయన తెలిపారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందని, మొత్తం 2.70 లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో లబ్ధి పొందుతారని చెప్పారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి ...21 వేల కోట్లు- ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, మౌలిక వసతుల కల్పనకు ...9 వేల కోట్లు- అవసరమని సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు-, పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కూడా ఆయన కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

# గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

ముందుకు పోయిందని కేటీఆర్ విమర్శించారు. నిరుద్యోగులు లేవనెత్తిన ఏ అంశాన్ని పట్టించుకోకుండా వారిపై కేసులు పెట్టి, అణచివేతకి, లాఠీఛార్జీలకి గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుకు ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. ఈరోజు హైకోర్టు తీర్పుతో నిరుద్యోగులకు న్యాయం జరిగిందని, ఇది ముమ్మాటికీ గ్రూప్-1 బాధితుల అలుపెరగని పోరాటానికి దక్కిన గెలుపు అని ఆయన పేర్కొన్నారు.పరీక్షా కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్షా ఫలితాల్లోని అక్రమాల వంటి అనేక ఆరోపణలను, సాక్షాదారులను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పు ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతుందని కేటీఆర్ అన్నారు. లోపభూయిష్టమైన పద్ధతులతో పరీక్షలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటు-న్న రేవంత్ రెడ్డి, ఈ కోర్టు తీర్పునకు మీ సమాధానం ఏంటి? హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడిన మీ నిర్లక్ష్య వైఖరికి నేడు విద్యార్థులు నష్టపోతున్నారని ఆయన మండిపడ్డారు. గ్రూప్-1 పరీక్షల్లోని అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడిన బాధితులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉన్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. అత్యంత కీలకమైన గ్రూప్-1 ఉద్యోగాలను అంగట్లో సరుకు మాదిరిగా అమ్ముకోవాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల స్వార్థానికి హైకోర్టు తన తీర్పు ద్వారా అడ్డుకట్ట వేయడం చారిత్రక నిర్ణయమని ఆయన అన్నారు. 'ఎన్నికల ముందు, తర్వాత ఉత్త మాటలు చెప్పి నిరుద్యోగులను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ తీర్పు ద్వారా బుద్ధి కలగాలని కేటీఆర్ అన్నారు. ఇచ్చిన హామీల సంగతి దేవుడెరుగు, కనీసం ఉద్యోగాలను భర్తీ చేయడం, అక్రమాలు లేకుండా పరీక్షలను ఎలా నిర్వహించా లో కూడా చేతగాని ఈ ప్రభుత్వ అసమర్థతను రాష్ట్ర యువత, విద్యార్థులు గుర్తిస్తున్నారన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు 8 నెలలలోపు రీ-వాల్యుయేషన్ లేదా రీ-మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని కోరుతూ, తక్షణమే చర్యలు తీసుకోవాలని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో జరిగిన తప్పులకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అనవసర పట్టుదలకు పోకుండా హైకోర్టు లేవనెత్తిన అనేక లోపాలను దృష్టిలో ఉంచుకొని తీర్పును వెంటనే అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలి. ఈ అంశంలో విద్యార్థులు కోరుతున్న తీరుగా చర్యలు తీసుకోవాలని కేటీ-ఆర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మళ్లీ అప్పీళ్లు, కోర్టు కేసులు అంటూ యువతకు అన్యాయం చేయవద్దని కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. విద్యార్థులు డిమాండ్ చేస్తున్న తీరుగా వెంటనే గ్రూప్ వన్ పరీక్షలను తిరిగి నిర్వహించి వేగంగా పూర్తి చేయాలని కేటీఆర్ కోరారు.

# కెసిఆర్ స్ఫూర్తితో జాగృతి పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

అంజలి ఘటించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. ఉన్నతమైన ఆశయాలతో అడుగు వేయాలని ఆలోచిస్తున్నాం. ఉన్నతమైన లక్ష్యం దిశగా సంప్రదింపులు జరుగుతున్నాయి. సామాజిక తెలంగాణ సాధించే వరకు జాగృతి కార్యకర్తలు విశ్రమించబోరని అన్నారు. సామాజిక తెలంగాణ సాధన కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతాం. కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకెళ్తాం. కాళోజీ స్ఫూర్తితోనే అందరమూ పని చేశాం.. పని చేస్తాం. ఐలమ్మ స్ఫూర్తితో అందరూ విజృంభించి అన్యాయాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు.. మంగళవారం నాడు ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని జాగృతి ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి కవిత నివాళులర్పించారు. ఇదే సమయంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి కూడా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత పలు కీలక వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం తెలంగాణ జాగృతి కృషి చేస్తుందన్నారు. ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు వస్తామని.. సామాజిక తెలంగాణ సాధించేవరకు జాగృతి కృషి చేస్తుందని చెప్పారు. అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకు జాగృతి కృషి చేస్తుందన్నారు. తెలంగాణ సాధనలో బొంత పురుగునైనా ముద్దాడుతానన్న కేసీఆర్ స్ఫూర్తితో ముందుకు పోతామని కవిత చెప్పుకొచ్చారు. లెఫ్ట్ టు- రైట్ అందర్నీ కులుపుకుని ముందుకు వెళతామన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం మూడోసారి వచ్చుంటే సామాజిక తెలంగాణ కోసం కృషి చేసేవారని కవిత పేర్కొన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకుని రాజకీయంగా ముందుకు వెళతామని స్పష్టం చేశారామె. ఇదే సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టుపైనా కీలక కామెంట్స్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మల్లన్నసాగర్ నుంచే హైదరాబాద్‌కు తాగునీటి కోసం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారన్నారు. రూ. 1500 కోట్ల ప్రాజెక్టును రూ. 7,500 కోట్లకు పెంచారని ఆరోపించారు.

# రైతులు యూరియా కోసం రోడ్డెక్కిన పట్టింపు లేని ప్రభుత్వమిది

**బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**
**వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే**



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09** :ములుగు నియోజకవర్గం ఎన్నికల్లో అమలు కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలయ్యాక హామీలను తుంగలో తొక్కి రైతులను,కార్మికులను,ఉద్యోగులు అన్నీ వర్గాల ప్రజలను మోసం చేసారని విమర్శించారు. పదేళ్ళ కాలంలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ రైతులకు కన్నీళ్లు రాకుండా కాపాడుకున్నారని, అన్నీ వర్గాల ప్రజలు మెచ్చే విధంగా పరిపాలన చేసి కష్టాలను రూపుమాపారని గుర్తు చేశారు.పదేళ్ళ కాలంలో ఎన్నడూ యూరియా సమస్య రానీయకుండా పాలన చేస్తే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను రోడ్డుమీదకు తీసుకువచ్చి యూరియా కోసం గంటల తరబడి లైన్లో వేచి ఉండేలా చేశారని,బీజేపీ,కాంగ్రెస్ కు చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపిస్తే వారు ఏ ఒక్క రోజు రైతుల కష్టాలు,ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేంద్రం చేసే పనులకు అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని ధ్వజమెత్తారు

# బాలాజీ పాఠశాలలో వైభవంగా తెలుగు దినోత్సవం



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09** ములుగు జిల్లా కేంద్రంలోని బాలాజీ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి విచ్చేసి ఉపాధ్యాయులకు విద్యార్థిని,విద్యార్థులకు తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షుడు పాఠశాల ప్రధానాచార్యులు కొలగాని రజనీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ తొలి పొద్దు,వేగుచుక్క, ఉద్యమమే ఊపిరిగా, తెలంగాణ గొడవను,నా గొడవగా భావించి నిజాం పాలకుల నిరంకుశత్వాన్ని అక్షరాయుధంతో అణిచివేసిన ప్రజా కవి కాళోజి జన్మదినమే తెలంగాణ తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నాం నీ అన్నారు."ఉదయం కానే కాదు అనుకోవడం నిరాశ "ఉదయం అలాగే ఉండాలనుకోవడం దురాశని" నొక్కి వక్కాణించిన కాలన్న అని విద్యార్థులకు వివరించారు యాస,ప్రాసలతో కూడిన తెలుగు భాషను మనమందరం గౌరవించాలని విద్యార్థులకు విన్నవించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పూర్ణేందర్, చంద్రమౌళి, సుకృత, సురేష్, సోనియా, రవి, శ్రీకాంత్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులకు అత్యధిక ప్రాధాన్యత

**గ్రామీణ ప్రాంతాలకు, జిల్లా కేంద్రం లో ప్రతి గల్లి లో రోడ్డు నిర్మాణ పనులు.**
**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**
**మంత్రి సీతక్క.**



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09:**గ్రామీణ ప్రాంతాలతో పాటు జిల్లా మండల కేంద్రాలలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్ణయం తీసుకున్నదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి 163 నుండి మదనపల్లి క్రాస్ రోడ్డు వరకు నాలుగు కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న రోడ్డు వెడల్పు, డివైడర్, సెంటర్ లైటింగ్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయడమే కాకుండా ఇప్పటికీ రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించిందని వివరించారు. ఇప్పటికే జిల్లా కేంద్రం నుండి పలు గ్రామాలకు వెళ్లే రహదారులను విస్తరించి పనులను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.బతుకమ్మ పండుగ వరకు రోడ్డు పనులను, నాణ్యత లోపించకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై పీడీ యాక్ట్




**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09**నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై వరంగల్ పోలీస్ కమిషనర్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులతో పాటు కాలం తీరిన పురుగు మందులను విక్రయించిన మెహదీపట్నం ప్రాంతానికి చెందిన ముద్దంగుల ఆదిత్య పై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను పరకాల ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమార్ నిందితుడికి పరకాల జైలులో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు.పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు మరో ఆరుగురు నిందితులతో కలసి ఒక ముఠా ఏర్పడి..ాలం తీరిన పురుగు మందులను ఫర్టిలైజర్ డీలర్ల నుండి తక్కువ డబ్బుకు కొనుగోలు చేయడం తో పాటు నకిలీ విత్తనాలు, పురుగు మందులను రైతులకు విక్రయిస్తూ పరకాల పోలీసులకు గత జూన్ 6 తారీఖున నిందితుడిని అరెస్ట్ చేశారు. ముఠా నుండి పోలీసులు సుమారు 63లక్షల622 వేల రూపాయల విలువ గల నకిలీ విత్తనాలు, పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది.నిందితుడుపై గతంలోను నిందితుడిపై మట్టెవాడ పోలీస్ స్టేషన్ మూడు కేసులు, పరకాల పోలీస్ ఒక కేసు నమోదు కాబడ్డాయి. ఎవరైనా రైతన్నలను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు, పురుగు మందులను విక్రయిస్తే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# రేగొండ అధ్యక్ష పదవులు దక్కేదెవరికి?

**పాత నాయకుడా? కొత్త నాయకుడా?**
**రోజు రోజుకు పెరుగుతున్న ఆశవాహుళ సంఖ్య**
**రేగొండ మండలంలో మారుతున్నా రాజకీయం**

**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 9**అధికార కాంగ్రెస్‌లో పదవులు ఆశిస్తున్నవారి సంఖ్య రోజురోజు కు పెరిగిపోతోంది. ఆ పార్టీ అధిష్ఠానం ఆశావహులకు ఊహిం చని షాక్ తగిలేలా ఉంది .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు నుంచి పార్టీలో ఉన్నవారికి పెద్దపీట వేయాలని, ఆ తర్వాత పార్టీలో చేరిన వారికి తర్వాత ప్రాధాన్యం దక్కుతుందని చెప్పడంతో మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవిని ఆశిస్తున్న వారికి ఆశాభంగం ఎదురవుతున్నది కొత్తగా చేరిన వారికి కాంగ్రెస్ అధిష్ఠానం ప్రాధాన్యత కల్పించనుందా అనే సందేహంలో పూర్వ కాంగ్రెస్ నాయకులు..వారిని పార్టీ గ్రామ, మండల, కమిటీలకు అధ్యక్షులుగా, ఇతర పదవుల్లో బాధ్యులను నియమించడానికి పేర్లను సూచించాలని, క్షేత్ర స్థాయికి వెళ్లి పార్టీకి చెందిన క్యాడర్‌తో మాట్లాడి అధికారంలోకి ముందు పార్టీలో ఉన్నవారి పేర్లను మాత్రమే పదవులకు నామినేట్ చేసేందుకు ప్రతిపాదించాలని తెలిపారు. ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత పార్టీలో చేరిన వారికి కాకుండా మొదటి నుంచి పార్టీలో ఉంటూ అధికారంలో లేకముందు పార్టీని వెన్నంటి ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వడమే లక్ష్యంగా అధిష్టానం ఈ నిర్ణయం తీసుకున్నది. దీనిలో మార్పునకు తావే లేదని ఆమె పరిశీలకులుగా నియమించిన




వారికి, ఇతర నాయకులకు ఎమ్మెల్యే తేల్చి చెప్పారనీ సమాచారం. దీంతో జిల్లాలో పార్టీ పదవులు ఆశిస్తున్న వారికి నిరాశే ఎదురయ్యే పరిస్థితి కల్పిస్తున్నది.

ఆశావహులందరూ కొత్త వారే..

ప్రస్తుతం అధ్యక్ష పదవి కోసం ఎదురు చూస్తున్న వారంతా కొత్త వారే అయినా మరొకరికి అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే భావి స్తున్నట్లు సమాచారం.ఈ పదవి కోసం బండారి దేవేందర్, పున్నం రవి, బోయిని వినోద్,పట్టెం శంకర్, పోటీ పడుతున్నారు. వారు శాసన సభ్యులు, జిల్లా అధ్యక్షులు వద్దకు వెళ్లి తమ ప్రయ త్నాలు ముమ్మరం చేస్తున్నారు .అధిష్ఠానం తీసుకున్న నిర్ణయం ప్రస్తుతం ఆశావహులుగా ఉన్నవారికి ఊహించని షాక్ ఇస్తుందా లేదా పదవి ఆశ చూపి వదిలేస్తుందా? వీరిలో పాత కాంగ్రెస్ అభ్యర్థులు ఇప్పకాయల నర్సయ్య, మేకల బిక్షపతి, ముదుతన పల్లి శంకర్, మొట్టే కిరణ్, లు ఉన్నారు. వీరంతా అధిష్ఠానం కొత్తగా సూచించిన నిబంధన పరిధిలో నడుస్తారా పోటీ నుంచి తప్పుకోవాల్సిన పరిస్థితి వస్తుందా. పార్టీ కేడర్ అభిప్రాయాన్ని తెలుసుకున్న తర్వాత సూచించే పేర్లలోనుంచి ఒకరిని మండలం అధ్యక్ష పదవికి ఎంపిక చేసే అవకాశం ఉంటుంది. కాగా రేగొండ అధ్యక్ష పదవి కొత్త కాంగ్రెస్ నాయకులకు, పాత కాంగ్రెస్ నాయకులకు దక్కుతుంద వేచి చూడాలి.

రేగొండ లో మారుతున్న రాజకీయం

పార్టీలో మొదటి నుంచి ఉన్నవారికి అవకాశం కల్పిస్తామని అధిష్ఠానం పేర్కొనడం పార్టీ శ్రేణుల్లో సంతోషాన్ని నింపింది. ప్రధానంగా పదేళ్లకుగా పార్టీ కోసం సేవలందించినవారికే అవ కాశమిస్తామనడాన్ని వారు స్వాగతిస్తున్నారు. కానీ మళ్ళీ పాత అధ్యక్షులు నర్సయ్య నా.అని కొంతమంది కార్యకర్తలు నాయ కులు గుసగుసలడుతున్నారు. అధికారం రాకముందు అధికారం వచ్చాక ఒక్కరే ఉంటే పార్టీకి నష్టం జరుగుతుంది అని ముచ్చట స్తున్నారు. ఈసారి యువత కు అవకాశం ఇవ్వాలని ప్రజలతో నాయకులతో చురుగ్గ ఉండే వేక్తిని అధ్యక్షులు గా నియమిం చాలని కోరుతున్నారు. ఇప్పుడున్న అధ్యక్షులు పార్టీకి చెందిన మీటింగ్ లు సమావేశలకు సరైన సమాచారం ఇవ్వడం లేదని ఎదో నాలుగు ముక్కలు వాట్సాప్ లో పోస్ట్ చేసి అదే సమాచారం అనుకోని రావాలి అంటున్నాడని అసహనం వెక్తం చేస్తున్నారు. నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రేగొండ మండల అధ్యక్ష పదవి సరైన నాయకుడికి ఇస్తారా చూడాలి

# ప్రతి శాఖ అధికారులు నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలి

**మేడారం జాతరపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి.**
**150 కోట్ల రూపాయలతో భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు.**
**భక్తులకు అమ్మవార్లపై భక్తి విశ్వాసం పెంపొందించాలి.**
**దేవుళ్ళ వద్ద రాజకీయం చేసిన నాయకులు ఎవరు ఎదగలేదు.**
**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**
**మంత్రి సీతక్క**












**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09**వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరగనున్న మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతరను పురస్కరించు కొని భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, మేడారంలో జరుగునున్న పనులను పరిశీలించడానికి వారం లోగా ముఖ్యమంత్రి మేడారాన్ని పర్యటిస్తారని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మంత్రి సీతక్క అన్నారు.మంగళవారం జిల్లాలోని ఎస్ఎస్ తాడువాయి మండ లం మేడారం గ్రామంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ డాక్టర్ శబరిష్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చంద్ర లతో కలసి ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న విఐపి పార్కింగ్ రోడ్డు, పోలీస్ కంట్రోల్ రూమ్, హరిత హెూటల్ తదితర ప్రాంతాలను పరిశీలించారు.అనంతరం మేడారంలోని ఐటీడీఏ సమావేశపు హాల్లో అమ్మవార్ల పూజారు లు, అన్ని శాఖల అధికారులతో శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర 2026 పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ భక్తుల సౌకర్యాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 150 కోట్ల రూపాయలను కేటాయించిందని, కేటాయించిన నిధులతో ఆయా శాఖల అధి కారులు 100 రోజుల నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గద్దెల ప్రాంతంలో పూజారుల మనోభావాలు దెబ్బ తినకుండా వారి సూచనలు మేరకు నూతన హంగులతో శ్వాశతంగా నిలిచిపోయే లా పనులు చేయాలని,మేడారం గ్రామస్తులు పూజార్ల అభిప్రాయాలను సైతం పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర పండుగనే కాకుండా మరో కుంభమేళా తరహాలో జరగను న్న జాతరకు సామాన్య పౌరుని నుండి రాష్ట్రపతి, ప్రధానమంత్రి లాంటి ముఖ్యులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వివిఐపి లకు ఇబ్బందులు రాకుండా విమానాలు సైతం దిగే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈసారి చేపట్టనున్న పనులు శాశ్వతంగా ఉండే విధంగా పనులపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. దేవుళ్ళు కలిగిన ప్రాంతంలో రాజకీయాలు చేసే ఏ రాజకీయ నాయకుడు ఎదగలేదని, రానున్న మహా జాతరను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. భక్తులకు అమ్మవార్లపై భక్తి విశ్వాసం పెంపొందించేలా జాతర ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు.ఈ సమావేశంలో ఫ్లీచ్ ఇండియా ఫౌండేషన్ స్థపతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ ఈ శివ నాగిరెడ్డి, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఈ ఓ వీరస్వామి, ఆర్కెటెక్చర్, ఇంజనీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మేడారం జాతర రెండో పంటకు నష్ట పరిహారం ఇవ్వాలి అని మంత్రి సీతక్కను కలిసిన రైతులు

**సానుకూలంగా స్పందించి రైతులకు నష్ట పరిహారం కోసం కలెక్టర్ ను ఆదేశించిన మంత్రి సీతక్క**
**హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు**



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09:**తాడ్వాయి మండలం మేడారం ఐటీడీ ఏ గెస్ట్ హౌస్ లో రైతు సహకార సొసైటీ చైర్మన్ పులి సంపత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు అనంత రెడ్డి, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ మరియు గ్రామీనాబీ వృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క మేడారం జాతర సమయంలో మేడారం, రెడ్డి గూడెం, ఊరట్టం, కన్నెపల్లి, కొత్తూరు, నార్లపూర్, వెంగ్లాపూర్ గ్రామాలలో రెండో పంట నష్టపరిహారం ఇవ్వాలి అని వినతి పత్రం ఇచ్చి మంత్రి సీతక్క కు సమస్య వివరించడం జరిగింది మేడారం జాతర సమయంలో భక్తుల వాహనాలు పార్కింగ్ కోసం వేయి మంది రైతు ల భూములు సుమారుగా 1500 వందల ఎకరాలు నష్ట పోతున్నట్ల తెలపగ సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే నష్ట పరిహారం కోసం రైతుల సర్వే చేసి నష్ట పరిహారం ఇవ్వాలి అని ప్రక్కన ఉన్న ములుగు కలెక్టర్ టీ ఎస్ దివాకర ను, ములుగు ఆర్ డి ఓ తాడ్వాయి తహసీల్దార్ లను ఆదేశించారు అనంతరం రైతు సొసైటీ అధ్యక్షులు పులి సంపత్ గౌడ్, అనంత రెడ్డి లు మాట్లాడుతూ కొంతమంది బీజేపీ బిఆర్ స్ నాయకులు రైతు పేరుతో రాజకీయం చేస్తూ గతం లో రాష్ట్రము అధికారం లో ఉండి ఏం చేయకుండా ఈరోజు సర్పంచ్ ఎన్నికలు వస్తున్నాయ్ కాబట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలి అని చూస్తున్నారు అని అన్నారు గతం లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ జడ్పీ ఛైర్పర్సన్, మంత్రులు గా ఈ ప్రాంతం వాళ్ళు ఉండి ఏం చేసారో ప్రజలు గమనించాలి అని కేంద్రం లో 11 సంవత్సరం ల నుండి అధికారం లో ఉన్న బీజేపీ నాయకులు ఏం చేస్తున్నారో చెప్పాలి అని, ఈ సారి జాతర కు చరిత్ర లో ఉహించని స్థాయిలో మేడారం మాస్టర్ ప్లాన్ 236.2 కోట్ల రూపాయలు మంత్రి సీతక్క గారు మంజూరు చేస్తే అది ఓర్వలేక జాతర ప్రాచుర్యం దెబ్బ తినేల వ్యవరస్తున్న నాయకుల విధానం ప్రజలు గమనిస్తున్నారు అని తెలంగాణ వచ్చాక అధికారం లో ఉన్న బిఆర్ స్ ప్రభుత్వం మేడారం ప్రాంతం కు వాళ్ళు చేసింది శూన్యం అని దేవుళ్ళ పేరుతో రాజకీయం చేసే వాళ్ళు నాశనం అయినట్లు చరిత్ర లో ఉంది అని గుడి అభివృద్ధి వేరు, రైతులకు నష్టపరిహారం విషయం వేరు అని రైతు పేరు తో రాజకీయం చేసేవాళ్ళు మంత్రి కి లేదా కలెక్టర్ కు దరఖాస్తు ఇవ్వకుండా స్థానిక ఎన్నికల లో ప్రచారం ల రాజకీయం చేయడం సిగ్గు చేటు అని మంత్రి సీతక్క గారిని బద్నామ్ చేయాలి అని చూస్తే ఊరుకోం అని అన్నారు.గత ప్రభుత్వం లో బాబు రెడ్డి కి సంబందించిన భూమి ప్రభుత్వం బలవంతం గా గుంజుకొని ఎలాంటి నష్టపరిహారం ఇవ్వనప్పుడు ఏం చేసారో చెప్పాలి అని అన్నారు రైతులకు న్యాయం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అన్నారు దసర పండుగ తర్వాత మంత్రి సీతక్క, కలెక్టర్ ఆధ్వర్యంలో జాతర కు నష్ట పోతున్న రైతులు అందరితో సమావేశం పెడుతున్నట్లు తెలిపారు సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ మాట్లాడుతూ 20 సంవత్సరం నుండి ఉన్న మా ప్రాంతం రైతుల సమస్య ను అడిగిన వెంటనే పరిష్కారం చూపిన మంత్రి సీతక్క గారికి ఈ ప్రాంతం రైతలందరి తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ముజాపర్, పీరీల వెంకన్న, జంగా వెంకటేష్,చెర్ప వీరమోహన్ రావు, రాజయ్య, బాపురెడ్డి పోడెం బాబు తదితరులు పాల్గొన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# లయన్స్ ఎండి 320 అవార్డు నైట్ లో అవార్డ్స్ అందుకున్న ములుగు లయన్స్ సభ్యులు




**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09** లయన్స్ ఇంటర్నేషనల్ ఎండి 320 మల్టిపుల్ అవార్డు నైట్ కార్యక్రమం నిన్న రాత్రి కేబీఎన్ కన్వెన్షన్,కొంపల్లి హైదరాబాద్ నందు అంగరంగ వైభవంగా జరిగినది 2024 25 సంవత్సర కాలానికి 8 డిస్టిక్ల నుండి లయన్స్ సభ్యుల యొక్క సేవలు గుర్తించి వారికి మల్టిపుల్ లెవల్లో ప్రత్యేకమైన అవార్డుతో లయన్ జి బాపూరావు ఐపిడి జి చైర్మన్ ఎల్ సి ఓ ఐ ముఖ్యఅతిథిగా, సునీల్ కుమార్ పి ఐ డి.సి ఏ 6 ఏరియా లీడర్, ఎండి 320 ఏరియామల్టిపుల్ కౌన్సిల్ సభ్యులు, 8 డిస్టిక్ల గవర్నర్ల సమక్షంలో సేవా కార్యక్రమాలు చేసిన లయన్స్ సభ్యులను ఘనంగా సన్మానించి జ్ఞాపకం అందజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ క్లబ్ నుండి 2024 25 కాలంలో అనేక సేవా కార్యక్రమాలు అవగాహన సదస్సులు నిర్వహించినందుకు గాను లయన్ చుంచు రమేష్ సెక్రటరీ, లయన్ సానికొమ్ము రవీందర్ రెడ్డి ట్రెజరర్ లను ముఖ్య అతిథుల చేతుల మీదుగా సన్మానించే జ్ఞాపకం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి లయన్ జి బాబురావు స్పెషల్ అతిథి లయన్ ఆర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ఇండియాలో ఎండి 320 చాలా ప్రత్యేకత ఉందని సేవా కార్యక్రమంలో ఇంటర్నేషనల్ లెవల్లో ముందుంటారని అన్నారు రాబోయే కాలంలో కూడా సేవా కార్యక్రమాలు ముందుండాలని ఇంటర్నేషనల్ లెవల్లో అవార్డులు తీసుకోవాలని అన్నారు మెంబర్షిప్ గ్రోత్ లో కూడా ఇంటర్నేషనల్ లెవెల్ లో ఎండి 320 ముందుందని కొనియాడారు. ఈ సందర్భంగా అవార్డ్స్ అందుకున్న లయన్స్ సభ్యులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల గోపాలరావు గ్యాట్ ఏరియా లీడర్,దీపక్ భట్టాచార్జి ఎల్ సి ఐ ఎఫ్ ఏరియా లీడర్, లయన్ రాజేంద్రప్రసాద్ కౌన్సిల్ చైర్మన్,నరేందర్ రెడ్డి ఎల్ సి ఎఫ్ ఏరియా లీడర్, కౌన్సిల్ టీం రాజిరెడ్డి మోహన్రావు, హరీష్ రెడ్డి, వెంకటేశ్వరరావు, శివప్రసాద్, మల్లారెడ్డి,ఎనిమిది డిస్ట్రిక్ట్ గవర్నర్లు ఉప గవర్నర్లు రెండవ గవర్నర్లు లయన్స్ లీడర్స్ లయన్స్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అన్ని గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రధాన లక్ష్యం

**భూపాలపల్లి నియోజకవర్గాన్ని రాష్టంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్న ఎమ్మెల్యే జీఎస్సార్**

**రూ.1640 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే**

**పనులన్నీ నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని గుత్తేదార్లకు సూచించిన ఎమ్మెల్యే**



**భూపాల పల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09** :భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రధాన లక్ష్యమని, నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్ళపల్లి, టేకుమట్ల, చిట్యాల గణపురం మండలాల్లోని వివిధ గ్రామాలల్లో ఎమ్మెల్యే పర్యటించారు. మంగళవారం ఒక్కరోజే సుమారు రూ.16 కోట్ల 40 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీలకతీతంగా అన్ని గ్రామాలను అభివృద్ధి పరచనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజాప్రతినిధుల సమన్వయంతో, ప్రజల భాగస్వామ్యంతో సీఎం నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో పాటు సకాలంలో పూర్తయ్యేలా కాంట్రాక్టర్లు, గుత్తేదారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల డబ్బుతో జరుగుతున్న ప్రతి పనిలో పారదర్శకత ఉండాలని, అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేస్తూ, ప్రతి గ్రామంలో సమగ్రాభివృద్ధి సాధించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం మొగుళ్ళపల్లి మండలం రంగాపురం గ్రామంలో రంగాపురం నుండి జూకల్ వరకు రూ.30 లక్షలు, ఇస్సిపేటలో ఇస్సిపేట నుండి చింతలపల్లి వయా పాత ఇస్సిపేట వరకు రూ.100 లక్షలు, ఇస్సిపేట నుండి వాగోడ్డుపల్లి వరకు రూ.120 లక్షలతో శంకుస్థాపనలు చేశారు. టేకుమట్ల మండలం అంకుశాపూర్ గ్రామంలో అంకుశాపూర్ నుండి సుబ్బక్కపల్లి వరకు రూ.10 లక్షలు, రామకృష్ణాపూర్(టి) ఆర్ అండ్ బి రోడ్డు నుండి అంకుశాపూర్ వరకు రూ.10 లక్షలు, రామకృష్ణాపూర్(టి) నుండి వ్యవసాయ పంట పొలాలకు వెళ్లే రోడ్డు రూ.100 లక్షలు, వెలిశాల గ్రామంలో రూ. 20 లక్షలతో కొత్తగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. చిట్యాల మండలం గిద్దెముత్తారం గ్రామంలో గిద్దెముత్తారం నుండి కాల్వపల్లి గ్రామాల మధ్యలో రూ.100 లక్షల రూపాయలతో స్లాబ్ కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గణపురం మండలం గణపురం మండల కేంద్రంలో చర్లపల్లి చింతల నుండి లద్దబండ వాగు వరకు రూ.130 లక్షలు, ఆర్ అండ్ బీ రోడ్డు బీసీ కాలనీ బుద్ధారం నుండి చెంచు కాలనీ మీదుగా రామాంజపూర్ వరకు రూ.400 లక్షల, గణపురం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ నుండి లద్దబండ వాగు వరకు రూ.20 లక్షలు, కోటగుళ్ల నుండి మామిండ్ల పంపు వరకు రూ.50 లక్షలు, కోటగుళ్ల నుండి స్మశాన వాటిక వరకు రూ.250 లక్షలు, చెల్పూర్ గ్రామంలోని పంచాయతీరాజ్ రోడ్డు నుండి చెల్పూర్ మాటు వరకు రూ.100 లక్షలు, పిడబ్ల్యుడి రోడ్డు కుందయ్యపల్లి నుండి చెల్పూర్ వరకు రూ.100 లక్షలు, రవి నగర్ నుండి టేకులపాడు వరకు రూ.100 లక్షలతో రోడ్ల అభివృద్ధి పనులకు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలినేని లింగారావు, మొగుళ్లపల్లి తహసిల్దార్ జాలీ సునీతా రెడ్డి, మొగుళ్లపల్లి ఎంపీడీవో గోడిశాల సురేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.ద

# దురిశెట్టి నిరంజన్ పై పీడీ యాక్ట్ నమోదు

**-గణపురం సీఐ సిహెచ్ కరుణాకర్ రావు**

**భూపాల పల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09** దొంగతనాలకు అలవాటు పడి..నిరంతరం శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ.. చట్ట విరుద్ధమైన కార్యకలాపాలలో తలదూర్చుతున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని జంగేడు గ్రామానికి చెందిన దురిశెట్టి నిరంజన్ (28) అను వ్యక్తిపై జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే (ఐపిఎస్), భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు ఆదేశాల మేరకు ప్రివెంటివ్ డీటెన్షన్ పీడీ యాక్ట్ చట్టాన్ని అమలు చేశామని గణపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణాకర్ రావు తెలిపారు. మంగళవారం సీఐ తన ఛాంబర్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దురిశెట్టి నిరంజన్ అనే వ్యక్తి హోటల్ వ్యాపారం చేస్తూ..దొంగతనాలకు అలవాటు పడ్డాడని, పలు దొంగతనాల కేసులలో నిందితుడైన నిరంజన్ నేర ప్రవృత్తితో చట్ట విరుద్ధమైన కార్యకలాపాలలో తలదూర్చుతూ..నిరంతరం శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నందున అతనిపై పలు పోలీస్ స్టేషన్లలో దొంగతనం కేసులు నమోదయ్యాయని, ఒక జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోనే 20 కి పైగా కేసులు నమోదయ్యాయన్నారు. దురిశెట్టి నిరంజన్ ప్రవర్తన మార్చుకొమ్మని పలుమార్లు పోలీసులు హెచ్చరించిన పట్టించుకోకపోవడంతో..జిల్లా పోలీసులు ఆయన పైన ఉన్న రికార్డులు, నేర ప్రవర్తనను సమగ్రంగా పరిశీలించి..ప్రజాశాంతి పరిరక్షణ కోసం అతనిపై ప్రివెంటివ్ డీటెన్షన్ పీడీ యాక్ట్ చట్టం కింద అదుపులోకి తీసుకొని, అతన్ని చర్లపల్లి జైలులో నిర్బంధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ సిహెచ్ కరుణాకర్ రావు మాట్లాడారు. నేర ప్రవృత్తి కలిగిన నేరస్తులు పద్ధతులు మార్చుకొని..సక్రమంగా సరైన మార్గంలో పయనిస్తూ..ఎవరికి ఎలాంటి ఆటంకాలు చేయకుండా..ఉపాధి మార్గాలను ఎంచుకొని అభివృద్ధి పదం వైపు పయనించాలన్నారు. కానీ చట్ట విరుద్ధమైన కార్యకారపాలలో తలదూర్చుతూ..శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించి పీడి యాక్ట్ చట్టం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# మేడారం ఖ్యాతిని ప్రపంచం నలుమూలల తెలిసేలా మేడారం జాతర ఏర్పాట్లు నిర్వహిస్తామని చెప్పుతున్న మంత్రి సీతక్క

**ఈ నెల 13 వ తారీఖున మేడారం విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి**

**ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర అయిన మేడారం జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తాం**

**మేడారం సమ్మక్క - సారలమ్మ తల్లుల విశిష్ఠత ప్రపంచం అంతటా తెలిసేలా పనులు నిర్వహిస్తాం**

**మేడారం దేవతల పైన రాజకీయాలు చేస్తున్న బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులకు ఆ దేవతల శాపాలు తగులుతాయి**

**శవ రాజకీయాలు చేయడం కాదు, దమ్ముంటే ప్రజాసేవ చేయండి**

**ఆసియా ఖండంలో అతి పెద్ద రెండవ కుంభమేళాను భక్తులకు ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తాం**





**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09** గోవింద రావుపేట మండల కేంద్రంలోని సోమలగడ్డ రోడ్డు ఎదురుగా ఉన్న పి.ఎస్.ఆర్. గార్డెన్స్ యందు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ములుగు జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా దనసరి అనసూయ సీతక్క విచ్చేసి మేడారం సమ్మక్క - సారలమ్మ తల్లుల విశిష్ఠత ప్రపంచం నలుమూలల తెలిసేలా మేడారం జాతర ఏర్పాట్లు నిర్వహిస్తామని, ఈ నెల 13న మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించడానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ సందర్భముగా సీతక్క మాట్లాడుతూ బి.ఆర్.ఎస్. పార్టీ పదేండ్లు అధికారంలో ఉండి లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తా అని భర్తీ కూడా చేయలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే 53000 ఉద్యోగాలను భర్తీ చేశాం అని, ఇంకా 22000 ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం అని, అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం అని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసిందని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఐ.టి.డి.ఏ. పరిధి నుండి గిరిజన ప్రాంతాల్లో ఇండ్లు ఎక్కువగా వచ్చేలా మాట్లాడి, 1500 ఇండ్లు అదనంగా ఇవ్వడం జరిగిందని, అలాగే రైతు భరోసాతో సంవత్సరానికి 12000/- రూపాయలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రైతు కూలీలకు సంవత్సరానికి 12000/- రూపాయలు, రేషన్ కార్డులు లేని వారికి అందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాం అని, అలాగే ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడతంకుడా మంజూరు చేస్తాం అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని కోరారు. ప్రజల్లోకి కార్యకర్తలు చొచ్చుకొని పోవాలి అని ప్రజా సమస్యల పరిష్కారం దిశగా నాయకులు అడుగులు వేసి అర్హులైన వారికి ప్రజాపాలన పథకాలు చేరే విధంగా కృషి చేయాలని అన్నారు.అలాగే ప్రతి ఒక్క కార్యకర్త సమన్వయంతో పని చేయాలని, ప్రభుత్వం వచ్చిన రెండేళ్ల లోపు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని, మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఉచిత డ్వాక్రా రుణాలు ఇచ్చి మహిళలను అభివృద్ధి పథంలో నడుపుతున్నదని, అలాగే రైతులకు పెద్ద పీట వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు 2018 నుండి డిసెంబర్ 9 2023 వరకు పంట రుణాలు తీసుకున్న వారికి 2 లక్షల పంట రుణమాఫీ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది, అలాగే రైతు భరోసా ద్వారా ఎకరానికి 12000 రూపాయలు సంవత్సరానికి రైతులకు అందించడం జరిగింది అని, అలాగే రైతు కూలీలకు కూడా 12000 రూపాయల భరోసా కూడా అందించడం జరిగింది అని, కాబట్టి ప్రతి ఒక్క పథకం కూడా గడప గడపకు చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నేను ఉంటానని, రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులకు అందేలా నాయకులు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు సముచిత పదవులు దక్కుతాయని అన్నారు. అలాగే రానున్న మేడారం జాతర పనులను పరిశీలించడానికి, మేడారం సమ్మక్క - సారలమ్మ తల్లుల ఆశీర్వాదం కోసం ఈ నెల 13న విచ్చేస్తున్న మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.కొందరు బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు వారి రాజకీయ లబ్ధి కొరకు శవ రాజకీయాలు చేస్తున్నారని, మేడారం సమ్మక్క - సారలమ్మ దేవతలను అడ్డుపెట్టుకుని నీచ రాజకీయాలు చేస్తున్నారని, అలాంటి వారికి ఆ దేవతల శాపాలు తగులుతాయని వాపోయారు. నేను ప్రజాక్షేత్రం నుండి ప్రజా సమస్యపై పోరాడి వచ్చిన వ్యక్తిని అని, మీ నక్క జిత్తులు, వినయాలు ఇక్కడ పారవని, ములుగు జిల్లా ప్రజలు చైతన్యవంతులు అని, మీరు గత పదేండ్లు అధికారంలో ఉండి ములుగు జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమి లేదని, మీరు ఇవ్వాళ నా గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. మీ కుటిల రాజకీయాలను, దీచ రాజకీయాలకు లొంగిపోయే వ్యక్తిని కాదని అన్నారు. మేడారం సమ్మక్క - సారలమ్మ జాతర ఖ్యాతిని పెంచేలా, ప్రపంచం నలుమూలల మేడారం జాతర విశిష్ఠత తెలిసేలా మేడారం జాతర నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లాది రాంరెడ్డి, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ములుగు జిల్లా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# సేఫ్టీ మొకుతో సేఫ్టీ గా ఉండాలి

**ప్రతి ఒక్కరూ కాటమయ్య రక్షణ కిట్టు ఉపయోగించుకోవాలి.**

**ఎక్సైజ్ సీఐ సుధీర్ కుమార్.**

**ఏజెన్సీ గీత కార్మికులకు అందరికి సెప్టి మొకులు తక్షణమే ఇవ్వాలి**





**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09** :ములుగు మండలంలోని జంగాలపల్లి ఇంచర్ల తాటి వనంలో మూడో విడత కాటమయ్య రక్షణ కిట్ సేఫ్టీమొ కుల ట్రైనింగ్ ట్రైనర్స్ తో గీత కార్మికులకు శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎక్స్ ఐజ్ సీఐ సుధీర్ కుమార్ మాట్లాడుతూ వృత్తుల్లో ఒకటైన కల్లు గీత వృత్తి అతి ప్రమాదకరమై నదని కావున గీత కార్మికులకు ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్లు ఇవ్వడం జరుగుతుందని వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి కల్లుగీత కార్మిక సంఘం నిరంతర పోరాటాల ఫలితంగా ప్రభుత్వం గీత కార్మికులకాటమయ్య రక్షణ కిట్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు వృత్తి చేస్తున్న ప్రతి ఒక్కరికి ఏజెన్సీ నాన్సెన్స్ అనే తేడా లేకుండా అందరికీ ఇవ్వాలని ఆయన అన్నారు తక్షణమే అందరి కీ టూ వీలర్ బైక్ లు ఇవ్వాలని 50 సంవత్సరాలు నిండిన నా ప్రతి గీత కార్మికునికి వృత్తి పింఛన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తక్షణమే పరిష్కారం చేయాలని రవిగౌడ్ అన్నారు ములుగు జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని దానికోసం భూమి చూపించాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ మొకుల ట్రైనర్స్ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్. జిల్లా కమిటీ సభ్యులు పులి రమేష్ గౌడ్.గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు ముసనపెల్లి మొండయ్య గౌడ్ ఇంచెర్ల కల్లు గీత సొసైటీ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ గౌడ్. కార్యదర్శి దూలం శ్రీనివాస్ గౌడ్. కోనూరు రమేష్ గౌడ్. బీమగాని సాంబయ్య గౌడ్.తండా ప్రభాకర్ గౌడ్. ఎక్స్ ఐజ్ సిబ్బంది బీసీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ గ్రామానికి సిసి రోడ్ల మంజూరు.

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం.**

**ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలి.**

**రాష్ట పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క.**



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09:**మారుమూల, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని గ్రామాలలో నూతనంగా సీసీ రోడ్లను ఏర్పాటు చేస్తున్నామని, రానున్న రోజులలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళ వారం వెంకట పూర్ మండలంలో సింగారకుంటపల్లె కొత్త గ్రామ పంచాయతీ భవనం అంచనా 20 లక్షలు, నర్సాపూర్‌లో అంతర్గత సిసి రోడ్లు (08 వర్క్స్) అంచన 40 లక్షలు, నారాయణగిరి పల్లి అంగన్‌వాడి భవనం అంచనా 12 లక్షల నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్ లతో కలసి శంకుస్థాపన, నారాయణగిరి పల్లి లో అంచన 45 లక్షల టి నిర్మించిన అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీ (09 వర్క్స్) పనులను ప్రారంభించారుఈ సందర్భంలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అంతర్గత రోడ్లను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రధాన రహదారులను విస్తరణ పరచడం జరుగుతున్నదని అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, ఇండ్లు మంజూరు కానీ నిరుపేదలు ఎవరు ఆందోళన కింద వద్దని తెలిపారు.ప్రతి మహిళ మహిళా సంఘాల గ్రూపులో చేరి వడ్డీ లేని రుణాలను పొందడమే కాకుండా బ్యాంకుల ద్వారా రుణాలు పొంది పలు వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగవచ్చని అన్నారు. ఎక్కడ అభివృద్ధి చెందని ప్రాంతాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం, రోడ్లు విస్తరణ పనులు చేపట్టడం ముఖ్యమంత్రి ఆదేశాలతో జరుగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ అజయ్, డి ఆర్ డి ఓ శ్రీనివాస రావు, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం

**-కలహాలతో ఉన్న కక్షిదారులు..కదలిరండి- కలిసిపోండి**

**-మొగుళ్ళపల్లి ఎస్ఐ బోరుగుల అశోక్**

**-లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి**

**-సెప్టెంబర్ 9న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టులో నేషనల్ లోక్ అదాలత్**




**మొగుళ్ళ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 09** రాజీ మార్గమే రాజమార్గమని, కలహాలతో ఉన్న కక్షిదారులు సెప్టెంబర్ 13న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టులో నిర్వహించబోయే నేషనల్ లోక్ అదాలత్ కు కలిసివచ్చి..కేసులను పరిష్కరించుకొని, కలిసి పోవాల్సిందిగా మొగుళ్ళపల్లి ఎస్ఐ బోరుగుల అశోక్ మొగుళ్ళపల్లి మండల ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన తన చాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లోక్ అదాలత్ లో న్యాయ శాస్త్ర కోవిదులు, అధికార, అనధికార ప్రముఖుల సమక్షంలో..స్నేహపూరితమైన వాతావరణంలో ఉభయ పక్షాలకు ఆమోదయోగ్యమైన తీర్పు ద్వారా మీకు ఉండబడినటువంటి కేసులలో తుది పరిష్కారం పొందవచ్చని తెలిపారు. వ్యయ ప్రయాసలు లేని సత్వర న్యాయం పొందాలంటే లోక్ అదాలత్ వ్యవస్థను వినియోగించుకోవాలన్నారు. చిరకాలంగా కోర్టులందు అపరిష్కృతంగా నిలిచిపోయిన కేసులను తక్కువ వ్యవధిలో ఖర్చు లేకుండా లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. భార్యాభర్తల మధ్య గల వివాహ సంబంధమైన వివాదములు, మనోవర్తి, విడాకులు, అత్తింటి వారి ఆరళ్లు పిల్లల మనోవర్తి, అన్ని రకాల సివిల్ కేసులు, భూ వివాదాలు, చట్టరీత్యా రాజీకి అర్హతైన అన్ని రకాల క్రిమినల్ కేసులు మరియు చెక్ బౌన్స్ మొదలైన కేసులకు లోక్ అదాలత్ ద్వారా శాశ్వతమైన, అంగీకారమైన, యోగ్యమైన సత్వర పరిష్కారాలను పొందవచ్చున్నారు. కోర్టుల చుట్టూ పలుమార్లు తిరగవలసిన పని లేకుండా సృహృద్భావ వాతావరణంలో అప్పీలు లేని, న్యాయబద్ధమైన అంతిమ తీర్పులు పొందాలంటే లోక్ అదాలత్ లను వినియోగించుకోవాలన్నారు. కోర్టులో పెండింగ్ కేసులు ఉన్న వారు ఎస్ఐ బోరుగుల అశోక్ ఫోన్ నం:- 8712658126, కోర్టు కానిస్టేబుల్ సుమలత ఫోన్ నం:- 9603396097, పోలీస్ స్టేషన్ ఫోన్ నం:- 8712658147 లకు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

# నందిగామలో ఉద్రిక్తత రోడ్డు పై బైఠాయించిన వైసీపీ నేతలు



**ఎన్టీఆర్ జిల్లా:** నందిగామలో ఉద్రిక్తత నెలకొంది. వైసీపీ నేతల నిరసన ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంతో ఆ పార్టీ శ్రేణులు ఆందోళనకు దిగారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ చేపట్టిన అన్నదాత పోరు కార్యక్రమాన్ని శాంతియుతంగా నిర్వహించుకునేందుకు పోలీసు శాఖ అనుమతులు ఇచ్చింది. అయితే, పోలీసు శాఖ అనుమతులు ఇవ్వలేదని వైసీపీ అసత్య ప్రచారం చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టింది. నిబంధనలకు అనుగుణంగా కార్యక్రమం నిర్వహించు కోవాలని పోలీసు శాఖ చెప్పినప్పటికీ ఆ పార్టీ శ్రేణులు లెక్కచేయలేదు. లను అతి కొద్ది మంది మాత్రమే కలసి వినతిపత్రం అందజేయాలని పోలీసు శాఖ సూచించింది.నిరసన కార్యక్రమాలు, ర్యాలీలకు ఎటువంటి అనుమతి లేదని హెచ్చరించింది. అయితే, అధికారులు చెప్పిన నియమాలు పాటించకపోవడంతో పోలీసులు వైసీపీ నిరసన ర్యాలీని అడ్డుకున్నారు. దీంతో అడ్డుకున్న పోలీసులపై వైసీపీ నేతలు వాగ్వాదానికి దిగారు. ఎమ్మెల్సీ జగన్మోహన్, వైసీపీ నేతలు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ నేపథ్యంలో అక్కడ టెన్షన్ వాతవారణం నెలకొంది.

# వైఎస్ వివేకా హత్య కేసులో విచారణ వాయిదా వేసిన సుప్రీంకోర్టు



**అమరావతి:** వైఎస్ వివేకా హత్య కేసు విచారణ మరోసారి వాయిదా పడింది. అఫిడవిట్ దాఖలుకు సీబీఐ సమయం కోరడంతో సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. తదుపరి విచారణను ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసింది.వైఎస్ వివేకా హత్య కేసులో కుట్ర కోణంపై తదుపరి దర్యాప్తు అవసరమా? లేదా? అనే విషయంపై స్పష్టత ఇవ్వాలని గత విచారణ సందర్భంగా సీబీఐని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. దీనిపై తమ వాదనలు వినిపించేందుకు సిద్ధం కావాల్సి ఉందని.. దీనికోసం మరింత సమయం కావాలని సీబీఐ తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు అత్యున్నత న్యాయస్థానానికి విన్నవించారు. అఫిడవిట్ దాఖలు చేసేందుకు మరింత గడువు కావాలని అభ్యర్థించారు.సీబీఐ వినతిని పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్ ధర్మాసనం.. తదుపరి విచారణను ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసింది. ఈ రోజున మధ్యాహ్నం 2 గంటలకు విచారణ చేపట్టనుంది.

# లిక్కర్ స్కాం కేసులో ఐదుగురికి బెయిల్ ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఎంపీ మిథున్‌రెడ్డి ఓటు!



**విజయవాడ, సెప్టెంబర్ 9:** లిక్కర్ స్కాం కేసులో నిందితుల రిమాండ్ నేటితో ముగిసింది. దీంతో విజయవాడ జిల్లా జైలు, గుంటూరు జిల్లా జైలులో ఉన్న నిందితులను కోర్టులో సిట్ అధికారులు హాజరు పరచనున్నారు. లిక్కర్ స్కాం కేసులో 12 మందిని అరెస్టు చేయగా.. వారిలో నలుగురికి ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. తాజాగా లిక్కర్ స్కాం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి మధ్యంతర బెయిల్ పై విడుదలయ్యాడు. మొత్తం ఐదుగురికి బెయిల్ మంజూరైంది. మరోవైపు నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మిగిలిన ఏడుగురు నిందితులను ఏసీబీ కోర్టులో సిట్ అధికారులు హాజరు పరచనున్నారుఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు మిథున్ రెడ్డికి మధ్యంతర బెయిల్ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి ఏ30 పైలా దిలీప్, ఏ1 ధనుంజయ రెడ్డి, ఏ32కృష్ణ మోహన్ రెడ్డి, ఏ33 బాలాజీ గోవిందప్ప, బెయిల్‌పై విడుదలయ్యారు. లిక్కర్ కేసులో నిందితుడిగా ఉన్న మిథున్ రెడ్డికి ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఏసీబీ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈనెల 11వ తేదీన రాజమండ్రి సెంట్రల్ జైలులో మిథున్ రెడ్డి సరెండర్ కానున్నాడు.

# యూరియాపై వైసీపీది అసత్య ప్రచారం మంత్రి సుభాష్ ఫైర్



**అమరావతి, సెప్టెంబరు9:** యూరియాపై వైసీపీ నేతలు చేస్తున్న దుష్ప్రచారంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. వైసీపీ ప్రతిపక్షం కాదు విషవృక్షమని విమర్శించా రు. ఏపీలో యూరియా కొరత ఉందని చెప్పడం పూర్తిగా అవాస్తవమని అన్నారు. కేవలం రైతులను భయాందోళ నలకు గురిచేసి రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే వైసీపీ నేతలు విష ప్రచారానికి తెరలేపారని ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ప్రతి ఏడాది సగటున 5 లక్షల టన్నుల యూరియా మాత్రమే రైతులకు అందించారని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ ఖరీఫ్ సీజన్‌లో 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఇప్పటికే ఆగస్టు నెలాఖరు నాటికి 5,69,712 టన్నులు, ఈ నెలలో 94,482 టన్నులు సరఫరా చేశామని స్పష్టం చేశారు. మరో 40 వేల మెట్రిక్ టన్నులు ఈ నెల 10వ తేదీలోగా రైతులకు చేరనుందని వెల్లడించారు మంత్రి వాసంశెట్టి సుభాష్.యూరియా కొరత ఉందంటూ తప్పుడు కథనాలతో కృత్రిమ కొరతను సృష్టించడం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శనమని నిప్పులు చెరిగారు. గత ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని జగన్ రెడ్డి పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభు త్వానికి వస్తున్న ప్రజాదరణను అడ్డుకునేందుకే వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు, డ్రామాలకు ని మండిపడ్డారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.

# భద్రత ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న హెూంశాఖ మంత్రి



**అనంతపురం:** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత సభ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. డ్రోన్ వ్యవస్థ ద్వారా తొలిసారిగా భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. 5వేల మంది పోలీసులతో సూపర్ 6 సూపర్ హిట్ సభకు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జగన్ రెడ్డి ప్యాలెస్ నుంచి బయటకు వస్తే పూర్తి వాస్తవాలు తెలుస్తాయని.. తప్పుడు ప్రచారాలు చేస్తే మాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. 15 నెలల్లో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల సరఫరాను పూర్తిగా నియంత్రించామన్నారు.సోషల్ మీడియా నియంత్రణకు త్వరలోనే చట్టం రాబోతోందని మంత్రి పేర్కొన్నారు. ఫేక్ ప్రచారాలు చేసే వారిని ఖచ్చితంగా నియంత్రిస్తామన్నారు. అనంతరం, పార్కింగ్ ప్రదేశాలతో పాటు వీఐపీల భద్రతా ఏర్పాట్ల వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అలాగే, సభ కారణంగా ఎక్కడ ట్రాఫిక్ జాం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి అనిత కీలక ఆదేశాలు జారీ చేశారు.

# ఏపీకి మరో 2 రోజుల్లో 50 వేల టన్నుల యూరియా: మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి:** కూటమి ప్రభుత్వం యూరియా సరఫరా చేయకుండా రైతులను ముప్పుతిప్పలు పెడుతోందని వైసీపీ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. సొంత మీడియా, సోషల్ మీడియాల్లో విస్తృతంగా కథనాలు వండివారుస్తుండటంతో.. ఏపీ వ్యవసాయశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు ఈ వార్తలపై స్పందించారు. మీడియా సమావేశం మాట్లాడుతూ.. వైసీపీ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని కొట్టిపడేశారు. వైసీపీ హయాంలోనే రైతులు యూరియా కోసం నానా అవస్థలు పడ్డారని.. కూటమి ప్రభుత్వం ముందుగానే యూరియా సరఫరా చేసి కొరతకు తెరదించిందని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు చొరవ చూపి కేంద్ర మంత్రి నడ్డాతో మాట్లాడటం వల్ల మరో రెండు రోజుల్లో రాష్ట్రానికి అదనంగా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా రానుందని పేర్కొన్నారు.యూరియా కొరతపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడా యూరియా సమస్య లేదని.. వైసీపీ కావాలని రాజకీయం చేస్తోందని స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. రబీకి కేంద్రం 9.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం130 కోట్లు ఖర్చు చేసి 7.37 లక్షల మంది రైతులకు విత్తనాలు రాయితీతో అందించిందని పేర్కొన్నారు. వైసీపీనే ఉచిత పంటల బీమా పేరుతో అన్నదాతలను దగా చేసిందని.. మా ప్రభుత్వం రైతులకు సమయానికి పరిహారం అందిస్తోందని అన్నారు.క్వింటా ఉల్లికి గత వైసీపీ సర్కార్ కేవలం రూ.770 మాత్రమే ఇస్తే.. కూటమి ప్రభుత్వం రూ.1200 మద్దతు ధర ప్రకటించడమే గాక.. అదే ధరకు కొనుగోలు చేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50 ల సబ్సిడీ రేటుతో విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. డ్రిప్ ఇరిగేషన్, ఆయిల్ పామ్ సాగులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం దేశంలోనే నంబర్ వన్‌గా మార్చగలిగినందుకు గర్వంగా ఉందన్నారు. టొమాటో, మామిడి, మిర్చి, కోకో, పొగాకు ధరలు పడిపోతే కూటమి ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందని గుర్తుచేశారు. పశుబీమా పరిహారం కూడా రూ.37,500 నుంచి రూ.50,000 కి పెంచి రైతులపై భారాన్ని తగ్గించామని అన్నారు. మత్స్యకారుల భృతి సైతం రూ.10,000 నుండి రూ.20,000లకు పెంచి 1.21 లక్షల కుటుంబాలకు 242.8 కోట్లు చెల్లించామని వెల్లడించారు.

# జగన్ అసెంబ్లీకి రావాలి మంత్రి సంధ్యారాణి సవాల్



**విశాఖపట్నం, సెప్టెంబరు9:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిఈసారి జరిగే అసెంబ్లీ సమావేశాలకు హాజరవ్వాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణి సవాల్ విసిరారు. ప్రజా సమస్యలపై మాట్లాడాలనుకుంటే అసెంబ్లీకి వచ్చి జగన్ మాట్లాడాలని హితవు పలికారు. ప్రజల తరపున నిలబడి మాట్లాడలేని జగన్‌కు ప్రతిపక్ష హెూదా ఎందుకని ప్రశ్నించారు. గతంలో టీడీపీకి 23 మంది ఎమ్మెల్యేలు ఉన్న అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై పోరాటం చేశామని గుర్తుచేశారు. జగన్ ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని ఆరోపించారు మంత్రి గుమ్మడి సంధ్యారాణి.18 కంపెనీలతో ఎంఓయూలు..ఏపీ గురించి మాట్లాడే అర్హత వైసీపీ నేతలకు లేదని విమర్శించారు. వైసీపీ నేతలు చేసిన ప్రజా వ్యతిరేక పనులతోనే ఎన్నికల్లో ఓడిపోయారని ఆక్షేపించారు. వైసీపీ హయాంలో సర్పంచులను పట్టించుకోలేదని, ఇబ్బందులకు గురిచేశారని మంత్రి సంధ్యారాణి ధ్వజమెత్తారు. ఇవాళ(మంగళవారం) విశాఖపట్నంలో గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్‌లో మంత్రి సంధ్యారాణి అరకు కాఫీ పంటపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అరకు కాఫీ అభివృద్ధితోపాటు, బెర్రీ బోరర్ తెగులుపైన ఈ సమావేశంలో చర్చించారు. ఈ క్రమంలో అధికారులకు మంత్రి సంధ్యారాణి కీలక సూచనలు చేశారు. అరకు కాఫీ ప్రపంచ వ్యాప్తంగా ఖ్యాతి గడిస్తోందని చెప్పుకొచ్చారు. అరకు కాఫీ విస్తృతి కోసం 18 కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు మానస పుత్రికగా అరకు కాఫీ ముందుకు వెళ్తుందని ఉద్ఘాటించారు.అరకు కాఫీకి సీఎం చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్..అరకు కాఫీకి సీఎం చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారని తెలిపారు. ఏపీ అసెంబ్లీ, పార్లమెంట్‌లలో అరకు కాఫీ స్టాల్స్ ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. 80 ఎకరాల కాఫీ తోటల్లో బెర్రీ బోరర్ తెగులు వ్యాప్తి చెందిందని చెప్పుకొచ్చారు. బెర్రీ బోరర్ తెగులు నివారణ కోసం చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అరకు కాఫీకి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వస్తున్న తరుణంలో వైరస్ సోకడం దురదృష్టకరమని పేర్కొన్నారు. 1.86 లక్షల ఎకరాల్లో కాఫీ పంటను గిరిజన రైతులు సాగుచేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్య తలు చేపట్టిన తర్వాత గిరిజన ప్రాంతాల్లో గంజాయికి దూరంగా ఉన్నారని వివరించారు. ఇప్పుడు కాఫీ పంటను గిరిజన రైతులు ఎక్కువగా సాగు చేస్తున్నారని తెలిపారు. బెర్రీ బోరర్ తెగులు వ్యాప్తితో నష్టపోయిన కాఫీ పంటకు కేజీకి రూ.50లు పరిహారం గిరిజన రైతులకు అందజేస్తున్నామని ప్రకటించారు మంత్రి గుమ్మడి సంధ్యారాణి.హైడ్రో పవర్ ప్రాజెక్టుపై అఖిలపక్ష సమావేశం..'కాఫీ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బెర్రీ బోరర్ తెగులు నివారణపై దృష్టి పెట్టాం. అరకు కాఫీ బ్రాండ్ ఎప్పటికీ పడిపోదు. కాఫీ రైతులు ఇబ్బందులు పడకుండా పరిహారం అందిస్తున్నాం. బెర్రీ బోరర్ తెగులు పంటకు వ్యాపించకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1300 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో రోడ్లు నిర్మించాం. వైసీపీ ప్రభుత్వంలో గిరిజన ప్రాంతాల్లో రోడ్లపై కనీసం దృష్టి పెట్టలేదు. గిరిజన ప్రాంతాల్లో జ్వరం, సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేకంగా తాము దృష్టి పెట్టాం. త్వరలోనే హైడ్రో పవర్ ప్రాజెక్టుపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తాం. అందరి అభిప్రాయాలను తీసుకుంటాం' అని మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు.

# ఆ ఐపీఎస్‌లకు మళ్లీ షాక్ ఇచ్చిన ప్రభుత్వం



**అమరావతి, సెప్టెంబర్ 09:** సీనియర ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులుకు ప్రభుత్వం మళ్లీ షాక్ ఇచ్చింది. ఆయనపై విధించిన సస్పెన్షన్‌ను మరో ఆరు నెలల పాటు ప్రభుత్వం పొడిగించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మంగళవారం జారీ చేశార. ముంబైకి చెందిన నటి కుమారి కాదంబరి జత్వానికి వ్యతిరేకంగా నమోదైన కేసులో సదరు ఐపీఎస్ అధికారి అధికారి.. అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు గతంలో నిర్ధారణ అయిన సంగతి తెలిసిందే.అయితే పీఎస్ఆర్ ఆంజనేయులు సస్పెన్షన్‌పై రివ్యూ కమిటీ.. సెప్టెంబర్ 2వ తేదీన సమావేశమైంది. అందులో భాగంగా జత్వాని కేసులో తాజా పరిణామాలను ఈ రివ్యూ కమిటీ పరిశీలించింది. సస్పెన్షన్ ఎత్తి వేస్తే.. ఈ కేసును ఆయన ప్రభావితం చేసే అవకాశాలున్నాయని ఈ రివ్యూ కమిటీ ఏకాభిప్రాయం వ్యక్తం చేసింది. దీంతో ఆయన సస్పెన్షన్‌ను మరో ఆరు నెలలపాటు పొడిగించాలని ప్రభుత్వానికి రివ్యూ కమిటీ సిఫార్సు చేసింది. దీంతో అందుకు అనుగుణంగా సీఎస్ కే. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో 2026, మార్చి8 వ తేదీ వరకు పీఎస్ఆర్ ఆంజనేయులుపై సస్పెన్షన్ పొడిగించినట్లు అయింది.ఇక ఇదే కేసులో ఐపీఎస్ అధికారి కాంతి రాణా టాటాపై ఇప్పటికే ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఆయనపై కూడా మరో ఆరు నెలల పాటు పొడిగించింది. రాణా టాటాపై ఉన్న సస్పెన్షన్ వేటు ఎత్తి వేస్తే.. ఈ కేసుపై ప్రభావం చూపే అవకాశం ఉందని రివ్యూ కమిటీ తన సమావేశంలో అభిప్రాయపడింది. ఇదే కారణాన్ని ప్రభుత్వానికి వివరించింది. దాంతో కాంతి రాణా టాటాపై సైతం ప్రభుత్వం సస్పెన్షన్‌కు పొడిగించింది. దీంతో 2026, మార్చి 8వ తేదీ వరకు ఆయనపై సస్పెన్షన్ విధించింది.

# నాలుగు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికలు



**అమరావతి, సెప్టెంబర్ 09:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలను నాలుగు దశల్లో జరుపుతామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని వెల్లడించారు. మంగళవారం అమరావతిలో ఎస్ఈసీ నీలం సాహ్ని మాట్లాడుతూ.. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వంతో సంప్రదిస్తామ న్నారు. అయితే మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్‌లో జరిగిన ఎన్నికల్లో ఈవీఎంలను వాడారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఇక ఈవీఎంల కొనుగోలు, వినియోగంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.మరోవైపు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను మూడు నెలల ముందుగానే అంటే.. 2026, జనవరిలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ఐదేళ్ల పదవీ కాలం ముగియడానికి మూడు నెలలు ముందుగా ఎన్నికల నిర్వహణకు చట్టంలో ఉన్న వెసులుబాట్ల మేరకు ఏర్పాట్లు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని పంచాయతీరాజ్, పురపాలక శాఖ కమిషనర్లకు ఇటీవల లేఖలు రాశారు.నగర పాలక, పురపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవి కాలం 2026, మార్చిలో.. అలాగే సర్పంచుల పదవీ కాలం సైతం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ముగియనుంది. దీంతో మూడు నెలలు ముందే ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తన లేఖలో తెలిపారు.ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ ఇలా.2025 అక్టోబర్ 15 లోగా వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలి.అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15లోగా వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి, ప్రచురించాలి. 2026, జనవరిలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ఐదేళ్ల పదవీ కాలం ముగియడానికి మూడు నెలలు ముందుగా ఎన్నికల నిర్వహణకు చట్టంలో ఉన్న వెసులుబాట్ల మేరకు ఏర్పాట్లు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని పంచాయతీరాజ్, పురపాలక శాఖ కమిషనర్లకు ఇటీవల లేఖలు రాశారు.నగర పాలక, పురపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు,నవంబర్ 1 నుంచి 15వ తేదీలోగా ఎన్నికల అధికారుల నియా మకం పూర్తి చేయాలి.నవంబర్ 16 నుంచి 30లోగా పోలింగ్ కేంద్రాలు ఖరారు, ఈవీఎంలు సిద్ధం చేయడం, సేకరణ వంటివి పూర్తి చేయాలి.డిసెంబర్ 15లోపు రిజర్వేషన్లు ఖరారు చేయా లి.డిసెంబర్ చివరి వారంలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి.చివరకు అంటే.. 2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి.. అదే నెలలో ఫలితాలు ప్రకటించాలి.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# క్యూలో నిలబడి ఓటు వేసిన ప్రియాంక గాంధీ



**న్యూఢిల్లీ:** నూతన ఉప రాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్ చురుకుగా సాగుతుంది. మంగళవారం ఉదయం 10 గంటలకు పార్లమెంటు నూతన భవనంలోని 'ఎఫ్-101 వసుధ'లో ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకూ కొనసాగనుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి ఓటు వేశారు. ఆ వెంటనే ఆయన వరద బాధత రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌కు బయలుదేరారు. అనంతరం పార్లమెంటు ఉభయ సభల ఎంపీలు తమ ఓటు హక్కును వినియోగించుకంటున్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ క్యూలో నిలబడి ఓటు వేయడం అందర్నీ ఆకట్టుకుంది.కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే , మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ , లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ , కాంగ్రెస్ సీనియర్ నేతలు జైరామ్ రమేష్, శశిథరూర్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ వీల్‌చైర్‌పై పార్లమెంటుకు వచ్చి ఓటు వేశారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, అర్జున్ రామ్ మేఘ్వాల్, కిరణ్ రిజిజు, చిరాగ్ పాశ్వాన్, కిషన్ రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాజ్యసభ డిప్యూటీ చైర్‌పర్సన్ హరివంశ్, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్, ఎస్పీ నేత రామ్‌గోపాల్ యాదవ్ తదితర ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకు న్నారు.కాగా, వివిధ కారణాల రీత్యా ఓటింగ్‌ను బాయ్‌కాట్ చేస్తున్నట్టు భారత్ రాష్ట్ర సమితి , బిజూ జనతాదళ్ , శిరోమణి అకాలీదళ్ ప్రకటించాయి. బీఆర్ఎస్‌కు నలుగురు రాజ్యసభ ఎంపీలు, బీజేడీకి ఏడుగురు రాజ్యసభ ఎంపీలు, శిరోమణి అకాలీదళ్‌కు ఒక ఎంపీ ఉన్నారు.

# తొలి ఓటర్లలో రాజ్‌నాథ్, కిరణ్ రిజిజు




**న్యూఢిల్లీ:** నూతన ఉపరాష్ట్రపతి ని ఎన్నుకునేందుకు మంగళవారం ఉదయం 10 గంటలకు పార్లమెంటు నూతన భవనంలో 'ఎఫ్-101 వసుధ'లో పోలింగ్ మొదలైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి ఓటు వేశారు. ఓటింగ్ మొదలైన కొద్ది సేపటికే కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్ , అర్జున్ రామ్ మేఘ్వాల్, కిరణ్ రిజిజు, రాజ్యసభ డిప్యూటీ చైర్‌పర్సన్ హరివంశ్, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్, సమాజ్‌వాదీ పార్టీ నేత రామ్ గోపాల్ యాదవ్ తదితరులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.పార్టీ విప్‌లు లేకుండా సీక్రెట్ బ్యాలెట్ ద్వారా ఉప రాష్ట్రపతి పదవికి ఓటింగ్ జరుగుతోంది. దీంతో ఎన్డీయే, 'ఇండియా' కూటమి నేతలు క్రాస్ ఓటింగ్ జరగవచ్చని, తమ అభ్యర్థి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఉభయసభలకు చెందిన 781 మంది ఎంపీలు తమ ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉండగా, మెజారిటీ సాధించడానికి 391 ఓట్లు అవసరమవుతాయి. ఎన్డీయేకు 425 మంది ఎంపీల మద్దతు కనిపిస్తుండగా, విపక్ష ఇండియా కూటమికి 324 ఎంపీల బలం ఉంది.వీల్‌చైర్‌పై వచ్చిన దేవెగౌడకాగా, భారత మాజీ ప్రధాని, రాజ్యసభలో జేడీ (ఎస్) ఎంపీ హెచ్‌డీ దేవెగౌడ పార్లమెంటుకు వీల్‌చైర్‌పై వచ్చారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# నేపాల్లో రాజకీయ సంక్షోభం దుబాయ్ పారిపోతున్న ప్రధాని ఓలీ



**నేపాల్:** రాజకీయ సంక్షోభం ఉద్ధృతమవుతున్న వేళ, ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలీ దుబాయ్‌కు వెళ్లిపోయేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. దేశంలో రెండో రోజూ ఆందోళనలు ముదురుతున్న నేపథ్యంలో, ఓలీ విమానాన్ని సిద్ధం చేసుకుని, రాజకీయ అనిశ్చితి నుంచి తప్పించుకునే ప్రయత్నంలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రజల ఆగ్రహం, విపక్షాల నిరసనల మధ్య నేపాల్ రాజకీయాలు గందరగోళంగా మారాయి. దీంతో ఈ సంక్షోభం ఎటువైపు దారితీస్తుందనే ఉత్కంఠ నెలకొంది. ఓలీ నిర్ణయం దేశ భవిష్యత్తును ఎలా ప్రభావితం చేస్తుందనేది ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది.కొనసాగుతున్న ఆందోళన మరోవైపు సోషల్ మీడియా నిషేధానికి నిరసనగా మొదలైన ఈ ఉద్యమం మంగళవారం కూడా కొనసాగుతోంది. యువత మరింత ఆగ్రహంతో మాజీ ప్రధాని ప్రచండ ఇంటిపై దాడి చేశారు. అలాగే ప్రస్తుత మంత్రి ప్రిత్వీ సుబ్బా గురుంగ్ ఇంటిని కూడా లక్ష్యంగా చేసుకున్నారు. దీంతో ఈ ఆందోళనలు శాంతియుతంగా కొనసాగడం లేదు. పోలీసులు ఆందోళనకారులపై కాల్పులు జరుపుతున్నారు. ఈ క్రమంలో ఇప్పటివరకు 20 మంది మరణించారు. మరో 400 మందికి పైగా గాయపడ్డారు. వీరిలో 100 మంది పోలీసులు కూడా ఉన్నారు.గందర గోళంలో ప్రభుత్వంఈ ఉద్రిక్తతల నేపథ్యంలో హోం మంత్రి రమేష్ లేఖక్ ఇప్పటికే రాజీనామా చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి రామనాథ్ కూడా రిజైన్ చేశారు. ఇద్దరు మంత్రులు రాజీనామా చేయడంతో, మిగతా మంత్రులపై కూడా ఒత్తిడి పెరిగింది. ఇదే సమయంలో ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలీపై కూడా రాజీనామా కోసం ప్రతిపక్షం, ప్రజలు గట్టి ఒత్తిడి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మృతి చెందిన వారి పట్ల బాధపడుతున్నా, సోషల్ మీడియా వినియోగాన్ని ఆపాలనే ఉద్దేశం మాకు లేదని ఓ ప్రకటనలో ప్రధాని పేర్కొన్నారు. అయినప్పటికీ జనాలు నమ్మడం లేదు.

# మధ్యాహ్నం 3.30 గంటలకు పేల్చేస్తాం




**ఢిల్లీ :**ముఖ్యమంత్రి సెక్రెటేరియట్ ను బాంబులతో పేల్చేస్తామని గుర్తుతెలియని వ్యక్తులు సుమారుగా మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో పంపిన బెదిరింపు మెయిల్ కలకలం రేపింది. సరిగ్గా మధ్యాహ్నం 3.30 గంటలకు సెక్రెటేరియట్‌ను పేల్చేస్తామని దుండగులు ఆ మెయిల్‌లో హెచ్చరించారు.సమాచారం అందిన వెంటనే పోలీసులు, బాంబ్ స్క్వాడ్ రంగంలోకి దిగి సీఎం సెక్రెటేరియట్‌లో తనిఖీలు చేశారు. ముందు జాగ్రత్తగా భద్రతను కట్టుదిట్టం చేశారు. అయితే తనిఖీల్లో బాంబుకు సంబంధించిన ఎలాంటి ఆనవాళ్లు లభించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. గతంలో మాదిరిగానే ఆకతాయిలు ఈ మెయిల్ పంపారని నిర్ధారణకు వచ్చారు.ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు బెదిరింపు మెయిల్ పంపిన వ్యక్తిని గుర్తించే పనిలోపడ్డారు. అదేవిధంగా ఢిల్లీలోని మౌలానా అజాద్ మెడికల్ కాలేజీకి కూడా ఇదేరకమైన బెదిరింపు మెయిల్ వచ్చిందని తెలిపారు. తనిఖీల్లో ఎలాంటి బాంబు ఆనవాళ్లు దొరకలేదని చెప్పారు. నిందితులను ట్రేస్ చేసే ప్రక్రియ కొనసాగుతున్నదని వెల్లడించారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు గైర్హాజరైన పార్టీలివే




**న్యూఢిల్లీ:** కొత్త ఉపరాష్ట్రపతి ఎన్నిక కోసం పోలింగ్ కొనసాగుతోంది. మంగళవారం ఉదయం 10 గంటలకు పార్లమెంటు నూతన భవనంలోని 'ఎఫ్-101 వసుధ'లో పోలింగ్ మొదలైంది. సాయంత్రం 5 గంటలతో పోలింగ్ ముగుస్తుంది. 6 గంటలకు బ్యాలెట్ పత్రాలు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కాంగ్రెస్ సారథ్యంలోని 'ఇండియా' కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డి ముఖాముఖీ తలబడుతున్నారు. కాగా, వివిధ కారణాలతో తాము ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటింగ్‌కు దూరంగా ఉంటున్నట్టు మూడు పార్టీలు ప్రకటించాయి.బిజూ జనతా దళ్ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సారథ్యంలోని బిజూ జనతా దళ్ తాము ఉపరాష్ట్రపతి ఎన్నికలను బాయ్‌కాట్ చేస్తున్నట్టు ప్రకటించింది. ఇటు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే, కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమికి సమదూరం పాటించాలనే పార్టీ విధానం ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. రాజ్యసభలో బీజేడీకి ఏడుగురు ఎంపీల బలం ఉంది. నిరంజన్ బిషి, ఎస్ డియో, ముజిబుల్లా ఖాన్, సుబాశిష్ కుంతియా, మానస్ రంజన్ మంగరాజ్, సమస్మిత్ పాత్ర, దేబశీష్ సమంతరే ఎంపీలుగా ఉన్నారు. లోక్‌సభలో బీజేడీకి ప్రాతినిధ్యం లేదు.భారత్ రాష్ట్ర సమితితెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సారథ్యంలోని భారత్ రాష్ట్ర సమితి సైతం ఎన్నికలను బాయ్‌కాట్ చేస్తున్నట్టు ప్రకటించింది. రాష్ట్ర రైతులు యూరియా తీవ్రమైన యూరియా కొరతను ఎదుర్కొంటున్నారని, గత 20 రోజులుగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను బీఆర్ఎస్ ఎంత కోరినా స్పందించలేదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఇందుకు నిరసనగా, 71 లక్షల మంది తెలంగాణా రైతులకు సంఘీభావంగా బీఆర్ఎస్ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనడం లేదని చెప్పారు. బీఆర్ఎస్ కు రాజ్యసభలో నలుగురు ఎంపీలు ఉండగా, లోక్‌సభలో ప్రాతినిధ్యం లేదు.ఉపరాష్ట్రపతి ఎన్నికకు తాము దూరంగా ఉంటున్నట్టు శిరోమణి అకాలీ దళ్ ప్రకటించింది. కనీవినీ ఎరుగని రీతిలో వరదల గుప్పిట్లో పంజాబ్ చిక్కుకుందని, ఇటు కేంద్రం నుంచి కానీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి కానీ రాష్ట్రానికి ఎలాంటి సాయం అందలేదని తెలిపింది. ఎప్పుడు సంక్షోభం వచ్చినా పంజాబ్, పంజాబీలు దేశం కోసం నిలబడతారని, వరదల కారణంగా ఈరోజు పంజాబీలు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటు న్నారని శిరోమణి అకాలీదళ్ ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలోని మూడింట ఒకవంతు జలదిగ్బంధంలో ఉందని, ఇళ్లు, పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేసింది. అకాలీదళ్ నుంచి కేంద్ర మాజీ మంత్రి హర్‌సిమ్రత్ కౌర్ మాత్రమే ఎంపీగా ఉన్నారు.బలాబలాలు ఇవే..ఎన్డీయేకు లోక్‌సభలో 293 మంది, రాజ్యసభలో 129 మంది ఎంపీల బలం ఉంది. విపక్ష 'ఇండియా' కూటమిని 325 మంది పార్లమెంటేరియన్లు బలపరుస్తున్నారు. మొత్తం 788 మంది పార్లమెంటు సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోనుండగా, ఉపరాష్ట్రపతి అభ్యర్థి మెజారిటీ సాధించడానికి 391 ఓట్లు అవసరమవుతాయి.

# ఆపరేషన్ సిందూర్ సందర్భంగా 400 మందికి పైగా సైంటిస్టులు రేయింబవళ్లు శ్రమించారు: ఇస్రో చీఫ్



**ఢిల్లీ :** ఆపరేషన్ సిందూర్ సందర్భంగా 400 పైచిలుకు మంది శాస్త్రవేత్తలు రేయింబవళ్లు శ్రమించారని ఇస్రో చీఫ్ వి. నారాయణన్ మంగళవారం తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌కు కావాల్సిన శాటిలైట్ సమాచారాన్ని అందించారని అన్నారు. ఇస్రోకు చెందిన వివిధ శాటిలైట్‌ల ద్వారా సేకరించిన సమాచారాన్ని జాతీయ భద్రత కోసం అందజేశామని తెలిపారు. ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ 52వ జాతీయ మేనేజ్‌మెంట్ సమావేశాల సందర్భంగా ఇస్రో చీఫ్ ఈ వివరాలను పంచుకున్నారు. ఆ సమయంలో అన్ని ఉపగ్రహాలు చక్కగా పనిచేశాయని తెలిపారు ఇక ఇస్రో తలపెట్టిన మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్‌కు సంబంధించిన ఏర్పాట్లు కూడా అద్భుతంగా సాగుతున్నాయని ఇస్రో చీఫ్ తెలిపారు. 2027 కల్లా ఈ యాత్ర చేపట్టాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఏర్పాట్లలో భాగంగా ఇప్పటివరకూ 7,700 పరీక్షలు విజయవంతంగా నిర్వహించామని ఆయన చెప్పారు. మరో 2,300 పరీక్షల కోసం ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ మిషన్‌లో భాగంగా ఇస్రో తొలుత మూడు మానవరహిత అంతరిక్ష యాత్రలను ప్లాన్ చేసింది. ఈ ఏడాది డిసెంబర్‌లో తొలి మానవరహిత యాత్ర నిర్వహించే అవకాశం ఉంది ఆధునిక యుద్ధ తంత్రంలో అంతరిక్ష రంగ ప్రాముఖ్యత కూడా ఆపరేషన్ సిందూర్ సందర్భంగా స్పష్టమైన విషయం తెలిసిందే. డ్రోన్‌లు, లాయిటరింగ్ అమ్యునిషన్‌ను ఈ ఆపరేషన్‌లో ఎక్కువగా వినియోగించారు. భారత్ దేశీయంగా అభివృద్ధి చేసిన గగనతల రక్షణ వ్యవస్థ ఆకాశ్ తీర్ తన సామర్థ్యాన్ని నిరూపించుకుంది.2035 కల్లా భారత్ తన సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీ ఇస్రోకు లక్ష్యాన్ని నిర్దేశించారు. 2040 కల్లా చంద్రుడిపైకి భారత వ్యోమగామిని పంపాలనేది ఇస్రో ముందున్న మరో లక్ష్యం.

# హిమాచల్‌లో వరదల నష్టంపై ప్రధాని మోదీ ఏరియల్ సర్వే



**సిమ్లా:** హిమాచల్ ప్రదేశ్ లో వరదలు, కొండచరియలు విరిగిపడి భారీ ఆస్తి, ప్రాణనష్టం జరగడంతో పరిస్థితిని సమీక్షించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారంనాడు ఆ రాష్ట్రంలో పర్యటించారు. పరిస్థితిని అంచనా వేసేందుకు మండి, కుల్లు జిల్లాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. దీనికి ముందు రాష్ట్రానికి వచ్చిన ప్రధానికి గగల్ విమానాశ్రయం వద్ద గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు, ఉప ముఖ్యమంత్రి ముఖేష్ అగ్నిహోత్రి సాదర స్వాగతం పలికారు. విపక్ష నేతలు జైరామ్ ఠాకూర్, రాష్ట్ర బీజేపీ చీఫ్ రాజీవ్ దింపాల్, పలువురు బీజేపీ ఎమ్మెల్యేలు కూడా హాజరయ్యారు.వర్షాకాలం సీజన్‌లో చోటుచేసుకున్న పెను విపత్తుపై ముఖ్యమంత్రి, అధికారులు ప్రధానికి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితిని బీజేపీ నేతలు ప్రధాని దృష్టికి తీసుకువచ్చారు. రూ.4,122 కోట్ల నష్టంజూన్ 20 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకూ క్లౌడ్ బరస్ట్‌లు, మెరుపు వరదలు, భారీ వర్షాలతో కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో రూ.4,122 కోట్ల మేరకు నష్టం జరిగిందని, వర్షాలు, రోడ్ల ప్రమాదాల్లో 370 మంది వరకూ మృతి చెందారని రాష్ట్ర ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ తెలిపింది. మృతుల్లో 43 మంది కొండచరియలు విరిగిపడి, 17 మంది క్లౌడ్?బరస్ట్‌లు, తొమ్మిది మంది మెరుపు వరదల్లో ప్రాణాల్లో కోల్పోగా, 205 మంది వర్షాలకు సంబంధించిన ఘటనల్లో మృతి చెందారు. రాష్ట్రంలో 4 నేషనల్ హైవేస్ సహా 619 రోడ్లు మూసివేయగా, 1748 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, 461 వాటర్ సప్లై పథకాలకు అంతరాయం కలిగింది. ఈ సీజన్‌లో 6,344 ఇళ్లు, 461 దుకాణాలు, ఫ్యాక్టరీలు పూర్తిగా కానీ, పాక్షికం కానీ దెబ్బతిన్నాయి. అంతకుముందు ప్రధాని వరద ప్రభావిత, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే అనంతరం కాంగ్రాలో ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖూ, గవర్నర్ శివప్రతాప్ శుక్లాలతో సమావేశమయ్యారు. ఆ తర్వాత సహాయక, పునరావాస చర్యలను సమీక్షించారు. వరద బాధితులను పరామర్శించారు.ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటే ఉంటామని, వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదు పాయాల పునరుద్ధరణకు అన్ని విధాలుగా సాయం చేస్తామని ప్రధాని హామీ ఇచ్చారు. సహాయక చర్యల్లో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైన్యం, రాష్ట్ర యంత్రాంగం సేవలను ప్రధాని ప్రశంసించారు. ఇదిలావుంటే వరద నష్టాలను అంచనా వేసేందుకు కేంద్ర బృందాలు ఇప్పటికే హిమాచల్

# దూసుకొస్తున్న దళాలు మావోయిస్ట్ పార్టీ కీలక నిర్ణయం



**ఛత్తీస్‌గఢ్, సెప్టెంబర్ 09:** ఆపరేషన్ కగార్ పేరుతో దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం పక్కా వ్యూహాత్మక ప్రణాళికలతో ముందుకు వెళ్తోంది. ఆ క్రమంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో వరుసగా ఎన్‌కౌంటర్లు చోటు చేసుకొంటున్నాయి. ఈ ఘటనల్లో వందలాది మంది మావోయిస్టులు మరణిస్తున్నారు. దీంతో మావోయిస్టులకు భారీగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి.అలాంటి వేళ.. మావోయిస్టులు సైతం వెనకడుగు వేయడం లేదు. తాజాగా మావోయిస్టు పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా తిరుపతి అలియాస్ దేవ్ జి నియమించింది. ఈ ఏడాది మే 21వ తేదీ జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ప్రధాన కార్యదర్శి ఎంపిక అనివార్యమైంది. తిరుపతి అలియాస్ దేవ్ జిని ప్రధాన కార్యదర్శిగా పార్టీ ఎంపిక చేసింది. మరోవైపు గెరిల్లా సుప్రీం లీడర్ మాడవి హిడ్మాకు బస్తర్ కమాండర్‌గా బాధ్యతలు అప్పగించింది.తిరుపతి నేపథ్యం ఇదీ..తిరుపతి స్వస్థలం.. తెలంగాణలోని కోరుట్ల అంబేద్కర్ నగర్. తిరుపతి 1983లో డిగ్రీ చదువుతున్న క్రమంలో రాడికల్ స్టూడెంట్ యూనియన్(ఆర్ఎస్‌యూ) భావజాలానికి ఆకర్షితుడయ్యాడు. ఆ సమయంలో విద్యార్థి సంఘాల మధ్య ఘర్షణ నేపథ్యంలో అతడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ తరువాత 1983 ఏడాది చివరిలో తిరుపతి అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. దళ సభ్యుడి స్థాయి నుంచి కమాండర్‌గా పని చేసి అంచలంచెలుగా ఎదిగి ప్రస్తుతం మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడిగా, మిలిషియా దాడుల్లో కీలక వ్యూహకర్తగా తిరుపతి పేరు పొందారు.2026, మార్చి నెలాఖరు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించే లక్ష్యంతో కేంద్రం వడి వడిగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చింది. ఈ పిలుపు మేరకు పలువురు మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. దీంతో వారి పునరావాసానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అలాగే వివిధ సందర్భాల్లో మావోయిస్టులను అరెస్ట్ చేసింది.


# భారత్-నేపాల్ సరిహద్దుల్లో హై అలర్ట్



**నేపాల్:** హిమాలయ దేశం నేపాల్ లో పరిస్థితి అదుపుతప్పింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆ దేశ యువత చేపట్టిన ఆందోళనలు తీవ్రతరమయ్యాయి. సోషల్ మీడియాపై విధించిన బ్యాన్‌ను నిరసనగా యువత చేపట్టిన ఆందోళనలకు రాజకీయ సంక్షోభం తలెత్తింది. సోషల్ మీడియాపై విధించిన నిషేధం ఎత్తివేసినప్పటికీ ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ ఆందోళనల నేపథ్యంలో ఆ దేశ ప్రధాని కేపీ శర్మ ఓలీ తన పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుతం ఆ దేశంలో పరిస్థితి అధ్వానంగా మారింది.ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. భారత్-నేపాల్ బార్డర్ వద్ద పోలీసులు హైఅలర్ట్ అయ్యారు. పశ్చిమ బెంగాల్‌లోని నేపాల్ సరిహద్దు పానిటాంకి వద్ద పోలీసు పోస్టును ఏర్పాటు చేశారు. అక్కడికి అదనపు బలగాలను మోహరించినట్లు ఎస్పీ ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. బార్డర్ వద్ద అధికారులు అప్రమత్తంగా ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుత పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు.భారతీయులకు కీలక అడ్వైజరీమరోవైపు యువత ఆందోళనతో భారత్ అప్రమత్తమైంది. ఈ మేరకు నేపాల్‌లోని భారతీయులకు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. అక్కడ భారతీయ పౌరులు జాగ్రత్తగా, సురక్షితంగా ఉండాలని సూచించింది. స్థానిక అధికారుల మార్గదర్శకాలను పాటించాలని పేర్కొంది. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. 'నిన్నటి నుంచి నేపాల్‌లో జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నాము. చాలా మంది యువకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. రాజధాని కాఠ్మాండు సహా అనేక నగరాల్లో అధికారులు కర్ఫ్యూ విధించారు. నేపాల్‌లోని భారతీయ పౌరులు జాగ్రత్తగా ఉండాలి. అక్కడి అధికారులు జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలి' అని ప్రకటనలో తెలిపింది.

# స్థానిక సమరంపై మీనమేషాలు !

రెండు తెలుగు రాష్ట్రాల్లో స్థానిక ఎన్నికలు జరగాల్సి ఉంది. తెలంగాణలో మాత్రం ఈ నెలాఖరులోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. బిసి రిజర్వేషన్ల పంచాయితీ తేలకపోవడంతో ప్రభుత్వం వెనకాముందూ ఊగిసలాడుతోంది. ఎపిలో మాత్రం ఇంకా ఎలాంటి అడుగు పడడం లేదు. ఇటీవల పులివెందుల,ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నిక మాత్రం పెద్ద ఎత్తున జరిపించారు. నిజానికి గ్రామాలను బలోపేతం చేయాలంటే సర్పంచ్‌లే కీలకం. కానీ గ్రామాలను బలోపేం చేసే విశగా ప్రభుత్వాల కార్యాచరణుండడం లేదు. గ్రామాలను తమ గుప్పిట్లో పెట్టుకుని రాజధాని నుంచి పాలిస్తున్నారు. గ్రామాలు ఆర్థికంగా బలోపేతం కాకుండా ప్రభుత్వాల మీద ఆధారపడాల్సి వస్తోంది. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తున్నది. సిఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మెల్లగా అడుగులు వేస్తున్నా.. అనేక జటిల సమస్యలకు పరిష్కారం చూపేదిశగా పాలన సాగాల్సి ఉంది. అనేక గ్రామీణ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇదే సమయంలో విపక్ష బిఆర్ఎస్ కేవలం విమర్శక పాత్రకే పరిమితం అయ్యింది. తమ పదేళ్ల పాలన వైఫల్యాలపై సమాధానం ఇవ్వడం లేదు. కాళేశ్వరం, ఇ కార్ రేసింగ్, ఫోన్ ట్యాపింగ్ కావచ్చు..అప్పులు కావచ్చు.. వ్యవస్థలను భ్రష్టు పట్టంచడం కావచ్చు.. ధరణిపేరుతో దోపిడీ కావచ్చు...భూములను చెరపట్టడం కావచ్చు..ఇలా చెప్పుకుంటూ పోతే అనేకానేక సమస్యలపై నిత్యం వస్తున్న విమర్శలను పట్టించుకోకుండా అతితెలివితో ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ మరో ఎన్నికల సమరానికి తెరలేవనుంది. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే జరుగనున్నాయి. సర్పంచ్, మండలాలు, జడ్పీల ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఈ ఎన్నికలు కూడా అధికార కాంగ్రెస్‌కు, విపక్ష బిజెపి, బిఆర్ఎస్‌లకు కీలకం కానున్నాయి. కిందిస్థాయిలో పట్టు సాధించాలంటే ఈ ఎన్నికల్లో విజయం సాధించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పాలనాతీరులో మార్పు రావాల్సి ఉంది. మూస పాలనకు, తాయిలాలకు దూరంగా ఉండాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యక్రమాలు ఉండాలి. కొత్తగా రేషన్ కార్డులు ఇస్తోన్న ప్రభుత్వం..ఉన్న రేషన్ కార్డుల్లో నకిలీవెన్ని అన్న గుర్తింపు చేయడం లేదు. రేషన్ కార్డుల ఏరివేత తరవాతనే కొత్త రేషన్ కార్డులు చేపడితే బాగుండేది. అలాగే బియ్యం ధరలు మండిపోతున్న వేళ..కిలో రూపాయి బియ్యం పథకాన్ని సమీక్షించాలి. రూపాయికి కొత్తిమీర కూడా రాని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాలన్ని కొనసాగించడం సరికాదు. ఇకపోతే గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల రచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలకు వలసలు తగ్గుతాయి. పట్టణాలపై భారం పడదు. గ్రామాల్లో విద్య,వైద్యం, సాగు,తాగునీ టి సమస్యలపై ప్రధానంగా దృష్టి సారించాలి. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగేలా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు,సర్పంచ్‌లు కూడా బాధ్యతా రహితంగా వ్యవహరించడంవల్ల ఇంతకాలం గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగలేదు. కేంద్రం నేరుగా నిధులు ఇస్తోంది. అయినా వాటిని పక్కదారి పట్టించారు. వివిధ పథకాలతో సర్పంచ్‌లకు బాధ్యత లేకుండా చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకుని, స్థానిక సంస్థలకు రాజీవ్ హయాంలో ఇచ్చి సవరణల ప్రకారం అధికారాలను బదిలీ చేయాలి. సమాంతర వ్యవస్థలను ఏర్పాటు చేయడం సరికాదు. ఎపిలో వలంటీర్ల వ్యవస్థ





ద్వారా గ్రామా సర్పంచ్ వ్యవస్థను గత జగన్ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది. సర్పంచ్‌లకు బాధ్యతలు లేకుండా చేయడం సరికాదు. ఎపిలో ఆర్బీకెలతో పెత్తనం సాగించారు. ఎన్నికైన సర్పంచ్‌ల ను డమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించ కుండా..వారిని పనిచేయనీయకుండా పెత్తనం చెలాయిం చడంతో గ్రామాలు సమగ్ర అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్దం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్దం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. ప్రతి పనికీ సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. అలాగే ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా పారిశుధ్య కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్దకు సంబంధించి నదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ద తక్కువనే చెప్పాలి. చెత్తను వీదుల్లో పడేయడం, కాలువల్లో పడేయడం ద్వారా గ్రామాల్లో పారిశు ద్ధ్యంపై బాధ్యత లేకుండా పోయింది. చెత్త ఎత్తేయడం అధికారుల పని అన్న భావనలో ప్రజలు ఉన్నారు. పారిశుద్ధ్యం, పచ్చదనం, పర్యావరణపై గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం సాగాలి. చైతన్యం చేయాలి. గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్‌లను బాధ్యులను చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు, పొలం ప్రాంతాలు, గ్రామాల శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. చాలా పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నారు. అయినా మార్పులు కానరావడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. సర్పంచ్‌లను, పంచాయితీల పాలకవర్గాలను విశ్వాసంలోకి తీసుకుని వారిని బాధ్యులను చేసినప్పుడే గ్రామాల రూపురేఖలు మారగలవు.

# తెలుగు సాహితీ ద్రష్ట విశ్వనాథ

## ● కవి సామ్రాట్ జయంతి

**విజయవాడ,సెప్టెంబర్9:** తెలుగుభాషకు నిధిలాంటి వారు విశ్వనాథగారు. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గురించి తెలియని తెలుగువారు ఉండరు. సెప్టెంబరు 10, 1895లో ఆయన కృష్ణా జిల్లాలో జన్మించారు. ఆయన రచించిన వేయిపడగలు నవల ఎంతో ప్రాచుర్యం పొందింది. దానిని దివంగత ప్రధాని పివి నరసిహారావు హిందీలోకి సహస్ర ఫణ్ పేరుతో అనువదించాక మరింత ప్రాచర్యం దక్కింది. కవి సామ్రాట్' విశ్వనాథ వారు తన రచనలలో కవిత్వం, నవలలు, నాటకీయ నాటకం, చిన్న కథలు, ప్రసంగాలు ఉన్నాయి. చరిత్ర, తత్వశాస్త్రం, మతం, సామాజిక శాస్త్రం, రాజకీయ శాస్త్రం, భాషాశాస్త్రం, మనస్తత్వశాస్త్రం, స్పృహ అధ్యయనాలు, జ్ఞాన శాస్త్రం, సౌందర్యం, ఆధ్యాత్మికత వంటి అనేక రకాల విషయాలను కవర్ చేస్తుంది. ఈయన తిరుపతి వెంకట కవులు ద్వయానికి చెందిన ప్రముఖ తెలుగు రచయిత చెళ్లపిళ్ల వెంకట శాస్త్రి విద్యార్థి. విశ్వనాథ ఆధునిక, శాస్త్రీయ శైలిలో, సంక్లిష్ట రీతుల్లో రాశారు. ఆయన ప్రసిద్ధ రచనలలో శ్రీమద్రామాయణ కల్పవృక్షం, కిన్నెరసాని పాటలు (మత్స్యకన్య



పాటలు),వేయిపడగలు నవల ఉన్నాయి. అనేక అవార్డులలో, ఆయన 1971లో పద్మభూషణ్ పురస్కారం, తెలుగు సాహిత్యంలో తొలి జ్ఞానపీఠ అవార్డును అందుకున్నారు. 20వ శతాబ్దంలోని ఆంధ్ర సాహిత్యంనకు, ప్రత్యేకించి సంప్రదాయ సాహిత్యమునకు పెద్ద దిక్కు. అతను చేపట్టని సాహిత్య పక్రియ లేదు – కావ్యాలు, కవితలు, నవలలు, నాటకలు, పద్యకావ్యాలు, ప్రయోగాలు, విమర్శలు, వ్యాసాలు, కథలు, చరిత్రలు – అతను పాండిత్యము, ప్రతిభలు జగమెరిగినవి. విశ్వనాథ మాట్లాడే వెన్నెముక అని శ్రీశ్రీ అభివర్ణించారు. 'ఆధునికాంధ్ర జగత్తులో విశ్వనాథ ఒక విరాణ్మూర్తి. వచన కవిత్వం వినా అతను చేపట్టని సాహితీ పక్రియ లేదు. పట్టింది బంగారం చేయని పట్టూ లేదు. గేయం వ్రాసినా, పద్యం రచించినా, ముక్తం వ్రాసినా, మహా కావ్యాన్ని రచించినా విశ్వనాథ కృతిలో అతనుదైన ఒక వ్యక్తిత్వం ప్రతిబింబిస్తుంది. వాక్కులో, వాక్యంలో, శబ్దంలో, సమాసంలో, భావంలో, భావనలో, దర్శనంలో, విమర్శనంలో, భాషణంలో, భూషణంలో ఒక వైలక్షణ్యం వెల్లివిరుస్తుందని ఆచార్య జివి సుబ్రమణ్యం అనేవారు.తెలుగుతనమన్నా, తెలుగు భాష అన్నా విశ్వనాథకు ప్రత్యేక అభిమానం. ఆంధ్ర పౌరుషం, ఆంధ్రప్రశస్తి అతను మొదటి రచనలలోనివి. విశ్వనాథ రచనలలో అతని పాండిత్యమే కాక, రచనాశిల్పం, పాత్ర చిత్రణ, చారిత్రక అవగాహన అద్భుతంగా కనిపిస్తుంటాయి. తన రచనలలో శ్రీమద్రామాయణ కల్పవృక్షంనకు జ్ఞానపీఠ అవార్డు లభించినది. ఇది తనకు వ్యక్తిగతంగా ఎంతో తృప్తినిచ్చిందని చెప్పారు. తమిళనాడులోని మదురై ప్రాంతం నేపథ్యంలో వచ్చిన నవల 'ఏకవీర'ను పుట్టపర్తి నారాయణాచార్యులు మళయాళంలోనికి, అంబటిపూటి హనుమయ్య తమిళంలోనికి అనువదించారు. ఏకవీర సినిమా కూడా వచ్చింది.

# అవకాశవాద వైఖరితో ఆశయాలకు తూట్లు

అసోం గణపరిషత్ (ఎజిపి త్యాగాల నుంచి పుట్టింది. అసోంలో ఆరు సంవత్సరాలపాటు జరిగిన విదేశీయుల వ్యతిరేక ఆందోళన (1979 1985) స్వాతంత్ర్యా నంతరం భారతదేశంలో జరిగిన అత్యంత శక్తివంతమైన ప్రజాస్వామ్య ఉద్యమాలలో ఒకటి. బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసదారులు ఎలాంటి అడ్డుఆపూ లేకుండా వలస రావడాన్ని వ్యతిరేకిస్తూ కులాలకు, సమాజవర్గాలకు అతీతంగా ప్రజలను ఏకంచేసిన ఉద్యమం. 800 మందికి పైగా అమరవీరులు ప్రాణాలు అర్పించిన ఫలితంగా 1985లో అసోం ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందం 1971 మార్చి 24ని విదేశీయులను గుర్తించి, బహిష్కరించడానికి పవిత్రమైన కటాఫ్ తేదీగా నిర్ణయించింది. కాగా, పశ్చిమ బెంగాల్, అసోంలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని కేంద్రం 1971 తర్వాత స్థిరపడిన బెంగాలీ హిందూ వలసవాదులు, స్థిరపడిన వారికి పౌరసత్వం కల్పిస్తూ కొత్త ఆదేశాలు జారీ చేసింది. అస్సామీ ప్రజల గుర్తింపు, ప్రాంతీయ ఆకాంక్షలకు రాజకీయ సంరక్షకుడిగా ఉండేందుకు అసోం గణపరిషత్ ఈ పోరాట నేలనుంచి ఉద్భవించింది. కానీ, నేడు అతుల్ చంద్రబోరా నాయకత్వంలో, పార్టీ ఆ వారసత్వాన్నే విడిచి పెట్టింది.త్యాగాల ఫలితంగా కుదిరిన ఒప్పందానికి కట్టుబడి ఉండే బదులు, ఎజిపి, భారతీయ జనతా పార్టీ(బిజెపి) కి అవకాశవాద మిత్రుడిగా పని చేయడమే పనిగా పెట్టుకుంది. పౌరసత్వ చట్టంతో అధికార పార్టీ మతతత్వ, రాజ్యాంగ విరుద్ధమైన ప్రయోగాలకు కొమ్ముకాస్తోంది. వలసవచ్చిన విదేశీయులపై కేంద్రం జారీ చేసిన తాజా ఆదేశాలనుంచి అసోంకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ, సుప్రీం కోర్టును ఆశ్రయించనున్నట్లు పార్టీ ఈ మధ్య ప్రకటించడం, సుదీర్ఘమైన ద్రోహాల పరంపరలో మరో కుట్ర. ఇది నిజమైన పోరాట ధోరణి కాకుండా, బిజెపితో అధికారంలో కొనసాగుతూ రాజకీయ అనుబంధం కొనసాగించేందుకు చేసిన ప్రయత్నంగా కన్పిస్తోంది. 2024 డిసెంబర్ 31న లేదా అంతకు ముందు భారతదేశంలోకి ప్రవేశించిన అఫ్ఘానిస్తాన్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ నుంచి వచ్చిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, క్రిస్టియన్లు, పార్సీలకు చెల్లుబాటు అయ్యే ప్రయాణ పత్రాలు, వీసాలు లేకుండా కూడా రక్షణ కల్పించేందుకు ఇమ్మిగ్రేషన్, విదేశీయుల చట్టం 2025 కింద కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. మరో మాటలో చెప్పాలంటే, 2014 డిసెంబర్ 31 గా నిర్ణయించిన పౌరసత్వ (సవరణ) చట్టం (సిసిఎ) అమలు కటాఫ్ తేదీని మరో దశాబ్దం ముందుకు తీసుకువెళుతుంది. అసోం విషయానికి వస్తే ఇది అసోం ఒప్పందం స్ఫూర్తిపై ప్రత్యక్ష దాడి. ఈ ఒప్పందం విదేశీయులను గుర్తించడంలో ఎప్పుడూ మతపరమైన తేడాలను చూపలేదు.ఇది స్పష్టమైన కటాఫ్ తేదీని 1971 మార్చి 24గా నిర్ణయించింది. ఇప్పుడు అసోంలో కొత్తవర్గాల వలస దారులు ఉండేందుకు అనుమతించడం ద్వారా, కేంద్రం ఒప్పందాన్ని మాత్రమేకాక, దానికోసం పోరాడి, త్యాగాలు చేసిన వారి మనోభావాలను కూడా తుంగలోకి తొక్కింది. 2019లో తీసుకువచ్చిన పౌరసత్వ సవరణ చట్టం, తర్వాత జారీ అయిన ఆదేశాలు భారతదేశ రాజ్యాంగ వ్యవస్థ పునాదినే దెబ్బ తీస్తాయి. భారత రాజ్యాంగం, దాని ప్రవేశక ద్వారా గణతంత్ర రాజ్యాన్ని లౌకిక రాజ్యంగా ప్రకటించింది. ఆర్టికల్ 14, 15 చట్టం ముందు అంతా సమానమే అన్న హామీ ఇచ్చాయి.



# వీడని మత్తుతో యువత చిత్తు

ఒకప్పుడు మాదకద్రవ్యాలు ఖండాలు దాటి వచ్చేవి. కొలంబియా, మెక్సికో, నైజీరియా వంటి దేశాలు మత్తు మందులకు కేంద్రాలుగా ఉంటూ, పోలీసుల కళ్లు గప్పి ఇతర దేశాలకు అతి కష్టంపై రవాణా చేసేవి. కొన్నాళ్ల క్రితం వరకూ వీటి వాడకం అమెరికావంటి అభివృద్ధి చెందిన దేశాల్లోనే ఎక్కువగా ఉండేది. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన కారణంగా ఇప్పుడు మత్తుమందులు దేశదేశాలకూ రవాణా అవుతున్నాయి. అవి పల్లెటూళ్లకు సైతం అందుబాటులోకి వచ్చాయన్నా, వాటి తయారీ ఒక కుటీర పరిశ్రమగా మారిపోయిందన్నా అతిశయోక్తి ఏమాత్రం లేదు. గంజాయి మాట అలా ఉంచితే ప్రమాదకరమైన హెరాయిన్, కొకైన్ తదితర మాదకద్రవ్యాలను గుట్టుచప్పుడు కాకుండా ఇళ్లసమూహాల మధ్యే దర్జాగా తయారు చేస్తున్నారు. జనసాంద్రత అధికంగా గల ఆసియా దేశాలకు మత్తుమందులను విస్తరించి, పేదలను సైతం వాటికి బానిసలను చేసి, సొమ్ము చేసుకునేందుకు డ్రగ్ స్మగ్లర్లు తెగబడుతున్నారు.ఈ నేపథ్యంలో హైదరాబాద్ శివార్లలోని చర్లపల్లి పారిశ్రామికవాడలో మత్తుమందులు తయారు చేస్తున్న ఓ ఫ్యాక్టరీ గుట్టురట్టు కావడం ఆందోళనకు గురిచేస్తోంది. ఈ స్థావరంలో అత్యవసర మందుల తయారీ పేరిట ప్రమాదకరమైన మెఫెడ్రోన్ అనే మత్తుమందును టన్నుల కొలదీ తయారు చేస్తున్నారన్న విషయం తెలుసుకుని, సభ్యసమాజం ముక్కున వేలేసుకుంది. మత్తు మందులపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతూ, ఎక్కడికక్కడ స్మగ్లర్ల ఆటకట్టిస్తున్నప్పటికీ జంకూగొంకూ లేకుండా ఇలా మత్తుమందుల తయారీకి ఏకంగా ఓ ఫ్యాక్టరీనే పెట్టడం స్మగ్లర్ల బరితెగింపునకు నిదర్శనం. మున్నెన్నడూ లేని విధంగా రాష్ట్ర పోలీసులు మాదకద్రవ్యాల సరఫరా, వాడకాన్ని తుదముట్టించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. ప్రాంతీయ నార్కొటిక్ నియంత్రణ కేంద్రాల ఏర్పాటుతోపాటు నగరంలోనే ప్రత్యేక పోలీస్ స్టేషన్లను సైతం ప్రభుత్వం ఏర్పాటు చేసింది.అంతేకాదు, యాంటీ నార్కొటిక్ బ్యూరోకు తోడుగా ప్రభుత్వం ఇటీవల ఈగల్ విభాగాన్ని సైతం ప్రారంభించి హ్యూమన్, టెక్నికల్ ఇంటలిజెన్స్ సాయంతో సరఫరాదారులు, వినియోగదారుల భరతం పడుతోంది. అయినప్పటికీ రోజూ పదుల సంఖ్యలో మాదకద్రవ్యాల కేసులు బయటపడుతూండటాన్ని బట్టి, ఈ మత్తుమందులకు జనం ఎంతగా అలవాటు పడుతున్నారో అర్ధమవుతుంది. నిరక్షరాస్యులే ఇలాంటి మత్తుమందులకు అలవాటు పడతారన్న అపోహను తుడిచిపెడుతూ వైద్యవిద్యార్థులు సైతం గంజాయితోపాటు ఖరీదైన మత్తుమందులను వినియోగిస్తున్నట్లు తాజాగా వెలుగుచూసిన అనేక దృష్టాంతాలు రుజువు చేస్తున్నాయి. ఉస్మానియా ఆస్పత్రిలో గంజాయికి అలవాటు పడిన కొందరు జూనియర్ డాక్టర్లను ఇటీవల పోలీసులు అరెస్ట్ చేయడాన్ని ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. మాదకద్రవ్యాల దురలవాటుకు యువత బాగా అలవాటుపడుతోంది. మత్తుమందుల విక్రేతలు చిన్నారులను సైతం వదలడం లేదు. పాఠశాలల పరిసర ప్రాంతాల్లో మత్తుమందులతో తయారు చేసిన చాక్లెట్లను విక్రయిస్తూ వారిని ఈ దురలవాటుకు బానిసలను చేస్తున్నారు. ఈ విషయం పసిగట్టిన రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి, విద్యార్థులలోనే కొందరిని వాలంటీర్లుగా నియమించి, పిల్లలను ఈ వ్యసనంనుంచి దూరంగా ఉంచేందుకు ప్రయత్నిస్తోంది.దేశంలో డ్రగ్స్ వినియోగంపై ఆరేళ్ల క్రితం సామాజిక, న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఓ సర్వేలో జనాభాలో 14 శాతం మంది మద్యపానానికి, 2.8 శాతం మంది గంజాయికి అలవాటు పడినట్లు తేలింది. అలాగే ఉత్తరప్రదేశ్, బీహార్, కేరళ, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలలో గంజాయి వినియోగదారులు ఎక్కువమంది ఉన్నట్లు వెల్లడైంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మత్తుమందుల విక్రేతల నడుం విరిచేందుకు 'నషా ముక్త్ భారత్' పేరిట అప్పట్లోనే ఒక కార్యాచరణ ప్రణాళికను రచించింది. దేశవ్యాప్తంగా డ్రగ్స్ లభ్యత అధికంగా ఉన్న 272 జిల్లాలను గుర్తించి, వాటికి మత్తుమందులనుంచి విముక్తి కల్పించాలని సంకల్పించింది. అయితే ఆచరణలో ఈ పథకం డీలా పడిన కారణంగానే చర్లపల్లి సంఘటనల్లాంటివి వెలుగు చూస్తున్నాయి. తెలంగాణ, మహారాష్ట్ర తదితర కొన్ని రాష్ట్రాలు మాదక ద్రవ్యాల భరతం పట్టేందుకు పటిష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తున్నాయి. వీటికి ఇతర రాష్ట్రాలతోపాటు కేంద్రప్రభుత్వ సహకారం కూడా ఎంతో అవసరం. ఒక రాష్ట్రంలో ఆంక్షలు ఎక్కువైతే, మరో రాష్ట్రానికి వలస

## బృందావనంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులకు అల్పాహారా విందు ఇచ్చిన ఎమ్మెల్యే అమిలినేని



**అనంతపురం :** మంత్రులుఎమ్మెల్యేలు నాయకులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే అల్లుడు రాహుల్ ఆదిత్య అనంతపురం జిల్లా కేంద్రం శ్రీనగర్ కాలనీ జీఎమ్ ఆర్ గ్రౌండ్స్ ఇంద్రప్రస్థలో రేపటి రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్.. సూపర్ హిట్ బహిరంగ సభ కోసం విచ్చేసిన రాష్ట్ర మంత్రులు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, హోమ్ మంత్రి వంగలపుడి అనిత, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్, కిలారీ రాజేష్, శాప్ చైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు పల్లె సిందురా రెడ్డి, దగ్గుబాటి వెంకట ప్రసాద్, బండారు శ్రావణి శ్రీ, పత్తిపాటి పుల్లారావు, ఎన్ అమరనాథ్ రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే అరని శ్రీనివాసులు, ఏలూరు సాంబశివారెడ్డి, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదేళ్ల బ్రహ్మం చౌదరి, పులివర్తి నాని, టీడీపీ ముఖ్య నాయకులకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రత్యేకంగా తన స్వగృహం బృందావనానికి ఆహ్వానించి అల్పాహార విందును ఏర్పాటు చేశారుఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తన స్వగృహానికి విచ్చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులను దగ్గరుండి స్వాగతం పలికారు. తన అల్లుడు రాహుల్ ఆదిత్య మంత్రులు, ఎమ్మెల్యేలు నాయకులను శాలవాలతో ఘనంగా సత్కరించారు.

## సూపర్ సిక్స్ సభను విజయవంతం చేద్దాం: జిల్లా టిడిపి నాయకులు అలం వెంకటనరసానాయుడు...



**నార్పల :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి సారిగా ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభను సక్సెస్ చేద్దామని జిల్లా టిడిపి నాయకులు అలం వెంకట నరసా నాయుడు పిలుపునిచ్చారు. నార్పల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో జిల్లా టిడిపి నాయకులు అలం వెంకట నరసా నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నార న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సరంలోనే ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి దక్కుతుందన్నారు. పెన్షన్లు, డ్రిప్ ఇరిగేషన్, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, స్త్రీ శక్తి పథకం ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపడుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషంగా ఉండారన్నారు.అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్ సభకు జిల్లాలో ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## చంద్రన్న బీమా పథకం ఎక్కడ



**నార్పల :**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నార్పల మండల కార్యదర్శి సాకే గంగాధర్ మాట్లాడుతూ గతంలో 2014 నుంచి 2019 వరకు బాబు ప్రభుత్వం హయాంలో చంద్రన్న బీమా పేరుతో ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల రూపాయలు, సాధారణ మరణానికి రెండు లక్షల రూపాయలు, దహన సంస్కారాలకు అప్పటికప్పుడు 5000 రూపాయలు, ఇతర కార్యక్రమాలకు 30 వేల రూపాయలు వెలుగు ఆఫీస్ ద్వారా బాధిత కుటుంబాలకి ఇచ్చేవారు. గత.వైసిపి.ప్రభుత్వంలో ఈ పథకాన్ని పూర్తిగా పక్కన పెట్టడం జరిగినది. ఎలక్షన్లో ప్రసారంలో భాగంగా అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకంలో చంద్రన్న బీమా పథకాన్ని కూడా చేర్చి అమలు జరుపుతామని బాబు వాగ్దానం ఇవ్వడం జరిగినది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 14 నెలలు పూర్తి చేసుకున్న చంద్రన్న బీమా పథకాన్ని అమలు చేయలేదు. కావున కూటమి ప్రభుత్వం చెప్పిన వాగ్దానాల సక్రమంగా అమలు చేయకపోయినా సూపర్ సిక్స్– సూపర్ హిట్ విజయోత్సవ సభ పెట్టుకోవడం ఎంతవర సమంజసం అని చెప్పి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం. కావున బాబు చెప్పిన ప్రతి వాగ్దానాన్ని కూటమి ప్రభుత్వం సక్రమంగా అమలు చేయాలని చెప్పి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి చాపల రామాంజి. మరోసారి కార్యదర్శి .సాకే సుధాకర .వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్ద పెద్దయ్య .రైతు సంఘం మండల కార్యదర్శి లలితమ్మ తదితరులు పాల్గొన్నారు

## అల్లూరి: ఆనందంతో అభినందనలు తెలియజేసుకున్న మినీ అంగన్వాడీ టీచర్స్



**అల్లూరి జిల్లా :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 4,680 మినీ అంగన్వాడీ సెంటర్లను, మెయిన్ అంగన్వాడి సెంటర్లుగా ప్రభుత్వం చేయడం జరిగినది. అందులో అడ్డతీగల మండలం లోICDS అడ్డతీగల సెక్టార్ మినీ ప్రాజెక్టులో 27 మినీ అంగన్వాడి సెంటర్లను, మెయిన్ అంగన్వాడి సెంటర్లుగా ప్రభుత్వం చేయడం జరిగినది. ఇందు కారణంగా మినీ అంగన్వాడీ టీచర్స్ అందరూ ఆనందంతో అభినందనలు తెలియజేసుకోవడం జరిగినది.

## రాజవొమ్మంగి: 365 గ్రామాలకు ఇదే రహదారి.... బాగు చేయండి సార్!



**అల్లూరి జిల్లా :** రాజవొమ్మంగి నుంచి ఏలేశ్వరం వెళ్లే రహదారి అధ్వానంగా మారిందని, బాగు చేయాలని, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోత రామారావు డిమాండ్ చేశారు. కాకినాడ జిల్లా కలెక్టర్ కు సోమవారం గ్రీవెన్స్ లో వినతి పత్రం అందజేశారు. రాజ వొమ్మంగి, అడ్డతీగల, వై రామవరం మండలాలలో,365, గ్రామాల ప్రజలు వైద్యం నిమిత్తం కాకినాడ,ఏలేశ్వరం వెళ్లాలంటే ఈ రోడ్డు మీదుగా వెళ్లాలని తెలిపారు. ఐదేళ్లుగా పట్టించుకోలేదన్నారు.

# మానసిక రుగ్మతలు ముదిరితే ఆత్మహత్యలు పెరుగుతున్నాయా !

**(10 సెప్టెంబర్ "ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం" సందర్భంగా)**

ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్ కన్న ఎక్కువగా, అనగా దాదాపు 12 శాతం ప్రజలు మానసిక ఆరోగ్య (మెంటల్ హెల్త్ డిసార్డర్స్) రుగ్మతలతో సతమతం అవుతున్నారని , దీని వల్ల కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతూ, పేదరికం పెరుగుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ, డబ్ల్యూహెచ్ఓ తాజా నివేదిక స్పష్టం చేస్తున్నది. "ప్రపంచ ప్రస్తుత మానసిక ఆరోగ్యం (వరల్డ్ మెంటల్ హెల్త్ టుడే)" అనే నివేదికతో పాటు "మానసిక ఆరోగ్య అట్లాస్ 2024(మెంటల్ హెల్త్ అట్లాస్ 2024)" అనే పేరుతో తాజాగా విడుదలైన నివేదికల రూపంలో పలు గంభీరమైన మానసిక ప్రజారోగ్య అంశాలు బయట పడ్డాయి. మానసిక అనారోగ్యాలకు ప్రధాన కారణాలుగా ఆందోళన (ఆంగ్జైటీ), నిరాశ (డిప్రెషన్) విష వలయంలో చిక్కిన అభాగ్యులు, ముఖ్యంగా యువత, మానసిక రుగ్మతలకు లోనవుతున్నారని నివేదిక బహిర్గతం చేయడం కొంత కలవరానికి కారణం అవుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ఆత్మహత్యలు పెరుగుతున్నాయనే ఆందోళనల నడుమ మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడాని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి ఏట 10 సెప్టెంబర్ రోజున "ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది.

**ప్రమాదకరంగా మారుతున్న మానసిక రుగ్మతలు:** నేడు అనేక ప్రపంచ దేశాలు మానసిక అనారోగ్యాలకు సరైన సమాధానంగా పలు పథకాలు, పాలసీలు, నిధుల కేటాయింపు చేయడం కొనసాగుతున్నాయి. అన్ని వయస్సుల ప్రజలు, ఆదాయ వర్గాలు, అన్ని దేశాలు, స్త్రీ పురుషులు కూడా మానసిక ఆరోగ్య రుగ్మతల వలలో చిక్కడం గమనించారు. రెండవ అతి పెద్ద దీర్ఘకాలిక ప్రజారోగ్య సమస్యగా మానసిక అనారోగ్య రుగ్మతలు అవతరించడం వల్ల మానవాళి శ్రేయస్సుకు భంగం కలగడం గమనించారు. నేటి డిజిటల్ యుగపు జనాభాకు మానసిక ఆరోగ్య సవాళ్లు రోజు రోజుకు పెరగడంతో సత్వరమే ప్రజారోగ్య పరిరక్షణకు పెట్టుబడులు పెంచడం వల్ల కుటుంబ పౌర సమాజ ఆరోగ్యం కుదుట పడుతుందని నివేదిక అంచనా వేస్తున్నది. మానసిక ఆరోగ్యంపై పెట్టుబడి అంటే ప్రజారోగ్యంపై పెట్టుబడి అని భావించాలని ఐరాస నివేదిక సారాంశంగా తెలుపుతున్నది. మానసిక ఆరోగ్యం ప్రతి ఒక్కరి కనీస మౌళిక హక్కు అని తెలుసుకోవాలి.

**మానసిక రుగ్మతలు ముదిరితే ఆత్మహత్యలే:** మానసిక రుగ్మతలకు చికిత్స అందించని యెడల అవి ముదిరిపోయి చివరకు ఆత్మహత్యలు కూడా పెరుగుతాయని హెచ్చరిస్తున్నారు. 2021లో ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో 7.27 లక్షలు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఈ సమస్య యువతలో మరింత అధికంగా ఉన్నట్లు గమనించారు. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు–2030 అంచనాల ప్రకారం 2030 నాటికి కనీసం 33 శాతం వరకు ఆత్మహత్యలు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ ప్రస్తుతం పరిణామాల అధ్యయనం ప్రకారం 12 శాతం వరకు మాత్రమే కట్టడి చేయగలిగే స్థాయికి చేరవచ్చని నివేదిక పేర్కొనడం అన్ని దేశాలకు ఒక తీవ్రమైన హెచ్చరికను చేసినట్లు అవుతున్నది. మానసిక రుగ్మతల్లో ఆందోళన, నిరాశ లాంటివని ప్రధానంగా మానవాళినా పట్టి పీడిస్తున్నాయని గమనించారు. మానసిక అనారోగ్యాల వల్ల పరోక్షంగా కుటుంబాలపై ఆర్థిక భారం పడడం, ఆ వ్యక్తులు తమ వృత్తిపరమైన పనులను చేసుకోకపోవడంతో ఆయా కుటుంబాల్లో పేదరికం పెరగడం జరుగుతోంది.

**మానసిక ఆరోగ్య కేంద్రాల పట్ల అపోహలు:** మానసిక రుగ్మతల చికిత్స, నివారణలకు సత్వరమే సుస్థిర పెట్టుబడులు పెట్టడం, అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం, అనేక సంస్థలు కలిసి సమన్వయంతో పని చేయడం, మానసిక రుగ్మతల పట్ల అపోహలు తొలగించడం, వీటికి కారణమైన మూలాలను వెతికి పట్టుకోవడం నిరంతరం జరగాలని నివేదిక సూచిస్తున్నది. గత దశాబ్దకాలంగా ప్రభుత్వాలు కేటాయిస్తున్న మొత్తం ప్రజారోగ్య నిధుల్లో కేవలం 2 శాతం మాత్రమే మానసిక రుగ్మతల కట్టడికి వినియోగిస్తున్నట్లు గమనించారు. అమెరికా ఒక్కొక్కరిపై 65 డాలర్లు మానసిక రుగ్మతల కట్టడికి కేటాయిస్తే, అత్యల్ప ఆదాయ దేశాలు కేవలం సగటుల తలసరి 0.04 డాలర్లు మాత్రమే కేటాయించడం సమస్య గంభీరతను స్పష్టం చేస్తున్నది. మానసిక వైద్యులను సంప్రదించడానికి మఆనసిక రోగులు ముందుకు రాకపోవడం పెద్ద సమస్యగా కనిపిస్తున్నది. అల్పాదాయ దేశాల్లో కేవలం 10 శాతం మానసిక రోగులు చికిత్సలు పొందగలుగుతున్నారని, అభివృద్ధి చెందిన దేశాల్లో 50 శాతం మానసిక రోగులు చికిత్సలకు చొరవ చూపుతున్నట్లు గమనించారు. మానసిక ఆరోగ్య పరిరక్షణకు చిన్న పిల్లలు, పాఠశాలలు, కళాశాలల్లో మానసిక ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పవలసిన అవసరాన్ని గుర్తించాలని నివేదిక వివరిస్తున్నది. కొన్ని దేశాల్లో 2020లో 39 శాతం మాత్రమే మానసిక ఆరోగ్య కేంద్రాలు పని చేయగా, నేడు అవి 80 శాతం వరకు పెరగడం కొంత ఊరటను కలిగిస్తున్నది. నేటి డిజిటల్ స్మార్ట్ సమాజంలో మానసిక ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వాలు పెట్టుబడులను భారీగా పెంచడం, అన్ని స్థాయిల్లో మానసిక ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పడం, చట్టబద్ధంగా మానసిక రోగులకు కనీస హక్కులు కల్పించడం, సుస్థిర నిధుల కేటాయింపు, పౌర సమాజ–ఆధార మానసిక ఆరోగ్య కేంద్రాల విస్తరణ, వ్యక్తి–ఆధార మానసిక ఆరోగ్య భద్రతలకు ప్రాధాన్యం ఇవ్వాలని డబ్ల్యూహెచ్ఓ సూచిస్తున్నది. ఈ హెచ్చరికలను పెడచెవిన పెడితే మానసిక ఆరోగ్య రుగ్మతలు విపత్తు వలె మారి పౌర సమాజం, కుటుంబాలు అనారోగ్య అయోమయంలో మునిగి జీవితాలు ఆత్మహత్యల వరకు చేరవచ్చని తెలుసుకుందాం. ఆత్మహత్యలు లేని ప్రపంచాన్ని నిర్మించుకుందాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# వృద్ధురాలి హత్య కేసు ను చేధించిన కర్నూలు త్రీ టౌన్ పోలీసులు.

**కర్నూలు :** ఒకరు అరెస్టు. రోకలి బండ, బంగారు ఆభరణాలు, బ్యాంకు పాసుపుస్తకాలు, చెక్ బుక్ లు స్వాధీనం నిందితురాలి వివరాలను జిల్లా పోలీసు కార్యాలయంలో మీడియాకు వెల్లడించిన... కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ కర్నూలు లో ఈనెల 1 వ తేదీ జరిగిన కర్నూలు టౌన్ , గణేష్ నగర్ కు చెందిన కాటసాని శిలలీల (75) హత్య కేసును కర్నూలు త్రీ టౌన్ పోలీసులు చేధించారు. జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, కర్నూలు త్రీ టౌన్ సిఐ శేషయ్య, కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబు నాయుడుతో కలిసి జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో నిందితురాలి వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించారు.ఇంట్లో పని మనిషి కురువ వరలక్ష్మి (49) హత్య చేసి శివలీల ఒంటి పై ఉన్న బంగారు ఆభరణాలు తీసుకుని వెళ్లినట్లు తెలిపారు.మెయిన్ రోడ్డు లో ఉన్న సీసీ టీవీ




కెమెరాల ఫుటేజ్ ఆధారంగా నిందితురాలిని గుర్తించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లాలో 5 వేల సిసి కెమెరాలను ఇటీవల కాలంలో ఏర్పాటు చేశామన్నారు.కర్నూలు పట్టణంలోనే 2 వేల సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. నిందితురాలి వేలిముద్రలు ఘటన జరిగిన ప్రాంతంలో గుర్తించామన్నారు. శివలీలను రోకలి బండతో తలపై కొట్టి హత్య చేసిందన్నారు. ముద్దాయి నుంచి 11 తులాల బంగారు ఆభరణాలు , బ్యాంకు పాసు పుస్తకాలు, చెక్ బుక్ లు, హత్య కు ఉపయోగించిన రొకలి బండను స్వాధీనం చేసుకున్నారు.ఈ ప్రెస్ మీట్ లో జిల్లా ఎస్పీ గారితో పాటు కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, కర్నూలు త్రీ టౌన్ సిఐ శేష య్య,కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబు నాయుడు,పోలీసు సిబ్బ ంది ఉన్నారు కేసును త్వరితగతిన చేధించిన పోలీసు అధి కారు లను సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియ స్ గారు అభినందించిన రివార్డులు అందజేశారు.హెడ్ కానిస్టేబు ల్స్ శ్రీని వాసులు, శేఖర్ బాబు, ప్రతాప్ కుమార్. కానిస్టేబుల్స్ నాగ రా జు,చంద్రబాబునాయుడు,పరమేశ్వరుడు,సమీర్,రాముడు,వీర బాబు,హెూంగార్డు ఇబ్రహీంలను జిల్లాఎస్పీ అభినందిం చారు.

# సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభకు వైసీపీ వారు కూడా వస్తారు పరిటాల సునీత

**అనంతపురం :** మనం ఇస్తున్న పథకాలపై వారిలో కూడా హర్షం వ్యక్తమవుతోంది ఆ రోజు హామీలిచ్చి ఓటు అడిగా మని.. ఈ రోజు ధైర్యంగా సభకు ఆహ్వానిస్తున్నామని ఆత్మకూరు మండల టీడీపీ సమావేశంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ప్రకాష్ రెడ్డి సొంత మండలం నుంచే అధికంగా జనం వస్తారన్నారు పరిశీలకులుఅనంతపురంలో జరగబోయే సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు టీడీపీ సానుభూతిపరులే కాకుండా సామాన్య ప్రజలు, వైసీపీ వారు కూడా హాజరై విజయవంతం చేస్తారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఈనెల 10న అనంతపురంలో జరగబోయే విజయోత్సవ సభకు సంబంధించి ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గం కో–ఆర్డినేషన్ కమిటీ సభ్యులు, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే సుబ్బారెడ్డి, ఆదోని కృష్ణమ్మ, మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు. మండలం నుంచి ఎంత మంది వస్తారు.. వారి రవాణా సౌకర్యం, భోజనం వంటి వాటి మీద చర్చించారు. ఈ సందర్భంగా పరిశీలకులు సుబ్బారెడ్డి, కృష్ణమ్మ కొన్ని సూచనలు చేశారు. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సొంత మండలంలోనే గడిచిన ఎన్నికల్లో భారీ మెజార్టీ వచ్చిందని.ఇప్పుడు అదే ఉత్సాహంతో సభను విజయవంతం చేయాలన్నారు. నియోజకవర్గంలో ఈ మండలం నుంచి కూడా ఎక్కువ మంది హాజరు కావాలని పిలుపునిచ్చారు.







ఇక్కడ నాయకులు, కార్యకర్తలు చాలా బలంగా పని చేస్తున్నారని.. బుధవారం నాటి సభకు జనాల్ని తీసుకొచ్చే బాధ్యత కూడా వారే తీసుకోవాలన్నారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఎన్నికల ముందు మనం హామీలు ఇస్తుంటే.. ఇవెక్కడ అమలు చేస్తారని వైసీపీ నాయకులు ఎద్దేవా చేశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు మన పార్టీ వారికంటే వారికే ఎక్కువగా పథకాలు వస్తున్నాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పించన్లు, రేషన్ కార్డులు తొలగించి పథకాలు రాకుండా చేశారన్నారు. కానీ మనం అలాంటి పనులు చేయలేదన్నారు. అందుకే ఈ రోజు వైసీపీ సానుభూతి పరులు కూడా మన పాలన పై హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. పథకాల అమలులో పార్టీలు చూడలేదు కాబట్టి.వారు కూడా సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటున్నారన్నారు. అందుకే బుధవారం నాటి సభకు వారు కూడా తరలివస్తారన్నారు. ఎన్నికల్లో మహిళలు నా కోసం ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి ఓట్లు అడిగారని.ఇప్పుడు హామీలు అమలు తర్వాత గర్వంగా మరోసారి ఇళ్ల వద్దకు వెళ్లి ఆహ్వానిస్తుంటే మహిళల నుంచి మంత్రి స్పందన వస్తోందన్నారు. ఆత్మకూరు మండలంలో మనం చేసిన అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాలు కళ్ల ముందే కనిపిస్తున్నాయన్నారు. పార్టీ నాయకులు అధికారుల మీద భారం వేయకుండా ప్రతి గ్రామం నుంచి తరలివచ్చే ప్రజల బాధ్యతలు మీరే తీసుకోవాలని నాయ కులకు సూచించారు. రాప్తాడు నియోజకవర్గం సత్తా చూపించే విధంగా ఈ సభకు రావాలని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు.

## తిరుపతి ఆర్డీవో కార్యాలయం వద్ద అన్నదాత పోరు కార్యక్రమంలో నిరసన తెలియజేసిన వైఎస్ఆర్ సీపీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి,భూమన అభినయ్ రెడ్







**తిరుపతి :**తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం నుంచీ పెద్ద ఎత్తున అన్నదాత పోరుకు హాజరైన పండించిన పంటలకు గిట్టు బాటు ధర కల్పించాలని వైఎస్ఆర్ సీపీ పార్టీ నేతలు తిరుపతి ఆర్డీఓ కార్యాలయం వద్ద మంగళ వారం నిరసన తెలియజేశారు.రైతు సమస్యలు,ప్రభుత్వమే ఎరువులను బ్లాక్ మార్కెట్ కు తరలించడం పై తీవ్ర స్థాయిలో పార్టీ నేతలు విమర్శించారు.అన్నదాత పోరుకు హాజరైన తిరుపతి నగర పాలక అధ్యక్షులు డాక్టర్ శిరీష,తిరుపతి నియోజక వర్గం పార్టీ ఇన్ చార్జి భూమన అభినయ్ రెడ్డి,వైఎస్ఆర్ సీపీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు విచ్చేసి నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా మీడియాతో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి,భూమన అభినయ్ రెడ్డిలు మాట్లాడుతూ మొన్న మామిడి రైతులను ఇబ్బంది పెట్టారు..నేడు వరి రెతులు ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు.అన్నం పండించే రైతులను ఇలా ఇబ్బంది పెట్టడం ప్రభుత్వానికి మంచిది కాదని హెచ్చరించారు. ఇప్పుటి ఉన్న సర్కారు వస్తే రైతు కంట కన్నీరు కారక తప్పదన్న నిజాన్ని మరోసారి రుజువు చేస్తున్నారని పేర్కొన్నారు.రైతులకు న్యాయం జరిగేంత వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా పోరాడుతుంది.ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలించడం పై ప్రభుత్వాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతలు,రైతన్నలు ప్రశ్నించారు. రైతులతో ఆడుకుని,కష్టపడి పండించిన పంటలకు గిట్టు బాటు ధర కల్పించలేని ఏ ప్రభుత్వం కైనా కష్టాలు తప్పవని హెచ్చరించారు.వ్యవసాయం సాగులో కూటమి ప్రభుత్వం రైతన్నకు చేస్తున్న మోసాలను ప్రజలందరికీ అర్థమయ్యేలా వివరిస్తాం మని తెలియజేసారు.జగనన్న ప్రభుత్వంలో రబీ,ఖరీఫ్ సీజన్లు ప్రారంభం దశలోనే పెట్టుబడి సాయం చేసిన విషయన్ని రైతులు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు.

## ఇంటర్ ఫీజు చెల్లింపునకు షెడ్యూల్ విడుదల



**అల్లూరి జిల్లా :** ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థుల పరీక్ష ఫీజులు చెల్లింపునకు ఇంటర్ విద్యా మండలి సెక్రెటరీ కృత్తిక శుక్లా షెడ్యూల్ విడుదల. ఈ నెల 10 నుంచి అక్టోబర్ 10 వరకు ఫీస్ చెల్లించవచ్చని తెలిపారు. అలాగే రూ. 1000 ఫైన్ తో అక్టోబర్ 11 నుంచి 21 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇప్పటికే పాస్ అయిన వారు, మళ్లీ రాసేందుకు రూ, 1,350( ఆర్ట్స్ ) రూ 1,600( సైన్స్) చెల్లించాల్సి ఉంటుంది

## ధర్మాజీ గూడెం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల రైతులు,. సహకరించాలి

**ఏలూరు జిల్లా :** లింగపాలెం మండలం, ధర్మాజీగూడెం సెక్షన్ పరిధిలో ఉన్న 33/11 KV ధర్మాజీగూడెం సబ్ స్టేషన్లో మరమ్మత్తుల పనుల కొరకు ది. 10.వ ,బుధవారం నాడు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 02 :00 గంటల మరియు ది. 11.వ గురువారం నాడు, ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 02 :00 గంటల వరకు,విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడును,అందువల్ల 33/11 కె.వి ధర్మాజీ గూడెం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న, ధర్మాజీగూడెంకాటమరెడ్డిపల్లి,కొణిజర్ల, మట్టంగూడెం , టి సి హెచ్ అయ్యప్పరాజు గూడెం, కలరాయణగూడెం, గ్రామాలు పరిసర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడును , మరియు 33/11 కె.వి నరసన్నపాలెం సబ్ స్టేషన్లో మరమ్మత్తుల పనుల కొరకు 10.వ,బుధవారం నాడు, ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 02 :00 గంటల వరకు, విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడును, అందువల్ల 33/11 కె.వి నరసన్నపాలెం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న వెంకటాపురం గ్రామం పరిసర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడును,కావున వినియోగదారులు గమనించి, డిపార్ట్మెంట్ వారికీ సహకరించవలసినదిగా కోరుచున్నాము.కె.యం.అంబేద్కర్.ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏలూరు

## తెల్లార్లపల్లిలో సారా భట్టీలపై దాడులు నిర్వహించిన ఎక్సైస్ శాఖ అధికారులు.



**ఏలూరు జిల్లా :**డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ మంగళవారం ఎక్సైజ్ ,ఏలూరు బి.శ్రీలత , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు కె.వి.ఎన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ అండ్ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు శ్రీ. ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఎక్సైజ్ అధికారులు మరియు సిబ్బంది కలిసి చింతలపూడి మండలం తలార్లపల్లి గ్రామము లో ఎక్సైజ్ నేరములు కొరకు జాయింట్ రైడ్స్ దాడులు నిర్వహించగా , తలార్లపల్లి గ్రామము నకు చెందిన ఇస్లావతు బాలాజీ మరియు దేశావతు శ్రావణి సౌందర్య కు సంబంధించిన (100) లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి , (5) లీటర్ల నాటు సారాయి ను స్వాధీన పరచుకొని ఆ ఇరువురు పై పరారీ కేసు నమోదు చేయడమైనది. అలాగే ఈ రోజు కామవరపుకోట మండలం తాడిచెర్ల గ్రామము లో పాత నాటు సారాయి కేసులో ఏ.2 నేరస్తుడుగా పరారీ లో ఉన్న వాక దేవాంజనేయులు ను అదుపులో తీసుకొని చింతలపూడి కోర్ట్ మేజిస్ట్రేట్ వారి ఎదుట డిమాండ్ కొరకు హాజరు పరచడమైనది. ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు సి.ఐ. భోగేశ్వర రావు, ఏలూరు స్టేషన్ ఎస్.ఐ గౌరీ శంకర్ , ఈ ఎస్ టి ఎఫ్ ఏలూరు ఎస్.ఐ. ఎండి ఆరిఫ్ , వారి సిబ్బంది మరియు స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ.లు అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని సి.ఐ.పి.అశోక్ తెలిపినారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను విజయవంతం చేద్దాం: సింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు



**అనంతపురం :** ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి సారిగా ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను సక్సెస్ చేద్దామని సింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్.దండు శ్రీనివాసులు పిలుపునిచ్చారు సింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీకి ఆదేశానుసారం సింగనమల మండల కేంద్రంలో విలేకరుల సమా వేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో సింగన మల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నార న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సరంలోనే ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చిన ఘనత ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుకు దక్కుతుందన్నారు.పెన్షన్లు, డ్రిప్ ఇరిగేషన్, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, స్త్రీ శక్తి పథకం ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపడుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషంగా ఉండారన్నారు.అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్ సభకు సింగనమల మండల ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## జల్సా రహ్మాతుల్ లీల్ ఆలమీన్ ను విజయవంతం చేయండి

### నగర ఎంఐఎం అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్..



**కరీంనగర్, సెప్టెంబర్ 09:-** మహమ్మద్ ప్రవక్త జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించు కొనిఈనెల 13న ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యాలయం హైదరాబాద్ దారుసలాంలో నిర్వహించ తలపెట్టిన జల్సా రహమతుల్-లీల్-ఆలమీన్ ఆధ్యాత్మిక బహిరంగ సభను, కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి వందలాదిగా ఎంఐఎం శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని, పార్టీ నగర అధ్యక్షుడు సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ.. కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి సుమారు100 వాహనాలలో 500 మంది, కరీంనగర్ పట్టణం నుంచి 38 డివిజన్లలో ప్రతి డివిజన్ నుంచి 4కార్ల చొప్పున 125 వాహనాలలో దాదాపు 700 మంది ఎంఐఎం పార్టీ నాయకులు, డివిజన్ల అధ్యక్షులు, కార్యదర్శులు, క్రియాశీలక కార్యకర్తలు హైదరాబాద్ రావాలని కోరారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ ఏడాది కూడా భారీ ఎత్తున క్రియాశీలక కార్యకర్తలను కూడగట్టి ఎక్కువ సంఖ్యలో వెళుతామని చెప్పారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, నాయకులు సయ్యద్ బర్కత్ అలీ, హాఫిజ్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, ఆతిన, ఇబ్రహీం, అఖీల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, అజర్, మొహాసీన్ మొహియుద్దీన్, సాజిద్, ఇస్మాయిల్, సలీం, ఆరిఫ్ అహ్మద్, మాజిద్ హుస్సేన్, మజారోద్దీన్, ఆవేజ్, షాకిర్ నహ్దా, అబ్దుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# అడుగడుగునా పూలాభిషేకం

### అభిమాన నేతకు పాలాభిషేకం.జనసంద్రంగా మారిన టి సి హెచ్ ఆర్ పాలెం








**ఏలూరు జిల్లా :** లింగపాలెం మండలం తోచలక గ్రామంలో అంగరంగ వైభవంగా సాగిన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం,గత 25 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని లింగపాలెం నుంచి తోచిలక కొణిజర్ల మీదుగా ధర్మాజీగూడెం రోడ్డు ఇప్పుడు నూతన నిర్మాణానికి శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ గారి నిర్విరామమైన కృషితో సిద్ధమవుతుంది, అందులో భాగంగా 6 కిలోమీటర్ల దూరం,3 కోట్ల 75 లక్షల నిర్మాణ వ్యయం తో నిర్మించబోతున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ 25 సంవత్సరాల తర్వాత వారి గ్రామానికి నాణ్యమైన రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన జరగటంతో గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు పండుగ వాతావరణం మధ్య శాసనసభ్యులు వారికి పూలాభిషేకంతో,పాలాభిషేకంతో ఘన స్వాగతంతో తోచిలక గ్రామానికి ఆహ్వానించారు,ఈ సందర్భంగా మొదటగా శాసనసభ్యులు వారు అన్న నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు, ఆ తర్వాత శాసనసభ్యులు వారిని మేళ తాళాలతో డీజే శబ్దాలతో ర్యాలీగా తీసుకెళ్లారు,శాసన సభ్యులు మాట్లాడుతూ.ఇది నా సొంత మండలం, నా సొంత ఊరు, అన్నిటితోపాటు ఈ రోడ్డు నిర్మాణానికి కూడా ప్రారంభ పనులు చేపట్టడం చాలా సంతోషంగా ఉంది,ఏదైతే మొట్టమొదటిసారిగా ఇదే గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో ఇచ్చిన మాట ఉందో ఆ మాటను నిలబెట్టుకున్నందుకు చాలా సంతోషపడుతున్నాను, అందుకుగా నుముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను,ఈ మండలంలో ఏ కార్యక్రమం చేపట్టిన కూటమి నాయకులు,కార్యకర్తలు, ప్రజలు,ఆడపడుచులు వారి భుజ స్కందాల మీద పెట్టుకొని కార్యక్రమం విజయవంతం చేస్తారు,అందుకుగాను అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని తెలియజేశారు,ముఖ్యంగా రైతులకు యూరియా అందుబాటులో లేదని రైతులు నష్టపోతున్నారని వైసీపీ మూకలు చేస్తున్న అల్లరిని ఎవరు పట్టించుకోనవసరం లేదని ఈరోజు అన్నిచోట్ల రైతన్నలకు కావలసిన యూరియా సరిపడినంత ఉందని రైతన్నలు ఎవరూ కూడా అధైర్య పడనవసరం లేదని,ఎవరి మాయ మాటలు నమ్మనవసరం లేదని ధైర్యం చెప్పారు,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ పథకాలన్నీ నెరవేర్చి ఈరోజు ప్రజల మనసు గెలుచుకుందని,ఈమధ్య తీసిన మెగా డీఎస్సీ ఎంతోమంది భవిష్యత్తు ఉపాధ్యాయులను భావితరాలకు అందించిందనిస్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు మనోధైర్యాన్ని నింపి, వారందరూ ఈ పథకాన్ని చాలా సంతోషంగా ఉపయోగించు కుంటున్నారని,తెలియజేశారు,చివరగా ఇది మంచి ప్రభుత్వం ఇది ప్రజల ప్రభుత్వం కార్యకర్తే అధినేతగా ఆలోచించే ప్రభుత్వమని తెలియజేశారు, కష్టపడే కార్యకర్తకు ఎప్పటికైనా గుర్తింపు లభించడం తధ్యమని అప్పటివరకు ఓపికతో ఉండి పార్టీకి నిస్వార్థమైన సేవను అందించాలని తెలియజేశారు,చివరగా ఇంత మంచి కార్యక్రమం నిర్వహించి, నాకు ఇంత ఘన స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను,ఈ%అ% కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆడపడుచులు, భారీ ఎత్తున పాల్గొని దిగ్విజవంతం చేశారు. ఈ కార్యక్రమంలో లింగపాలెం మండల సొసైటీ చైర్మన్లు. గరిమల చలపతిరావు మోరంపూడి వెంకటేశ్వరరావు. నిమ్మగడ్డ సుధాకర్ రావు ఇనుగంటి దినేష్ బాబు. మోరంపూడి మల్లికార్జునరావు. మందలపు నాని. చళ్లగుల్ల సత్యనారాయణ (చౌదరి ) ఆంధ్రప్రదేశ్.జి అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్ పల్లి శ్రీను వలసపల్లి శ్రీనివాసరావు చప్పిడి సాంబశివరావు తక్కెళ్ళపాటి వెంకటేశ్వరరావు మర్నీడి. రాంబాబు. మోరంపూడి ప్రసాద్.గారపాటి నాగ బుద్ధ వర ప్రసాద్. పాతూరు శ్రీనివాసరావు. చెరువుగట్టు రామ్మో హన్రావు చల్మాల్ నాగేశ్వరరావు మునగాల చిన్నిలు, చెన్ను శ్రీని వాస్ యాదవ్ అసిలేటి అజయ్. తాతిన రాధాకృష్ణ తాసిల్దార్ నజీముల్లాషా ఎంపీడీవో వాణి.పి ఆర్ ఏ ఈ జగన్నాధ రావు కూటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యవసాయానికి 'చంద్రబాబు చీడ'

**15 నెలలుగా రైతుల పరిస్థితి దయనీయం**
**యూరియా కొరతతో ఎక్కడ చూసినా క్యూ కడుతున్న వైనం**
**ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే బ్లాక్ మార్కెట్‌కు యూరియా**
**రైతులు ఆందోళన చేస్తే వ్యంగ్యంగా మాట్లాడతారా?**
**ఉచిత పంటల బీమాను పునరుద్ధరించాలి**
**2024 ఖరీఫ్, రబీ ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ అందించాలి**
**ఆర్‌బీకేల్లో సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి**
**రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి**
**హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీలు పూర్తి చేసి ఆయకట్టుకు నీరందించాలి**
**హెచ్ఎల్‌సీ ఆధుకీరణ పనులు వెంటనే చేపట్టాలి**
**హెచ్ఎల్‌సీ నార్త్, సౌత్ కెనాళ్లకు నీరెప్పుడు అందిస్తారు?**
**అన్నదాతల ఆగ్రహిస్తే ఈ ప్రభుత్వం కూలడం ఖాయం**
**వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం**
**అనంతపురంలో హోరెత్తిన 'అన్నదాత పోరు'**
**ఆర్ట్స్ కళాశాల నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ**
**కదం తొక్కిన రైతులు, వైసీపీ సమన్వయకర్తలు, శ్రేణులు**









**అనంతపురం,** :రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి చంద్రబాబు తెగులు పట్టుకుందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. దశాబ్దాల క్రితమే వ్యవసాయ దండగ అని ప్రకటించిన చంద్రబాబు పాలనలో రైతులు అష్టకష్టాలు పడుతున్నట్లు చెప్పారు. యూరియా కొరత, రైతు సమస్యల పరిష్కారం కోసం వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అనంతపురంలో 'అన్నదాత పోరు' నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి హాజరయ్యారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి టవర్‌క్లాక్ మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ఎత్తున రైతులతో కలిసి నరేష్‌రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, శింగనమల, తాడిపత్రి, రాప్తాడు సమన్వయకర్తలు శైలజానాథ్, పెద్దారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి, మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర ప్రసాద్‌రెడ్డి, పీఏసీ సభ్యుడు మహాలక్ష్మి శ్రీనివాస్, ఇతర ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు కదం తొక్కారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు. ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి ఆర్డీఓ కేశవనాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 15 నెలలుగా రైతులు కష్టాల్లో కూరుకుపోయారని, వారి మొర ఆలకించే నాథులే కరువయ్యారని తెలిపారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతుంటారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులకు నాణ్యమైన విత్తనాలు అందివ్వలేకపోయారని విమర్శించారు. అవసరమైన యూరియా కూడా అందుబాటులో ఉంచలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు. సీజన్ ప్రారంభంలోనే డిస్ట్రిబ్యూటర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వల్లే ఈ సమస్య ఉత్పన్నమైందన్నారు. యూరియా కోసం రైతాంగం ఆందోళన చేస్తే వ్యంగ్యంగా మాట్లాడతారా? అని ధ్వజమెత్తారు. జిల్లాలో గత ఏడాది ఖరీఫ్, రబీకి సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ అందించాలని డిమాండ్ చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఏ సీజన్‌లో పంట నష్టపోతే అదే సీజన్‌లో రైతులను ఆదుకునేవారని గుర్తు చేశారు. కానీ నేడు ఆ పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదని తెలిపారు. చీనీ, అరటి, ఉల్లి, టమోటా.. ఇలా ఏ పంటకూ గిట్టుబాటు ధర లేక రోడ్లపై పారేస్తున్న పరిస్థితి ఉందన్నారు. రైతాంగంపై ప్రకృతి కరుణించడం లేదని, పాలకుల సహకారం కూడా లేదన్నారు. రైతులు పంట వేశాక మొవ్వకుళ్లు తెగులు, అగ్గి తెగులు, ఆకుమచ్చ తెగులు వంటివి వచ్చి పంటలను నాశనం చేస్తాయని.. ఈ రోజు రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి చంద్రబాబు తెగులు.. చీడ పట్టుకుందని మండిపడ్డారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న బాధపడితే ప్రభుత్వం కూలిపోకతప్పదని హెచ్చరించారు. హంద్రీనీవా నుంచి నీరు వస్తున్నా ఇక్కడి చెరువులకు నీరు ఇవ్వకుండా కుప్పానికి తీసుకెళ్లారని, ఇక్కడి రైతుల పొట్టగొట్టడం ఏంటని ప్రశ్నించారు. తాము కుప్పానికి నీరు ఇవ్వడానికో.. ఇతర ప్రాంతాలకు నీరు తీసుకెళ్లడానికో వ్యతిరేకం కాదని, మమ్మల్ని పస్తు పెట్టి తీసుకెళ్లడం న్యాయమా? అని ప్రశ్నించారు. హంద్రీనీవాను వెడల్పు చేయడంతో పాటు హెచ్ఎల్‌సీ ఆధునీకరణ చేపట్టాలన్నారు. తుంగభద్ర నుంచి నీరు విడుదలైన నేపథ్యంలో తక్షణం హెచ్ఎల్‌సీ నార్త్, సౌత్ కెనాళ్లకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించే అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.

## క్లస్టర్ ఉపాధ్యాయులకు శాశ్వత స్థానాలు కల్పించాలి

### ఏపీ యుఎస్ సంఘాలు డిమాండ్




**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 9:** స్థానిక భవనం రాయచోటి నందు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నరసింహులు ఆధ్వర్యంలో కార్య కర్తల సమావేశం జరిగినది. సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ క్లస్టర్ ఉపాధ్యాయులుగా నియమితులైన(ఇంగ్లీష్ మ్యాథమెటిక్స్) వీరికి డీఎస్సీ ద్వారా వచ్చే ఉపాధ్యాయుల కన్నా ముందే శాశ్వత స్థానాల్లో నియమించాలని కోరుచున్నాం. ఇప్పటివరకు మిగిలిపోయిన లాంగ్వేజ్ పండిట్లను చేసి వారికి శాశ్వత స్థానాలు కేటాయించాలని తెలియజేశారు. ఏపీ యుఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను వెంటనే మంజూరు చేయాలని తెలియజేశాడు.ఏపీ యుఎస్ గౌరవ అధ్యక్షులు పరశురామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణా రెడ్డి మాట్లాడుతూ2003 డీఎస్సీ ఉపాధ్యాయు లకు పాత పెన్షన్ వర్తింపజేయాలని తెలియజేశారు. జిల్లా సహధ్యక్షులు జి నాగేంద్ర బాబు మాట్లాడుతూ హై స్కూల్ ప్లస్ పాఠశాలలో రెగ్యులర్ ప్రాతి పదికన నియమాలు చేపట్టాలని తెలియజేశారు. రాష్ట్ర సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ ఇటీవల బదిలీ పొంది అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు డిఎస్సీ ద్వారా వచ్చే ఉపాధ్యాయులను వారి స్థానంలో కేటాయించాలని కోరారు. అన్నమయ్య జిల్లా నందు చేరడానికి వచ్చిన ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వారి చేతుల మీదుగా కండువా వేసి యూనియన్ లోకి ఆహ్వానించారు.భూషణయ్య, నాగరాజు, సుబ్బయ్య ,మద్దయ్య, మల్లికార్జున శెట్టి,CH రమణ, నాగేంద్ర ప్రసాద్.. నాగేంద్రబాబు, ఆంజనేయులు, ఓబులేసు, జనార్ధన్, ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, బాలాజీ, నరేంద్ర, శ్రీనివాసు లు వెంకటయ్య రామ్మోహన్ మధుమతి హాజరయ్యారు.

# ఆసుపత్రికి వెళ్లిన రోహిత్ శర్మ

టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ సోమవారం ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రికి వెళ్లారు. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రోహిత్ ఆసుపత్రిలోకి వస్తున్నట్లుగా వీడియోలు, ఫొటోల్లో కనిపించింది. అయితే, రోహిత్ ఆసుపత్రికి ఎందుకు వచ్చాడన్నది మాత్రం తెలియరాలేదు. దాంతో అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. త్వరలో జరుగనున్న ఆస్ట్రేలియా సిరీస్‌కు తిరిగి వన్డే జట్టులోకి చేరుతాడని భావిస్తుండగా.. ఆసుపత్రికి వెళ్లడం షాక్‌కు గురి చేసింది. ఆసుపత్రికి యాజమాన్యం సైతం స్పందించలేదు. కేవలం సాధారణ ఆరోగ్య పరీక్షల్లో భాగంగానే ఆసుపత్రికి వెళ్లినట్లుగా భావిస్తున్నారు. బిజీ క్రికెట్ షెడ్యూల్‌కు ముందు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం సాధారణమైన విషయమేనని గుర్తు చేస్తున్నారు. అయితే, చాలారోజులుగా మైదానానికి దూరం కాగా.. ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు ముందు ఆసుపత్రికి వెళ్లడం అందరినీ షాక్‌కు గురయ్యారు. రోహిత్ చివరిసారిగా చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా తరపున



ఆడాడు. ఐపీఎల్ సమయంలో ముంబయి ఇండియన్స్ తరఫున చివరి మ్యాచ్ ఆడాడు. ఈ ఏడాది టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఇంగ్లండ్‌తో సిరీస్‌కు ముందు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. 67 టెస్ట్‌ల్లో 4301 పరుగులకు 40.58 సగటుతో మంచి స్కోరు సాధించిన 38 సీనియర్ బ్యాట్స్‌మెన్.. అంతకు ముందు టీ20లకు వీడ్కోలు పలికాడు. ఈ ఫార్మాట్‌లో భారత్‌కు ఐసీసీ టైటిల్‌ను అందించి.. టీ20లకు గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. ఇటీవల సియెట్ ఈవెంట్‌లో పాల్గొని మాట్లాడాడు. టెస్ట్ ఫార్మాట్‌లో ఐదురోజులు ఆడాల్సి ఉంటుందని.. మానసికంగా, శారీరకంగా సవాల్‌తో కూడుకున్నదని తెలిపాడు.

# ఆపిల్ యూజర్లకు గుడ్‌న్యూస్

ఆపిల్ ఐఫోన్స్ ప్రియులకు గుడ్‌న్యూస్. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆపిల్ ఈవెంట్ నేడు జరుగబోతున్నది. కాలిఫోర్నియాలోని స్టీవ్ జాబ్స్ థియేటర్‌లో నేడు 'అవ్ డ్రాపింగ్' పేరుతో ఈవెంట్‌ను నిర్వహించబోతున్నది. స్థానిక కాలమానం ప్రకారం.. మంగళవారం ఉదయం 10 గంటలకు కార్యక్రమం జరుగనుండగా.. భారత కాలమానం ప్రకారం రాత్రి 10.30 గంటలకు జరుగనున్నది. ఈ ఈవెంట్‌ను ఆపిల్ వెబ్‌సైట్, యూట్యూబ్ ఛానల్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నది. ఈ ఈవెంట్‌లో ఐఫోన్ యూజర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐఫోన్ 17 సిరీస్‌ను ఆవిష్కరించబోతున్నది. అయితే, ఈ సారి డిజైన్‌లో భారీ మార్పులు ఉండనున్నట్లు పలు నివేదికలు వెల్లడించాయి. ఈ క్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొన్నది. ఈవెంట్ ఆపిల్ ఐఫోన్ నాలుగు కొత్త మోడల్స్‌ను లాంచ్ చేయనున్నది. ఇందులో ఐఫోన్ 17, ఐఫోన్ 17 ఎయిర్, ఐఫోన్ 17 ప్రో, ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ ఉన్నాయి. ఇందులో ఐఫోన్ 17 ఎయిర్ ప్రత్యేకంగా నిలువనున్నది. 5.5 మిల్లీమీటర్ల మందంతో ఐఫోన్స్‌లో ఇదే అత్యంత సన్నపాటి ఫోన్‌గా నిలువనున్నది. 6.6 అంగుళాల డిస్‌ప్లే, ప్రో మోషన్ టెక్నాలజీ, శక్తివంతమైన ఏ19 ప్రాసెసర్‌తో పాటు ఆపిల్ సొంతంగా తయారుచేసిన వై-ఫై చిప్‌పై పని చేయనున్నది.




అయితే, ఇందులో ఫిజికల్ సిమ్ స్లాట్ మాత్రం ఉండదు. కేవలం ఈ-సిమ్ మాత్రమే పని చేయనుందని టాక్. ఈ ఫోన్ ధర సుమారు 900 డాలర్లుగా ఉండవచ్చని పలు నివేదికలు తెలిపాయి. ఇక ఐఫోన్ 17 బేస్ మోడల్‌లో సరికొత్తగా 120%ఎం% ప్రో మోషన్ టెక్నాలజీతో ఏ19 ప్రాసెసర్‌తో పాటు 48మెగా పిక్సల్ మెయిన్ కెమెరాతో వస్తుంది. ఈ మోడల్ కనీస ధర 800 డాలర్లు అంటే భారతీయ కరెన్సీలో రూ.70వేలకుపైగా ఉండొచ్చని సమాచారం. ఇదిలా ఉండగా.. ఈ సారి ప్రో మోడల్స్‌ను పూర్తిగా మార్చేసినట్లు సమాచారం. రియర్‌లో సెటప్‌ను అడ్డంగా మార్చేనట్టుగా తెలుస్తున్నది. టైటానియం బాడీకి బదులుగా అల్యూమినియం బాడీతో రానున్నట్లు సమాచారం. ఐ19 ప్రో ప్రాసెసర్, 48%వీూ% టెలిఫొటో లెన్స్‌తో పాటు ఫ్రంట్, రియర్‌లో ఒకేసారి వీడియో రికార్డ్ చేసే వీలు కూడా కల్పించనున్నట్లు తెలుస్తున్నది. ప్రో మోడల్‌లో 6.3 అంగుళాలు, ప్రో మ్యాక్స్ 6.9 అంగుళాల డిస్‌ప్లేతో రానున్నది. ఆయా మోడల్స్ ధరలు వెయ్యి డాలర్లకుపైగా ఉండనున్నట్లు తెలుస్తున్నది. అలాగే, ఐఫోన్ 17 సిరీస్‌తో పాటు ఆపిల్ ఎయిర్‌పాడ్ ప్రో3, ఆపిల్ వాచ్ అల్ట్రా 3 సిరీస్‌తో పాటు ఆపిల్ వాచ్ ఎస్ఈ మోడల్‌ను ఆవిష్కరించనున్నది.

# ఆసియావార్ మెగాటోర్నీ షురూ

టైటిల్ ఫేవరెట్‌గా టీమ్‌ఇండియా దుబాయ్: క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్ టోర్నీకి సన్నాహకంగా భావిస్తున్న ఆసియాకప్‌నకు మంగళవారం తెరలేవనుంది. ఎనిమిది జట్ల సమాహారంతో యూఏఈ వేదికగా జరుగనున్న ఆసియాకప్ అభిమానులను అలరించడం ఖాయంగా కనిపిస్తున్నది. ఎనిమిది సార్లు విజేత, డిఫెండింగ్ చాంపియన్ టీమ్‌ఇండియా టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతుండగా, చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఒమన్, యూఏఈ, అఫ్గానిస్థాన్, హాంకాంగ్ పోటీలో ఉన్నాయి. అఫ్గానిస్థాన్, హాంకాంగ్ మధ్య అబుదాబి వేదికగా మ్యాచ్‌తో ఆసియా టోర్నీ అట్టహాసంగా మొదలుకానుంది. వాస్తవానికి షెడ్యూల్ ప్రకారం భారత్‌లో ఆసియా కప్ జరుగాల్సి ఉన్నా.. పాకిస్థాన్‌తో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో వేదికను యూఏఈకి బదిలీ చేశారు. ఇదిలా ఉంటే సెప్టెంబర్‌లో ఏడారి నగరంలో ఉన్న వేడి ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకుని నిర్ణీత సమయం కంటే అర్ధగంట ఆలస్యంగా 8గంటలకు(భారత కాలమానం ప్రకారం) మొదలుకానున్నాయి. వచ్చే ఏడాది భారత్, శ్రీలంకలో జరిగే టీ20 ప్రపంచకప్ దృష్ట్యా ఈసారి ఆసియా టోర్నీని పొట్టిఫార్మాట్‌లో నిర్వహిస్తున్నారు. దిగ్గజ క్రికెటర్లు విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మ రిటైర్మెంట్ తర్వాత టీమ్‌ఇండియా తొలిసారి ఆసియాకప్‌లో ఆడబోతున్నది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో భారత్ బలంగా కనిపిస్తున్నది. ఐపీఎల్‌లో మెరుపులు మెరిపించిన



న యువ క్రికెటర్లకు పెద్దపీట వేసిన బీసీసీఐ భారీ మార్పుల్లేకుండానే 17 మందితో కాకుండా 15 మందితో జట్టును ప్రకటించింది. ఐపీఎల్‌లో అదరగొట్టిన శ్రేయాస్ అయ్యర్, యశస్వి జైస్వాల్‌ను పక్కకుపెట్టిన బీసీసీఐ సెలెక్టర్లు కోర్‌టీమ్‌కు మొగ్గుచూపారుటైటిల్ ఫేవరెట్‌గా టీమ్‌ఇండియా:ఆసియా కప్ టోర్నీలో దృష్ట్యా ఈసారి ఆసియా టోర్నీని టీమ్‌ఇండియా హాట్ ఫేవరెట్‌గా కనిపిస్తున్నది. రోహిత్ తర్వాత టీ20 పగ్గాలు అందుకున్న ముంబైకర్ సూర్యకుమార్ నాయకత్వంలో టీమ్‌ఇండియా వరుస విజయాలతో దుమ్మురేపుతున్నది. భవిష్యత్ కెప్టెన్‌గా భావిస్తున్న శుభ్‌మన్ గిల్ చేరికతో టీమ్‌ఇండియా మరింత బలం పుంజుకోగా, సీనియర్ వికెట్‌కీపర్, బ్యాటర్ సంజూ శాంసన్ స్థానంపై సందిగ్ధత నెలకొన్నది. గత కొన్ని రోజులుగా నెట్స్ సెషన్‌లో హార్డ్‌హిట్టింగ్ కీపర్ జితేశ్‌శర్మ ప్రాక్టీస్ చేస్తుండటం దీనికి మరింత బలం చేకూరుస్తున్నది. ఓపెనర్లుగా అభిషేక్‌శర్మ, గిల్ దాదాపు ఖాయం కాగా, మూడో స్థానంలో హైదరాబాదీ తిలక్‌వర్మ స్థానానికి ప్రస్తుతానికి ఢోకా లేదు. ఆ తర్వాత కెప్టెన్ సూర్యకుమార్, హార్దిక్‌పాండ్యా, రింకూసింగ్, జితేశ్‌శర్మ, శివమ్ దూబే, అక్షర్‌పటేల్‌తో పటిష్టంగా కనిపిస్తున్నది. బుమ్రా చేరికతో పేస్ దళం పదునెక్కగా, అర్ష్‌దీప్‌సింగ్, హర్షిత్‌రానా తలో చేయి వేయనున్నారు. సల్మాన్ ఆగా కెప్టెన్సీలో పాక్ పోటీకి దిగుతుండగా, శ్రీలంక, అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి.

# షేర్ బైబ్యాక్ ప్రకటనతో పుంజుకున్న స్టాక్

ప్రముఖ టెక్ సంస్థ ఇన్ఫోసిస్ మరోసారి తన షేర్‌హోల్డర్లకు గుడ్ న్యూస్ చెప్పింది. దీంతో సెప్టెంబర్ 9, 2025న, ఇన్ఫోసిస్ షేర్లు ఎన్ఎస్ఈలో ఉదయం 3.63 శాతం పెరిగి, ఒక్కో షేరు రూ.1,485కి చేరాయి ఈ ఉత్సాహానికి కారణం? కంపెనీ బోర్డు సెప్టెంబర్ 11, 2025న జరిగే సమావేశంలో షేర్ బైబ్యాక్ ప్రతిపాదనను పరిశీలించనుందని సోమవారం సాయంత్రం స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో ప్రకటించడం. ఈ నిర్ణయం ఆమోదిస్తే, ఇది ఇన్ఫోసిస్ చేపట్టిన ఐదో షేర్ బైబ్యాక్ అవుతుంది. షేర్ బైబ్యాక్ అనేది ఒక కంపెనీ తన సొంత షేర్లను మార్కెట్ నుంచి తిరిగి కొనుగోలు చేసే ప్రక్రియ. దీనివల్ల మార్కెట్‌లో ఉన్న షేర్ల సంఖ్య తగ్గుతుంది. ఇది కంపెనీ షేర్ ధరను పెంచడంలో సహాయపడుతుంది. అంతేకాక, ఇది షేర్‌హోల్డర్లకు అదనపు డబ్బును తిరిగి ఇవ్వడానికి ఒక ఛాన్స్ అని చెప్పవచ్చు. సాధారణంగా, బైబ్యాక్ ధర మార్కెట్ ధర కంటే ఎక్కువగా ఉంటుంది, ఇది షేర్‌హోల్డర్లకు ఆకర్షణీయంగా మారుతుంది. షేర్‌హోల్డర్లకు రివార్డ్: అదనపు నగదును షేర్‌హోల్డర్లకు తిరిగి ఇవ్వడం ద్వారా కంపెనీ వారి విశ్వాసాన్ని పెంచుకుంటుంది. షేర్లు తక్కువగా విలువైనవని సంకేతం: బైబ్యాక్ చేయడం ద్వారా కంపెనీ తన షేర్లు ప్రస్తుత మార్కెట్ ధర కంటే ఎక్కువ



విలువైనవనే సంకేతం ఇస్తుంది. ఇన్ఫోసిస్ బైబ్యాక్ చరిత్రఇన్ఫోసిస్ గతంలో నాలుగు సార్లు షేర్ బైబ్యాక్‌లు చేపట్టింది. ఈ చరిత్రను చూస్తే, కంపెనీ తన షేర్‌హోల్డర్లకు విలువ ఇవ్వడంలో తన నిబద్ధతను చూపిస్తుంది. 2017: మొదటి బైబ్యాక్‌లో రూ.13,000 కోట్ల విలువైన షేర్లను రూ.1,150 ధరకు తిరిగి కొనుగోలు చేసింది. దాదాపు 11.3 కోట్ల షేర్లు కొనుగోలు చేయబడ్డాయి. 2019: రూ.8,260 కోట్ల విలువైన షేర్లను తిరిగి కొనుగోలు చేసింది. 2021: ఓపెన్ మార్కెట్ బైబ్యాక్‌లో రూ.9,200 కోట్ల విలువైన షేర్లను రూ.1,750 ధరకు కొనుగోలు చేసింది. 2022: రూ.9,300 కోట్ల విలువైన షేర్లను రూ.1,850 ధరకు కొనుగోలు చేసింది. ఇతర ఐటీ షేర్లపై ప్రభావంఇన్ఫోసిస్ బైబ్యాక్ ప్రకటన ఇతర ఐటీ కంపెనీల షేర్లపై కూడా సానుకూల ప్రభావం చూపే అవకాశం ఉంది. ఐటీ రంగంలో నిదానమైన దశలో ఇలాంటి ప్రకటనలు మార్కెట్‌లో ఉత్సాహాన్ని నింపుతాయి. టీసీఎస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్ వంటి కంపెనీల షేర్లు కూడా ఈ ఊపులో పెరగవచ్చు.

# ధోనీ నన్ను ఊసరవెల్లిలా మార్చేశాడు

టీమిండియా దిగ్గజ ఆటగాడు మహేంద్ర సింగ్ ధోనీ తనను ఊసరవెల్లిగా మార్చేశాడని మాజీ క్రికెటర్ దినేష్ కార్తీక్ అభిప్రాయపడ్డాడు. ధోని కంటే మూడు నెలల ముందు 2004లో కార్తీక్ భారత్ తరఫున అరంగేట్రం చేశాడు. అయితే ధోని వచ్చిన తర్వాత జట్టులో చోటు సంపాదించడం కార్తీక్‌కు చాలా కష్టంగా మారిపోయింది. వికెట్, కీపర్ బ్యాటర్‌గా ధోనీ తనదైన ముద్ర వేశాడు. దీంతో అదే పాత్ర పోషించే కార్తీక్ అవసరం పెద్దగా లేకుండా పోయింది .తన కెరీర్ ఆరంభ రోజులను దినేష్ కార్తీక్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో గుర్తు చేసుకున్నాడు. 'ఆ సమయంలో రాహుల్ ద్రవిడ్ వికెట్ కీపింగ్ చేసేవాడు. అయితే ఆ తర్వాత బ్యాటింగ్‌పై మాత్రమే దృష్టి పెట్టాలని ద్రవిడ్ అనుకున్నాడు. దాంతో జట్టుకు శాశ్వత వికెట్ కీపర్ అవసరం ఏర్పడింది. ఆ అవకాశం నాకు కొద్ది రోజులు మాత్రమే వచ్చింది. ధోనీ రాకతో అంతా మారిపోయింది. ధోనీని అందరూ గ్యారీ సోబర్స్‌తో పోల్చేవారు. దాంతో నాకు అవకాశాలు వచ్చేవి కాదు' అని కార్తీక్ అన్నాడు



'ధోనీ నాకు చాలా నేర్పించాడు. ప్రత్యక్షంగా కాదు.. పరోక్షంగా. ధోనీ ఉండగా జట్టులో చోటు సంపాదించడం కోసం ఊసరవెల్లిలా మారిపోయా. జట్టులో ఓపెనర్‌కు స్థానం ఉంటే, నేను ఓపెనింగ్ చేశాను. మిడిల్ ఆర్డర్‌లో అవసరమైతే, అక్కడ బ్యాటింగ్ చేశాను. కెరీర్ చివరి సంవత్సరాల్లో 6, 7 స్థానాల్లో కూడా బ్యాటింగ్ చేసాను చాలా ఒత్తిడి ఉండేది. చాలాసార్లు ఒత్తిడిలో నా అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వలేకపోయాన'ని కార్తీక్ అన్నాడు. టీమిండియా తరఫున దినేష్ కార్తీక్ మొత్తం 26 టెస్టులు, 94 వన్డేలు,టీ-20 మ్యాచ్‌లు ఆడాడు.

# కొనసాగుతున్న లాభాలు.

అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత విధించవచ్చనే అంచనాలు మదుపర్లలో విశ్వాసాన్ని కలిగించడంతో సూచీలు లాభాల్లో కొనసాగుతున్నాయి. ఈ నెల 12వ తేదీన విడుదల కాబోతున్న ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా అంచనాలకు అనుగుణంగానే ఉండొచ్చని వార్తలు వస్తున్నాయి. ఇక, జీఎస్టీ శ్లాబుల్లో మార్పులు దేశ అభివృద్ధికి సహకరిస్తాయని విశ్లేషణలు వస్తున్నాయి. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాలతో కొనసాగుతున్నాయి .సోమవారం ముగింపు (80, 787)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 300 పాయింట్ల లాభాలతో మొదలైన సెన్సెక్స్ ఆ ట్రెండ్‌ను కొనసాగిస్తోంది. ఒక దశలో దాదాపు 350 పాయింట్లు లాభపడి 81 వేల మార్క్‌ను కూడా క్రాస్ చేసింది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 190 పాయింట్ల లాభంతో 80, 978 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 54 పాయింట్ల లాభంతో 24, 827 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో ఇన్ఫోసిస్, టాటా ఎలాక్సి, గ్లెన్‌మార్క్, విప్రో, పీబీ ఫిన్‌టెక్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. పేటీఎమ్, సీజీ పవర్,




ఎమ్‌సీఎక్స్ ఇండియా, సీజీ కన్స్యూమర్, కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 32 పాయింట్ల స్వల్ప నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 15 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.07గా ఉంది.

# భర్త బౌలింగ్ చేసి భార్య మాటలు చెప్పి

ఆసియా కప్ 2025లో డబ్బులు బాగా కురుస్తాయి. వాటిని సంపాదించే వాళ్లూ చాలామంది ఉంటారు. కానీ, అందరి దృష్టి ఒక భార్యాభర్తల జంటపై ఉంది. ఈ ఇద్దరూ కలిసి తక్కువగా కాదు, భారీగానే డబ్బులు సంపాదించనున్నారు. ఇంతకీ ఈ జంట ఎవరని ఆలోచిస్తున్నారా? ఇంకెవరో కాదు, భారత క్రికెటర్ జస్‌ప్రీత్ బుమ్రా, అతని భార్య సంజనా గణేశన్. బుమ్రా మైదానంలో మ్యాచ్‌లు ఆడి డబ్బు సంపాదిస్తే, సంజనా ఈ మల్టీ నేషనల్ టోర్నమెంట్‌లో కామెంటరీ, యాంకరింగ్ ద్వారా సంపాదించనుంది. ఆటతో మొదలై, డబ్బుతో కలిసిన బంధంబుమ్రా, సంజనా ఇద్దరూ భార్యాభర్తలు. వీరి ప్రేమకథ క్రికెట్ ఫీల్డ్ నుంచి మొదలైంది. ఇప్పుడు భార్యాభర్తలుగా మారిన తర్వాత కూడా వారిద్దరి సంపాదనలో క్రికెట్ ఫీల్డ్ ప్రధాన పాత్ర



పోషిస్తోంది. బుమ్రా ఇప్పటికే ఆసియా కప్ కోసం భారత జట్టులో ఎంపికయ్యారు. తాజాగా, ఆసియా కప్ కోసం ఇంగ్లీష్ కామెంటరీ ప్యానెల్ పేర్లను ప్రకటించారు. అందులో సంజనా గణేశన్ పేరు కూడా ఉంది. అయితే, నివేదికల ప్రకారం ఆమె రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు ఛార్జ్ చేయవచ్చని అంచనా. ఇక ఆమె భర్త జస్‌ప్రీత్ బుమ్రా విషయానికొస్తే, టీ20 ఆసియా కప్‌లో అతనికి ఒక్కో మ్యాచ్‌కు దాదాపు రూ.3 లక్షల వరకు లభించవచ్చు. ఇది అతని మ్యాచ్ ఫీజ్ మాత్రమే. దీనితో పాటు అతని మంచి లభిస్తాయి. మొత్తం మీద చూస్తే వీరిద్దరి 2025 కోసం ఇంగ్లీష్ కామెంటరీ కోసం భారత్ నుంచి ఆరుగురు కామెంటేటర్లను ఎంపిక చేశారు. అందులో జస్‌ప్రీత్ బుమ్రా భార్య సంజనా గణేశన్ ఒకరు. ఆమెతో పాటు సునీల్ గవాస్కర్, రవి శాస్త్రి, సంజయ్ మంజ్రేకర్, రాబిన్ ఉతప్ప, సమీర్ కోచర్ వంటి ప్రముఖుల పేర్లు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. ఇది సంజనాకు ఒక గొప్ప అవకాశమని ఆమె అభిమానులు అంటున్నారు.

# ఇక కొనడం కష్టమే.ఇక కొనడం కష్టమే.

బంగారం ధర పరుగులు పెడుతోంది.. పసిడి గతంలో ఎన్నడూ లేని విధంగా భారీగా పెరిగి రికార్డు స్థాయికి చేరింది. బంగారంతోపాటు వెండి ధర కూడా భగ్గుమంటోంది. బంగారం ధర నాన్‌స్టాప్‌గా.. పెరిగి లక్షా 10 వేల మార్క్ దాటింది. అటు వెండి కూడా బంగారం బాటలోనే పయనిస్తోంది.. మంగళవారం (సెప్టెంబర్ 9, 2025) బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి.. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములపై ఏకంగా రూ.1,360 పెరిగి.. 1,10,290కి చేరింది. 22 క్యారెట్ల పసిడిపై రూ.1250 మేర ధర పెరిగి.. రూ.1,01,100 కి పెరిగింది. అటు వెండి



కూడా కిలో పై రూ.3వేలు పెరిగి.. రూ.1,30,000కి చేరింది.. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది. ట్రంప్ సుంకాల సీజన్ మొదలైన ప్పటి నుంచి బంగారం- టాప్‌గేర్‌లో పరుగులు పెడు తోంది. గత రెండునెలల్లో పసిడి స్పీడుకు పగ్గాలు పడటం లేదు. రోజురోజుకీ ధర పెరుగుతుం దేగానీ, డౌన్‌ట్రెండ్ మాత్రం కనిపిం చడం లేదని ముందుందు మరింత పెరిగే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. గమనిక.. బంగారం, వెండి ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ తెలుసుకోవాలంటే ఈ మొబైల్ 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సిద్దు జొన్నల గడ్డ 'తెలుసు కదా' టీజర్ రిలీజ్ అప్‌డేట్

యువ హీరో సిద్దు జొన్నల గడ్డ . ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తెలుసు కదా. ఈ సినిమాకు పాపులర్ స్క్రీన్ రైటర్ కోన వెంకట్ సోదరి నీరజ కోన దర్శకత్వం వహిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా నుంచి మేకర్స్ ప్రమోషన్స్ మొదలు పెట్టారు. తాజాగా ఈ మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ మూవీ టీజర్‌ను సెప్టెంబర్ 11న ఉదయం 11.11 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సినిమాలో కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి, టాలీవుడ్ బ్యూటీ రాశి ఖన్నా కథానాయికలుగా నటించబోతున్నారు. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి యువరాజ్ సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్నాడు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు.




# ఓజీ జపనీస్ మ్యూజిక్ బీట్ విడుదల చేసిన థమన్

పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం "ఓజీ " పై అభిమానుల్లో అంచనాలు తారాస్థాయికి చేరుకున్నాయి. సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పాన్ ఇండియా గ్యాంగ్‌స్టర్ డ్రామా గ్రాండ్ స్కేల్‌లో తెరకెక్కుతోంది. పవన్ కల్యాణ్ ఈ సినిమాలో ఓజస్ గంభీర అనే గ్యాంగ్‌స్టర్‌గా, పూర్తిగా మాస్ స్టైలిష్ అవతారంలో కనిపించనున్నారు. ఈ పాత్ర ఆయన కెరీర్‌లో వినూత్నంగా నిలిచే అవకాశముంది. హీరోయిన్‌గా ప్రియాంక మోహన్ నటిస్తుం డగా, బాలీవుడ్ స్టార్ ఇమ్రాన్ హాష్మీ శక్తివంతమైన విలన్ పాత్రలో దర్శనమివ్వనున్నారు. అలాగే శ్రియా రెడ్డి, ప్రకాశ్ రాజ్, అర్జున్ దాస్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఓ పవర్‌ఫుల్ టీజర్‌ను విడుదల చేసిన సంగీత దర్శకుడు ఎస్.ఎస్.తమన్, తాజాగా జపనీస్ మ్యూజిక్ బీట్‌ను రిలీజ్ చేస్తూ మరోసారి ఫ్యాన్స్‌ను ఉత్సాహపరిచారు. జపాన్‌కు చెందిన ప్రాచీన వాయిద్య పరికరం "కోటో" సౌండ్‌తో కూడిన ఈ స్పెషల్ ట్రాక్, సినిమాకు డిఫరెంట్ మూడ్‌ను తీసుకురానుంది. తాజాగా లండన్ లోని ఓ ప్రముఖ స్టూడియోలో 117 మంది సంగీత కళాకారుల సహకారంతో బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ రికార్డింగ్ జరుగుతోంది. తమన్



అందించిన ఈ అప్‌డేట్‌తో పాటు హ్యాష్‌ట్యాగ్ మరోసారి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఈ మోస్ట్ అవైటెడ్ చిత్రం సెప్టెంబర్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జోరుగా సాగుతున్నాయి. పవన్ కల్యాణ్ మార్క్ మాస్ యాక్షన్, సుజీత్ స్టైలిష్ టేకింగ్, తమన్ మ్యూజిక్ ఇవన్నీ కలిసే ఈ సినిమా అభిమానులకు పండగలా మారనుంది. పవన్ కల్యాణ్ తన మార్క్ మాస్ ప్రెజెన్స్‌తో మరోసారి బాక్సాఫీస్‌ను షేక్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. "ఓజీ" మూవీపై హైప్, అంచనాలు చూస్తే ఇది మరో ఇండస్ట్రీ హిట్ అవ్వడం ఖాయం అనే అభిప్రాయం ప్రేక్షకుల్లో ఉంది

# పెంట్‌హౌస్‌ను కూల్చేస్తాం అల్లు అరవింద్ ఇంటికి జీహెచ్ఎంసీ నోటీసులు

ఒకవైపు పుష్ప 2 వివాదం ముగిసింది అనుకునేలోపే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి అల్లు ఫ్యామిలీకి మరో షాక్ తగిలింది. ఇటీవల అమ్మ మరణించి బాధలో ఉన్న ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌కి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నోటీసులు జారీ చేశారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45లో ఉన్న ఆయనకు చెందిన అల్లు బిజినెస్ పార్క్‌పై ఈ చర్యలు తీసుకున్నారు. ఈ భవన నిర్మాణానికి నాలుగు అంతస్తుల వరకు మాత్రమే జీహెచ్ఎంసీ అనుమతులు ఇచ్చింది.. అయితే, తాజాగా భవనంపై అదనంగా ఒక పెంట్‌హౌస్‌ను నిర్మించారని అధికారులు ఇటీవలే గుర్తించారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, అనుమతులు లేని ఆ నిర్మాణాన్ని ఎందుకు కూల్చివేయకూడదో వివరించాలని కోరుతూ సర్కిల్-18 అధికారులు అల్లు అరవింద్‌కు షోకాజ్ నోటీసు పంపారు. అల్లు ఫ్యామిలీ వ్యాపార కార్యకలాపాలకు కేంద్రంగా ఉండను




న్న ఈ అల్లు బిజినెస్ పార్క్ నిర్మాణ పనులు 2023 నవంబర్‌లో ప్రారంభమ య్యాయి. దివంగత నటుడు అల్లు రామలింగ య్య 101వ జయంతి సందర్భంగా ఈ ప్రాజెక్టును మొదలుపెట్టారు. గీతా ఆర్ట్స్, అల్లు ఆర్ట్స్ వంటి సంస్థల కార్యాలయాలు ఈ భవనంలో ఉండను న్నాయి. అయితే, అక్రమ నిర్మాణాల కారణంగా ఈ భవనం ఇప్పుడు వివాదంలో చిక్కుకుంది. అయితే ఈ నోటీసులపై పలువురు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే అల్లు ఫ్యామిలీని టార్గెట్ చేస్తుందని కామెంట్లు పెడుతున్నారు.

# శ్రీదేవి నిబద్ధతకు నిదర్శనంగా మామ్

టాలీవుడ్, బాలీవుడ్‌తో పాటు పలు భాషలలో నటించి సూపర్ స్టార్‌గా ఓ వెలుగు వెలిగిన దివంగత నటి శ్రీదేవి గురించి ఆమె భర్త, ప్రముఖ నిర్మాత బోనీ కపూర్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో కొన్ని షాకింగ్ కామెంట్స్ చేస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. శ్రీదేవి నటించిన చివరి చిత్రం 'మామ్' షూటింగ్ రోజులను గుర్తుచేసుకుంటూ, ఆమె చేసిన త్యాగాలు, కృషి, నిబద్ధత గురించి వివరించారు. బోనీ కపూర్ మాట్లాడుతూ .. "శ్రీదేవికి బాలీవుడ్ ఆరంగేట్రం చేసిన సమయంలో హిందీ భాష రాకపోయినా, కెరీర్‌కు ఆటంకం కలగకుండా ఉండేందుకు కోచ్‌తో కలిసి భాషను నేర్చుకుంది. మొదటి ఆరు సినిమాలకు వాయిస్ డబ్బింగ్ చెప్పించుకుంది. కానీ తర్వాత తనే మాట్లాడాలని పట్టుదలతో హిందీతో పాటు మలయాళం కూడా నేర్చుకుంది," అని చెప్పారు. 'మామ్' సినిమాలో ఆమె పాత్రకు మలయాళంలో డబ్బింగ్ చెబుతూ, ప్రతి మాటకు లిప్ సింక్ ఉండేలా చూసుకుంది. మలయాళ డబ్బింగ్ ఆర్టిస్ట్ సమక్షంలో తన డబ్బింగ్‌లో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకుందని వెల్లడించారు. ఇది ఆమె ఉన్నత స్థాయి ప్రొఫెషనలిజానికి ఉదాహరణ అని బోనీ అన్నారు. 'మామ్' సినిమా మ్యూజిక్ కోసం ఏఆర్ రెహమాన్‌ని తీసుకోవాలని బోనీ కపూర్ నిర్ణయించగా, రెహమాన్ రెమ్యునరేషన్ ఎక్కువగా ఉండటంతో ఆ సమయంలో, శ్రీదేవి



తన రెమ్యూనరేషన్‌లో రూ.70 లక్షల వరకు తగ్గించుకుని ఆ మొత్తాన్ని రెహమాన్‌కు ఇవ్వమని చెప్పింది. "ఆ ఒక్క మాటతో మా పని చాలా సులభమైంది" అని చెప్పారు బోనీ.'మామ్' షూటింగ్ ఎక్కువగా జార్జియా, నోయిడా ప్రాంతాల్లో జరిగిందని, అక్కడ శ్రీదేవి తన హొటల్ రూమ్‌లో కూర్చొని స్క్రిప్ట్ ప్రాక్టీస్ చేయడాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను అని బోనీ కపూర్ గుర్తు చేసుకున్నారు. "ప్రతి సినిమా పట్ల ఆమెకు ఉన్న నిబద్ధత చూసి ఆశ్చర్యపోయే వాళ్లు ఎక్కువ" అని ఆయన అన్నారు. 2017లో విడుదలైన 'మామ్' చిత్రం తెలుగు, తమిళం, హిందీ, మలయాళం భాషల్లో రిలీజ్ అయింది. రూ.30 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా, ఏకంగా రూ.175 కోట్లు వసూలు చేసి బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించింది. ఇదే శ్రీదేవి స్టార్ డమ్‌కు నిదర్శనమని చెబుతున్నారు. 2018లో శ్రీదేవి అకస్మాత్తుగా మరణించిన తర్వాత ఇది ఆమె చివరి సినిమాగా మిగిలిపోయింది. హిందీ సినిమా చరిత్రలో కూడా 'మామ్' ఒక మైలురాయిగా నిలిచింది.

# క్యూట్‌నెస్‌కు కేరాఫ్ అడ్రస్

## సినిమాలన్నీ హిట్స్

సినిమా ఇండస్ట్రీలో ఎన్ని సినిమాలు చేశాం అన్నది కాదు ఎంత క్రేజ్ తెచ్చుకున్నాం అనేది ముఖ్యం.. చాలా మంది హీరోయిన్స్ పదుల సంఖ్యలో సినిమాలు చేసినా అంతగా గుర్తింపు తెచ్చుకోరు. కానీ కొంతమంది భామలు మాత్రం ఒకే ఒక్క సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్స్ గా మారిపోతున్నారు. అలాగే ఎప్పటినుంచో ఉన్న హీరోయిన్స్ కూడా ఇప్పటికీ స్టార్ డమ్ సొంతం చేసుకోలేకపోతున్నారు. ఇక రీసెంట్ డేస్ లో యంగ్ బ్యూటీస్ తక్కువ సినిమాలతో ఎక్కువ పాపులర్ అయ్యి.. బిజీ బిజీగా గడుపుతున్నారు. కాగా కొంతమంది ముద్దుగుమ్మలు మాత్రం వరుసగా సినిమాలు చేసిన అంతగా గుర్తింపు తెచ్చుకోలేకపోతున్నారు. వారిలో ఈ ముద్దుగుమ్మ ఒకరు. ఈ హీరోయిన్ వరుసగా సినిమాలు చేసింది. ఆ సినిమాలు హిట్ కూడా అయ్యాయి . కానీ ఈ అమ్మడికి ఆశించిన స్థాయిలో గుర్తింపు మాత్రం రావడం లేదు. ఇంతకూ ఆ బ్యూటీ ఎవరో తెలుసా.?ఇండస్ట్రీలో ప్రస్తుతం తెలుగు అమ్మాయిలు రాణిస్తున్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో తెలుగు భామలు హీరోయిన్స్ గా మంచి అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతున్నారు. వారిలో శాన్వి మేఘన ఒకరు. అందాల భామ శాన్వి మేఘన 1998 సెప్టెంబరు 12న హైదరాబాద్‌లో జన్మించింది. ఈ ముద్దుగుమ్మ 2019లో "సైరా నరసింహారెడ్డి" సినిమాతో తన సినీ జర్నీని ప్రారంభించింది. ఆ తర్వాత "పిట్ట కథలు", "బిలాల్‌పూర్ పోలీస్ స్టేషన్", "పుష్పక విమానం", "మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్" వంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది.ఒకే ఒక్క సినిమాతో టాలీవుడ్‌కు గుడ్



బై చెప్పిన మహేష్ హీరోయిన్..బిగ్ బాస్ వల్లే నా కెరీర్ నాశనం అయ్యింది.. ఉన్న ఫేమ్ పోయిందిహీరోయిన్ వ్యభిచార దందా.. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న పోలీసులుఇది కూడా చదవండి :మాఫియా డాన్‌తో కలిసి అరెస్ట్.. చేతులారా కెరీర్ నాశనం చేసుకున్న ఈ హీరోయిన్ ఎవరో తెలుసా.?"పుష్పక విమానం"లో ఆమె షార్ట్ ఫిల్మ్ హీరోయిన్‌గా చేసిన పాత్ర ప్రేక్షకులను మెప్పించింది. తెలుగులో ఈ అమ్మడు ఇప్పటివరకు 7 సినిమాలు చేసింది. అలాగే తమిళ్ లో ఓ సినిమా చేసింది. తమిళ్ లో ఆమె కుటుంబస్థాన్ అనే సినిమాలో నటించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. తెలుగులో రీసెంట్ గా టుక్ టుక్ అనే సినిమా చేసింది. చేసిన సినిమాలన్ని మంచి టాక్ సొంతం చేసుకున్నా ఈ భామకు మాత్రం అంతగా గుర్తింపు రాలేదు. సినిమా పరిశ్రమలో తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నిస్తోంది ఈ అమ్మడు. ఇప్పటికైన ఈ అమ్మడికి పెద్ద సినిమా ఆఫర్స్ వస్తాయేమో చూడాలి. అలాగే సోషల్ మీడియాలో ఈ భామ షేర్ చేసే ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.

# స్పిరిట్ అప్ డేట్ ప్రభాస్ ఫ్యాన్స్ సంబరాలు

ప్రభాస్ ఇప్పుడున్న బిజీకి దర్శకులకు టోకన్ నెంబర్ పెట్టాలేమో..? ఒకేసారి మూడు నాలగు సినిమాలకు కమిట్ అవుతున్నారీయన. కానీ ఎవరి నెంబర్ ఎప్పుడొస్తుందనేది కన్ఫ్యూజన్. ఈ క్రమంలోనే ఒక్కో సినిమా పూర్తి చేస్తూ వస్తున్నారు రెబల్ స్టార్. ప్రస్తుతం రాజా సాబ్‌తో పాటు హను సినిమాలను పూర్తి చేస్తున్నారు ప్రభాస్. ఈ క్రమంలోనే ఒక్కో సినిమా పూర్తి చేస్తూ వస్తున్నారు రెబల్ స్టార్. ప్రస్తుతం రాజా సాబ్‌తో పాటు హను సినిమాలను పూర్తి చేస్తున్నారు ప్రభాస్. హను రాఘవపూడి ఫౌజీ తర్వాత ఇమ్మీడియట్‌గా ప్రభాస్ చేయబోయే సినిమా స్పిరిట్. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పూర్తి చేసారు సందీప్ వంగా. అయితే ప్రభాస్ సినిమా అంటే కనీసం ఏడాది ఖాయం.. కానీ సందీప్ మాత్రం రికార్డ్ టైమ్‌లో పూర్తి చేయాలని చూస్తున్నారు. హను రాఘవపూడి ఫౌజీ తర్వాత ఇమ్మీడియట్‌గా ప్రభాస్ చేయబోయే సినిమా స్పిరిట్. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పూర్తి చేసారు సందీప్ వంగా. అయితే ప్రభాస్ సినిమా అంటే కనీసం ఏడాది ఖాయం.. కానీ సందీప్ మాత్రం రికార్డ్ టైమ్‌లో పూర్తి చేయాలని చూస్తున్నారు. స్పిరిట్ రీ రికార్డింగ్ 70 శాతం పూర్తైందని చెప్పి షాకిచ్చారు వంగా. అన్నీ అనుకున్నట్లు జరిగితే స్పిరిట్ షూట్ 90 రోజుల్లోనే పూర్తి చేసి..




ఆర్నెళ్లలో సినిమా రెడీ చేయాలని చూస్తున్నారు సందీప్. స్పిరిట్ రీ రికార్డింగ్ 70 శాతం పూర్తైందని చెప్పి షాకిచ్చారు వంగా. అన్నీ అనుకున్నట్లు జరిగితే స్పిరిట్ షూట్ 90 రోజుల్లోనే పూర్తి చేసి.. ఆర్నెళ్లలో సినిమా రెడీ చేయాలని చూస్తున్నారు సందీప్. షూట్ సిద్ధం చేస్తానని.. రీ రికార్డింగ్ అయిపోయింది కాబట్టి పోస్ట్ ప్రొడక్షన్ త్వరగానే అవుతుం దంటున్నారు సందీప్. ఈ లెక్కన 2026 చివర్లో గానీ.. 2027 సంక్రాంతి సమయంలో గానీ స్పిరిట్ ఎక్స్‌పెక్ట్ చేయొచ్చు. షూట్ సమయంలో మిగిలిన 30 శాతం సిద్ధం చేస్తానని.. రీ రికార్డింగ్ అయిపోయింది కాబట్టి పోస్ట్ ప్రొడక్షన్ త్వరగానే అవుతుందంటున్నారు సందీప్. ఈ లెక్కన 2026 చివర్లో గానీ.. 2027 సంక్రాంతి సమయంలో గానీ స్పిరిట్ ఎక్స్‌పెక్ట్ చేయొచ్చు.

# పుష్ప 3 ర్యాంపేజ్ ఎప్పుడో వస్తుందో కాని

పుష్పరాజ్ ఈసారి రికార్డుల మోత మోగించాడు. పుష్ప, పుష్ప2 చిత్రాలతో థియేటర్లలో బన్నీ ఊచకోత కోసాడు. పుష్ప 2: ది రూల్ హిట్‌తో అభిమానులు ఫుల్ హ్యాపీగా ఉన్నా, ఇప్పుడు అందరి దృష్టి పుష్ప 3పైనే ఉంది. కానీ ఇందులోనే ఓ చిన్న కన్ఫ్యూజన్ మొదలైంది. బన్నీ హవా నార్త్ ఇండియాలో ఓ రేంజ్‌లో పెరిగిపోయింది. పుష్ప 2తో దాదాపు ?900 కోట్లు కలెక్షన్ రాబట్టి, అల్లు అర్జున్ పాన్ ఇండియా స్టార్గా నెంబర్ వన్ స్థానం దక్కించుకున్నాడు. అయితే, ఇప్పుడు అభిమానుల్లో ఏకైక ప్రశ్న: పుష్ప 3 ఎప్పుడు అని?ముందు విడుదలైన టీజర్‌లో కనిపించిన సీన్స్ ఒక్కటి కూడా పుష్ప 2లో లేదు. దీన్ని గమనించిన ఫ్యాన్స్, "ఇవి ఎందుకు?" అనే సందేహంలో పడ్డారు. ఇలాంటి ప్రశ్నలు ఎన్నింటినో అలా వదిలేశారు సుక్కూ. వీటన్నింటికి పార్ట్ 3లో క్లారిటీ రానుందని అంటున్నారు. ఈ విషయం ఇప్పుడు పుష్ప 3పై అంచనాలను పెంచేస్తోంది. తాజాగా సైమా అవార్డ్స్ సందర్భంగా దుబాయ్‌కి వెళ్లిన డైరెక్టర్ సుకుమార్, పుష్ప 3 మీద కీలక వ్యాఖ్యలు చేశాడు. "అవును, పుష్ప 3 తప్పకుండా ఉంటుంది. పుష్ప 2లో అసలు ప్రాముఖ్యత ఉన్న ప్రశ్నలకు ఆన్సర్లు మాత్రం 3వ పార్ట్‌లోనే ఉంటాయి," అని తేల్చేశాడు. పుష్ప 3 సెట్స్‌పైకి రావడానికి మాత్రం కొంత టైమ్ పడనుంది. ఈ గ్యాప్‌లో బన్నీ అట్లీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తాడు. అదే సమయంలో సుకుమార్ %-% రామ్ చరణ్ కాంబోలో ఓ సినిమా ప్లాన్‌లో ఉంది. ఈ రెండు పూర్తయ్యాకే మళ్లీ పుష్పరాజ్ రీ-ఎంట్రీ ఉంటుంది. ఫైనల్‌గా చెప్పాలంటే పుష్ప 3 ఖచ్చితంగా ఉంటుంది. కానీ.. ఇంకొంచెం టైమ్ పడుతుంది. పుష్ప 2లో వదిలిన క్లూలు, టీజర్ సీన్స్ అన్నీ పార్ట్ 3కి సంకేతాలు అని చెప్పుకొస్తున్నారు. పుష్ప



చిత్రానికి అల్లు అర్జున్ నేషనల్ అవార్డ్ అందుకున్న విషయం తెలిసిందే. రీసెంట్‌గా పుష్ప 2 చిత్రానికి గాను సైమా అవార్డ్ అందుకున్నారు బన్నీ. ఇప్పుడు అట్లీతో చేస్తున్న సినిమాతో అల్లు అర్జున్ క్రేజ్ మరింత పెరగనుందని అంటున్నారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861